ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 16 జులై 2026 | Thursday 16 July 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 102 | Vol.No 28 Issue No .102 | www.visionandhra.in



## పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం



- గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం
- మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టిఎంసిల నీటికి యత్నం
- దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం రేవంత్

మహబూబ్‌నగర్,జూలై15 : తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచివుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీపెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగుపర్చి మిగతా 2లో..

## 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల
# ఎకానమీ లక్ష్యం



- ఫ్యూచర్ సిటీలో అమెజాన్‌ది కీలక పాత్ర
- అత్యంత అధునాతనంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

హైదరాబాద్,జులై15 : రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమెజాన్ డేటా సెంటర్ ఫ్యూచర్ సిటీలో కీలక పాత్ర పోషించనుందని అన్నారు. అత్యంత అధునాతన నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఇక్కడ మరిన్ని పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది మా లక్ష్యం. మిగతా 2లో..



## ప్రభుత్వ పాఠశాలల్లోనే
# భవిష్యత్

- ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్
- స్కూళ్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- సిఎం కావచ్చనడానికి నేనే ఉదాహరణ
- కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం
- క్రీడల్లో అయినా రాణించాలని సిఎం రేవంత్ హితవు



మిగతా 2లో..

## సమర్థవంతంగా పోక్సో చట్టం అమలు

- షాబాద్ ఘటనలో బెయిల్ రావడం పోలీసుల వైఫల్యం
- పోక్సో కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తే మంచిది
- సిఎం రేవంత్‌కు పవన్ కళ్యాణ్ లేఖ



హైదరాబాద్,జూలై15 : పోక్సోచట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు చిన్నారులపై లైంగిక నేరాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మిగతా 7లో..

## అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

- రూ.26 కోట్లతో హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ
- దక్షిణ మధ్య రైల్వే అధికారుల వెల్లడి

హైదరాబాద్,జూలై15 : హైదరాబాద్‌లో రూ. 26 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్ భారతీయ రైల్వే' అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద రైలు మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం మిగతా 2లో..



## తుంగతుర్తి వ్యవహారంలో వేలు పెట్టను

- జగ్గారెడ్డితో మంత్రి కోమటిరెడ్డి భేటీ
- గెలుపు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు హితవు



హైదరాబాద్,జూలై15 : తుంగతుర్తిలో నెలకొన్న వివాదాన్ని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చూసుకుంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో తాను జోక్యం చేసుకోబోనని స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని కోమటిరెడ్డి నివాసంలో ఆయనతో మిగతా 2లో..

## త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటన



హైదరాబాద్,జులై15 : ఈనెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గతంలో పనితీరు కనబరిచిన వారిని రెన్యూవల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అవుతామన్నారు. రెన్యువల్ విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. మండల కమిటీలో డీసీసీల రిపోర్ట్గ ÷నైల్ మిగతా 2లో..

## తెలంగాణలో సర్ నమోదు ప్రక్రియ

- గడువును అగస్ట్ 3 వరకు పొడిగించిన ఎన్నికల సంఘం




మిగతా 2లో..

## 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి



- బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు వెల్లడి

హైదరాబాద్,జూలై15 :వరంగల్ ఎయిర్‌పోర్టును 2028 నాటికి పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందోన్నారు. అయితే ఆ క్రెడిట్ తీసుకునేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 2011లో రైట్స్ కంపెనీ దేశంలో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సాధ్యాసాధ్యాలపై చేసిన అధ్యయనంలో వరంగల్, మిగతా 2లో..

## నదుల అనుసంధానంతోనే
# కరువు నివారణ

- పెన్నా- వంశధార నదుల అనుసంధానం లక్ష్యం
- పట్టిసీమతో గోదావరి తరలింపు చేపట్టి చూపాం
- కెఎల్ రావు దార్శనికత వల్లనే అనేక ప్రాజెక్టుల నిర్మాణం
- గంగా-కావేరి నదుల అనుసంధానం చేస్తే తిరుగుండదు
- కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి
- మార్చి 2027 నాటికి పోలవరం జాతికి అంకితం చేస్తామన్న చంద్రబాబు



మిగతా 7లో..

# ఉమ్మడి పాలమూరుపై కాంగ్రెస్ నజరు....

- సీఎం రేవంత్ పర్యటనలు, వేల కోట్ల నిధులు...
- ఉమ్మడి పాలమూరు పైనే సీఎం నజరు...అంతర్యం ఏమిటి?
- క్లీన్ స్వీప్ లక్ష్యంగా హస్తం వ్యూహం....
- పాలమూరు ప్రాజెక్టు, రోడ్లు, ఇళ్లకు భారీ కేటాయింపులు..
- బిఆర్ఎస్ సవాల్ కు ధీటుగా కౌంటర్...

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 16 (విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా ఉమ్మడి పాలమూరు జిల్లాపై సీఎం నుంచి మంత్రుల వరకు నజర్ పెట్టారు. గత 14 నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 5 జిల్లాల్లో 6 సార్లు పర్యటించారు. ప్రతి పర్యటనలోనూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు వేల కోట్ల



ఊరుకొండ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు (ఫైల్ ఫోటో)



మిడ్జిల్ బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్... (ఫైల్ ఫోటో)

రూపాయల నిధులను ప్రకటించారు.
ఉత్తర తెలంగాణలో పట్టు సాధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఈ మేరకు ఉమ్మడి పాలమూరుపై ఫోకస్ పెట్టినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మిగతా 2లో..

## తుదిదశకు అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తు

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,జూలై15 :అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దర్యాప్తు తుది దశకు చేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అతి త్వరలోనే ఈ ప్రమాదానికి సంబంధించిన తుది నివేదిక వస్తోందని పేర్కొన్నారు. మిగతా 2లో..



## 2028 నాటికి వరంగల్ ఎయిర్‌పోర్టు పూర్తి

కడప పేర్లు ఉన్నాయి. మోదీ ప్రభుత్వం వచ్చాక ఉడాన్ స్కీంతో ఎయిర్ పోర్టుల పెంపునకు శ్రీకారం చుట్టింది. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులకు ఆమోదం తెలిపింది. అందులో వరంగల్ కూడా ఉంది. భూసేకరణ పూర్తికాకపోవడం వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణం ఇంత ఆలస్యమైంది. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు వస్తోందంటే దానికి కారణం మోదీ. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు రాబోతోందని రామచందర్‌రావు చెప్పారు.

## త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

అని స్పష్టం చేశారు.ఎంపీ రేణుకా చౌదరితో మాట్లాడానని మహేశ్ తెలిపారు. 'తాను మాట్లాడిన ఉద్దేశం వేరని నాతో అన్నారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని అన్నట్లు రేణుక నాతో చెప్పారు.. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు' అని తెలిపారు. కూనంనేని మిత్రపక్షం అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్ క్యాడర్ కూడా ఉందన్నారు. దానిని కాపాడుకునే ప్రయత్నంలో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానిక గా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికి గాంధీభవన్‌కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు. నలుగురు ఐదుగురు మినహా అందరు డీసీసీ అధ్యక్షుల పని తీరు బాగుందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## తుదిదశకు అహ్మదాబాద్ విమాన దుర్ఘటన దర్యాప్తు

త్వరగా నివేదిక ఇవ్వడం కంటే.. ప్రమాదం అసలు నిజాన్ని బయటపెట్టడమే తమకు ముఖ్యమని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు బృందం ఇచ్చిన నివేదికపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గతేడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ఇండియా ఎఐ-171 బోయింగ్ విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 229 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో పాటు భూమిపై ఉన్న 19 మంది.. మొత్తం 260 మంది మృతిచెందారు. ఈ ఘటనలో విమాన వ్యవస్థలు, బ్లాక్ బాక్స్ డేటా, ఇంజిన్ భాగాల విశ్లేషణలో ఎఎఐబీ కీలక పురోగతి సాధించింది. పౌర విమానయాన శాఖకు ఐదు ప్రధాన డిమాండ్లతో బాధితుల కుటుంబ సభ్యులు లేఖలు రాశారు. ఫైనల్ రిపోర్ట్ ఇచ్చే ముందు స్వతంత్ర 'ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్ వాలిడేషన్ టెస్టులు' నిర్వహించాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు పురోగతిపై ప్రతి 15 లేదా 30 రోజులకు ఒకసారి కుటుంబాలకు అధికారికంగా సమాచారం అందించాలని అధికారులను కేంద్రమంత్రి సూచించారు. కేసు విచారణ బృందంలో బోయింగ్ 787 నడిపిన అనుభవం ఉన్న సీనియర్ కమర్షియల్ పైలట్‌ను చేర్చాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు చట్టపరమైన హక్కులను కోల్పోయేలా బాధితులపై ఎలాంటి బలవంతపు ఒప్పందాల సంతకాలు చేయించవద్దని అధికారులను కేంద్రమంత్రి ఆదేశించారు. ఈ ఘటనపై తుది నివేదిక విడుదలకు ఓ కచ్చితమైన కాలపరిమితిని ప్రకటించాలని కుటుంబ సభ్యులు కోరారు. బాధితుల కుటుంబ సభ్యుల లేఖపై కేంద్రమంత్రి స్పందించారు. అంతర్జాతీయ దర్యాప్తు నిబంధనల ప్రకారమే విచారణ వేగంగా సాగుతోందని కేంద్రమంత్రి రామ్మోహన్ స్పష్టం చేశారు.

## తుంగతుర్తి వ్యవహారంలో వేలు పెట్టను

జగ్గారెడ్డి భేటీ అయ్యారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవుల విషయంలో నెలకొన్న వివాదంపై చర్చించారు. కోమటిరెడ్డితో భేటీ అనంతరం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. తుంగతుర్తి అంశంలో కలగజేసుకునేందుకు కోమటిరెడ్డి ఆసక్తి చూపించడం లేదన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావాలంటే వరుసగా మూడేళ్లు పార్టీ కార్యకర్తగా కొనసాగాలనే ఏఐసీసీ నిబంధన ఉందన్నారు. తుంగతుర్తిలో మూడు, నాలుగు మండలాల్లో ఆ నిబంధనల ప్రకారం నియామకాలు జరగలేదన్నారు. ఈ వ్యవహారంపై ఈనెల 20లోపు నివేదిక ఇస్తానని తెలిపారు. ఇకపోతే చ్చే ఎన్నికల్లో తమ టా÷-గగ్గ÷ట్ 120 సీట్లని... దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ స్వీప్ చేస్తామని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బుధవారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి కోమటిరెడ్డి. రాహుల్ గాంధీ ప్రధాని కావడం తమ లక్ష్యమని... రాహుల్ గాంధీ గెలుపు కోసం అందరు కలిసి పని చేయాలని అన్నారు. కొంతమంది మంత్రి పదవి కోసం ఢిల్లీకి వెళ్లారని... తాను మంత్రి పదవి కోసం ఢిల్లీకి వెళ్లలేదని అన్నారు మంత్రి కోమటిరెడ్డి. తుంగతుర్తి విషయం అన్ని తెలిసిన వ్యక్తి జగ్గారెడ్డి చూసుకుంటారని.. లోకల్ ఎమ్మెల్యే అందరితో సమన్వయం చేసుకుంటాడని అన్నారు. .రోడ్ల మీదకు వచ్చి కొట్టుకోవద్దని... సమస్యలు ఉంటే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ దృష్టికి తేవాలని అన్నారు కోమటిరెడ్డి. 35ఏండ్ల నుండి ప్రజా జీవితంలో ఉన్నానని... 13వేల కోట్ల నిధులు,7వేల కోట్ల పంచాయితీ రాజ్ రోడ్లకు నిధులు తీసుకొచ్చానని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ లో రోడ్లు వేస్తున్నామని... గడ్కరీతో మాట్లాడి 2వేల కోట్ల సీఆర్ఎఫ్ ఫండ్స్ తెచ్చానని అన్నారు కోమటిరెడ్డి. జగ్గారెడ్డి రెడ్డి ని రాహుల్ గాంధీ ఇష్టపడతారని.. జగ్గారెడ్డి పేదల మనిషి,మాస్ లీడర్ అని... అందరికి సాయం చేస్తారని కొనియాడారు. సిద్దిపేట లో జగ్గారెడ్డి పోటీ చేస్తే పూర్తిగా తమ మద్దతు ఉంటుందని అన్నారు. హరీష్ రావు, రఘునందన్ రావు మీద రెండు వేల మెజారిటీ తో మాత్రమే గెలిచిందని అన్నారు.

## తెలంగాణలో సర్ నమోదు పక్రియ

హైదరాబాద్,జూలై15 : తెలంగాణలో సర్ నమోదు పక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. సెప్టెంబర్ 9 వరకు అభ్యంతరాల స్వీకరణ, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది. ఈనెల 24 వరకు ఉన్న ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువును ఆగస్టు 3వ తేదీవరకు పొడిగించింది. అనేక జిల్లాలో సర్‌పై అవగాహన లేక మందకోడిగా కొనసాగుతుండగా గడువు సమీపిస్తుండడంతో అనేక రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతి పత్రాలు అందించాయి దీంతో స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ గడువు పొడిగింపును ప్రకటించింది. అర్హత తేదీగా అక్టోబర్ 1వ తేదీ నాటికి ఓటర్ల వివరాల సవరణను పరిగణనలోకి తీసుకుంటూ నూతన షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నూతన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు ఇప్పటికే జూన్ 25 నుంచి ప్రారంభించిన ఇంటింటి సర్వే పక్రియ ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పనులను సైతం అధికారులు ఆగస్టు 3 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితా అధికారికంగా విడుదల కానుంది. ముసాయిదా జాబితా విడుదలైన అనంతరం, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు , తప్పుల మార్పులు-చేర్పులకు సంబంధించిన అభ్యంతరాల స్వీకరణకు ఎన్నికల సంఘం నెల రోజుల పాటు గడువునిచ్చింది. ప్రజలు ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు తమ దరఖాస్తులను సమర్పించే అవకాశం కల్పించారు. ప్రజల నుంచి వచ్చే ఈ అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించిన నోటీసుల జారీ, వాటి పూర్తి స్థాయి పరిష్కార పక్రియను అధికారులు ఆగస్టు 10 నుంచి అక్టోబర్ 8 వరకు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ పక్రియ అంతా ముగిసిన తర్వాత అన్ని సవరణలతో కూడిన తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా ప్రకటించనున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

మహబూబ్‌నగర్,జూలై15 : గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1.08లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. మీ భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతాం అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు సీఎం రేవంత్. మొన్న గోల్డ్ మెడల్ సాధించిన ఈషా సింగ్ కు రూ.3 కోట్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని..ప్రైవేట్ లో 11 వేల స్కూళ్ళు ఉంటే...33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వ స్కూళ్ల టీచర్ల అర్హతతో సగం కూడా ప్రైవేట్ టీచర్లకు లేదని.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేక జనం ప్రైవేట్ బాట పడుతున్నారని అన్నారు సీఎం రేవంత్. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళు పునరుద్ధరిస్తున్నామని... ప్రభుత్వ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరుపై కాంగ్రెస్ నజరు....

గత 14 నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 5 జిల్లాల్లో 6 సార్లు పర్యటించారు. ప్రతి పర్యటనలోనూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు వేల కోట్ల రూపాయల నిధులను ప్రకటించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ గౌడ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దామోదర రాజ నర్సింహా తో పాటు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి కూడా వరుస పర్యటనలు చేస్తూ పార్టీ శ్రేణులల్లో జోష్ నింపుతున్నారు.

**సీఎం రేవంత్ పర్యటనలు – ప్రకటించిన నిధులు**

**సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరుకు చేసిన ప్రధాన పర్యటనలు, ప్రకటనలు**

మహబూబ్‌నగర్ పర్యటనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి 8,200 కోట్ల రూపాయలు విడుదల చేశారు."2026 ఎన్నికలలోగా ప్రాజెక్టు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తాం" అని ప్రకటన చేశారు.

నాగర్ కర్నూల్, గద్వాల,నారాయణపేట వనపర్తి జిల్లాల పర్యటన సందర్భంగా సందర్భంగా జిల్లాలో రోడ్లు,డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి 1,500 కోట్లు,ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 40 వేల ఇండ్లు,జిల్లా ఆసుపత్రి అప్‌గ్రేడేషన్ కు 300 కోట్లు,గోదావరి జలాలతో గద్వాలను సస్యశ్యామలం చేస్తామని హామీ,స్థానిక సింగరేణి విస్తరణకు 2,000 కోట్ల ప్రతిపాదన చేశారు. ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన వినతులపై సానుకూలంగా మొత్తంగా ఉమ్మడి పాలమూరుకు ఇప్పటివరకు 12,500 కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

ఉమ్మడి పాలమూరుపైనే కాంగ్రెస్ నజరు – అంతర్యం ఏంటి?

ఉమ్మడి పాలమూరు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు వరుసగా పర్యటిస్తున్న అంతర్యం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తోంది.

గత పదేళ్లలో ఉమ్మడి పాలమూరుకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ తొలి లక్ష్యం. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. పాలమూరు రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కలను నిజం చేయడమే కాకుండా, రోడ్లు, ఇళ్లు, ఆసుపత్రులు, పారిశ్రామిక పార్కులకు భారీగా నిధులు కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త రూపు ఇవ్వాలని



నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి హెడ్ రెగ్యులేటరీ పనులను పరిశీలిస్తున్న సీఎం రేవంత్ మంత్రులు ఉత్తమ్, జూపల్లి.. (ఫైల్ ఫోటో)

ప్రభుత్వం భావిస్తోంది.

రెండోది ఎన్నికల వ్యూహం. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఇప్పటికే బలమైన పట్టు సాధించిన కాంగ్రెస్, ఇప్పుడు దక్షిణ తెలంగాణలోనూ తన ప్రాబల్యాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ఉమ్మడి పాలమూరులోని 14 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటే రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పట్టు మరింత బలపడుతుందన్న లెక్కలతోనే సీఎం స్థాయి నుంచి కార్యకర్త స్థాయి వరకు అందరూ ఈ జిల్లాపై దృష్టి పెట్టారు.

ఇక మూడో అంశం బిఆర్ఎస్ కు ధీటుగా కౌంటర్ ఇవ్వడం. "గత పదేళ్లుగా పాలమూరును మోసం చేసింది బిఆర్ఎస్" అనే ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ఇంటింటికి వివరిస్తోంది. మాటలతో కాకుండా పనులతోనే సమాధానం ఇస్తామనే నినాదంతో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారు.

ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం, బిఆర్ఎస్ కు రాజకీయంగా కౌంటర్ ఇవ్వడం అనే మూడు లక్ష్యాలతోనే ఉమ్మడి పాలమూరుపై కాంగ్రెస్ ప్రత్యేక నజరు పెట్టింది. దీంతో ఈ ప్రాంతంలో హస్తం పట్టు రోజురోజుకీ బలపడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**బిఆర్ఎస్ కు సవాల్ – కాంగ్రెస్ కౌంటర్**

గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరును మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే నిధులు వస్తున్నాయని సీఎం రేవంత్ బహిరంగ సభల్లో స్పష్టం చేస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలకు ధీటుగా "పనులు చేసి చూపిస్తాం" అనే నినాదంతో ముందుకు వెళుతున్నారు.



మిడ్జిల్ మండల బహిరంగ సభలో మహిళలకు కరచాలనం చేస్తున్న సీఎం...(ఫైల్ ఫోటో)

**జిల్లా ఎమ్మెల్యేల యాక్టివ్ రోల్**

ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా అభివృద్ధి పనులపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో రోడ్లు, ఇళ్ల నిర్మాణాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్,నారాయణపేటలో పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ పథకాల అమలుపై నిఘా పెట్టారు. మిగతా జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గాల్లో గ్రామాల వారీగా పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారు. "ఉమ్మడి పాలమూరును అభివృద్ధి చేసి సత్తా చాటడమే మా లక్ష్యం. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం" అని మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు.

**ప్రజల్లోకి పథకాలు – పట్టు బిగిస్తున్న హస్తం**

రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, 500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ లాంటి పథకాలు ఉమ్మడి పాలమూరులో వేగంగా అమలవుతున్నాయి. వీటితో పాటు పాలమూరు ప్రాజెక్టు పనులు ఊపందుకోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పట్ల సానుకూలత పెరుగుతోందని పార్టీ నేతలు చెబుతున్నారు.

ఉత్తర తెలంగాణ తర్వాత దక్షిణ తెలంగాణలోనూ పట్టు సాధించేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఉమ్మడి పాలమూరును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సీఎం స్థాయి నుంచి కార్యకర్త స్థాయి వరకు అందరూ ఒకే లక్ష్యంతో పని చేయడంతో పాలమూరులో హస్తం జెండా మరింత ఎత్తులో ఎగిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఐఎస్‌బీ, నల్సార్ సహా అనేక సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ఓఆర్ఆర్, విమానాశ్రయం, ఫార్మా కంపెనీలు అనేక సేవలు అందిస్తున్నాయి. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారబోతున్నాం. పరిశ్రమలు, టూరిజం, క్రీడా నైపుణ్యం, వైద్య రంగాల్లో పాలసీలు తెచ్చాం. హైదరాబాద్‌లోని 3వేల ఆర్టీసీ బస్సులు, 2లక్షల ఆటోలను ఈవీలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నాం. గొప్ప నగరంగా మారాలనే మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టాం. ఫార్మా పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తీసుకెళ్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు. పన్నెండేళ్ల వ్యవధిలో అమెజాన్ విస్తరణకు రూ.60వేల కోట్ల పెట్టుబడులు పెట్టేలా ఆ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పరస్పర అంగీకారం కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.125 కోట్ల విలువ చేసే ప్రోత్సాహకాలు, రాయితీలు అమెజాన్‌కు అందించింది. తొలి విడతలో భాగంగా.. 24 నెలల్లో నిర్మాణ సంబంధిత పనులు పూర్తవుతాయి. అనంతరం రాబోయే 10 ఏళ్లలో మిగతా పనులు పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, డిజిటల్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ డిజిటల్ సేవలు, స్టార్టప్‌లు, పరిశ్రమలకు అవసరమైన డిజిటల్ మౌలిక వసతులు మరింత బలోపేతం కావడంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూన్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్ మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు.

పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు.

ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది.12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023డిసెంబర్ వరకుగత ప్రభుత్వాలు తీసుకువచ్చిన పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వాలపాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది.. వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి.. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.. కాలుష్య నియంత్రలో ఈవీవెహికిల్స్అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యూనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు..ఇందులో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటంమహిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను.. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్ గా విభజించిపాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. తెలంగాణ పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యం.. పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డ అన్నట్లు గా నేను పాలమూరుబిడ్డను. ఆదర్శవంతంగా జిల్లా గా మహబూబ్నగర్ ను తీర్చిదిద్దుతున్నాం.. ఒకప్పుడుకరువు జిల్లాగా ఉండే మహబూబ్నగర్ ఇప్పుడు ఇతరజిల్లాలనుదత్తత తీసుకునే స్థాయికి ఎదిగాం.. విద్య లో భాగంగా ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు,ఏటీసీసెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం.. బ్లూ కాలర్ జాబ్ ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక్ లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలు జరుగుతున్నాయి.. డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీ కేటాయింపుల పై చర్చలుజరువుతున్నాం.. పరిశ్రమలకు అనుకూల వాతావరణంసృష్టించి జిల్లా లో ఉపాధి అవకాశాలుకల్పిస్తాం.. పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు అమర రాజా కు భూములు ఇచ్చారు.. అత్యధిక ఉద్యోగాలు వాళ్లకుఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ మినిస్టర్ గా గల్లాజయ్ దేవ్ తల్లి గల్లా అరుణ కొడంగల్ లో చాలా రోడ్లు మంజూరు చేశారు.. నేను రెండో సారి గెలవడానికి నాకు అవి ఉపయోగపడ్డాయని రేవంత్ అన్నారు.

## అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ల ఆధునీకరణ




జరిగింది. ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం పట్ల తన సంకల్పంలో భాగంగా, దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిని చేపట్టింది. ఈ దిశలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో, 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధికి ఎంపిక చేయబడినాయి. వీటిలో, బేగంపేట్ , వరంగల్ మరియు కరీంనగర్ అనే మూడు స్టేషన్లను ఇప్పటికే పునరాభివృద్ధి చేయడం ప్రారంభించారు. ఇదే ఉత్సాహంతో, హైదరాబాద్‌లోని హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి,'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో జరిగిన రూపాంతరాన్ని ప్రదర్శించడానికి మరియు పునరాభివృద్ధి ప్రాజెక్ట్ ముఖ్యవిశిష్టతలు మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రా) కె. ముత్యాల నాయుడు, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. శివ హర్షసికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (గతి శక్తి) శ్రీ ఆర్. మల్లికార్జున, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో-ఆర్డినేషన్) శ్రీ ఎస్.వరుణ్ బాబు మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ మీడియా ప్రతినిధులకు ముఖ్యమైన వివరాలు తెలియజేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద భారతదేశవ్యాప్తంగా 1300కు పైగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలో రూ. 2000 కోట్లకు పైగా వ్యయంతో 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.హైదరాబాద్ నగర పశ్చిమ కారిడార్‌లో ఉన్న హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేసినట్లు సీపీఆర్ఓ తెలియజేశారు. ఈ స్టేషన్‌లో ప్రస్తుతం 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన, అదనపు లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్రయాణీకులకు అనుకూలమైన సూచికలు, మెరుగైన స్టేషన్ ముఖభాగం, కొత్త పోర్టికో వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రయాణీకులకు గానీ, రైలు సేవలకు గానీ ఎలాంటి పెద్ద అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పునరాభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి భారతీయ రైల్వేల దూరదృష్టికి ప్రతీకగా నిలుస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశ ఆర్థిక కేంద్రాలకు ప్రపంచ స్థాయి పట్టణ రవాణా మౌలిక సదుపాయాలను అందించాలనే సంకల్పానికి మరో మైలురాయిగా నిలిచింది. విశాలమైన ప్రయాణికుల ప్రాంగణాలు, విమానాశ్రయ స్థాయిలో ఆధునిక సౌకర్యాలు, సమకాలీన శిల్పకళా వైభవం, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన స్మార్ట్ ప్రణాళికతో ఈ స్టేషన్ సరికొత్త రూపును సంతరించుకుని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ ఐటీ కారిడార్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రయాణికులకు అత్యున్నత ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది.దేశంలోని అగ్రశ్రేణి సాంకేతిక మరియు ఆవిష్కరణకేంద్రాలలో ఒకటిగా వ్యాపారాలను, నిపుణులను, విద్యార్థులను మరియు ప్రపంచవ్యాప్త ప్రతిభావంతులను ఆకర్షిస్తూనే ఉన్నందున, ఈ స్టేషన్ యొక్క ఆధునిక మౌలిక సదుపాయాలు సుస్థిర పట్టణ రవాణాకు మరియు నిరాటంకమైన బహుళ రవాణా అనుసంధానానికి మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రూపాంతరం చెందిన ఈ రైల్వే స్టేషన్ కేవలం ఒక రవాణా కేంద్రం మాత్రమే కాదు; భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్నవికసిత భారతానికి ప్రతిబింబం. ఆవిష్కరణలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అత్యాధునికంగా తీర్చిదిద్దుతూ, ప్రపంచ ఐటీ గమ్యస్థానంగా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రయాణికులకు మరింతస్మార్ట్, సురక్షితమైన, ప్రపంచ స్థాయి వాస్తవ రైలు ప్రయాణ అనుభవాన్నిఅందించేలా ఈ స్టేషన్ రూపుదిద్దుకుందన్నారు.

# సంపాదకీయం

## నదుల అనుసంధానమే పరిష్కారం

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు వెనక్కి పోయాయి. ఇప్పట్లో వానలు పడతాయన్న భరోసా లేదు. ఈ క్రమంలో తాగు,సాగునీటి సమస్యలతో పాటు ఆహార పదార్థాల లభ్యతపైనా ఆందోళన కలుగుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ చర్యలపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలి. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయాలపై చర్చించాలి. సాగు,తాగునీటికి శాశ్వత ప్రణాళికలపై చర్చించాలి. కేవలం రాజకీయ ఎజెండాలతో ముందుకు సాగకుండా, వాటిని పక్కన పెట్టి ప్రజల కోసం నేతలు ఆలోచన చేయాలి. నదుల అనుసంధానం ఇందులో ప్రధానమైన సమస్య. మనదేశంలో ఎన్నో జీవనదులు ఉన్నాయి. వీటిని సన్మార్గం పట్టిస్తే దేశంలో కరువు కాటకాలకు వీలుండదు. నదులను అనుసంధానించడం, జలరక్షణను జాతీయ విధానంగా తీసుకోవడం తక్షణావసరంగా గుర్తించాలి. రాష్ట్రాల మధ్య తగవులు తీరాలంటే ఇదే మంచి పద్దతి. నదుల్లో నీరు సముద్రంలోకి వృధాగా పోకుండా మళ్లింపు చర్యలు తీసుకోవాలి. దీనికి నదుల అనుసందానం చేయాలి. అలాగే నీటి సంరక్షణను కేంద్రం ఆధీనంలోకి తీసుకుని ఆయా రాష్ట్రాల అవసరాలను నెరవేర్చగలగాలి. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్ దీనిపై ఎన్నిరోజులైనా చర్చించాలి. అలాగే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఎన్నివేల కోట్లు అయినా నిధులు కేటాయించాలి. అప్పుడే దేశం ఎల్‌నినో లాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకుంటుంది. ఎల్‌నినో ప్రభావాన్ని మనం ఆపలేం కనుక, దాని వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళిక, శాస్త్రీయ దృష్టి, సమర్థమైన ప్రభుత్వ విధానాలు, రైతులకు సకాలంలో మద్దతు అత్యవసరం. లేకపోతే వాతావరణ సంక్షోభం కేవలం వ్యవసాయాన్నే కాదు.. దేశ ఆహార భద్రతను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, కోట్లాది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. భారతదేశంలో దాదాపు 60 శాతం వ్యవసాయం ఇప్పటికీ వర్షాలపైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, పత్తి వంటి పంటలు ఎక్కువగా వర్షాధార ప్రాంతాల్లోనే సాగవుతాయి. వర్షాలు తగ్గితే దిగుబడులు పడిపోతాయి. రైతుల ఆదాయం తగ్గుతుంది. అప్పులు పెరుగుతాయి. చివరకు దేశ ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. అందుకే వాతావరణ మార్పు అనేది కేవలం ప్రకృతి సమస్య కాదు.. అది ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతకు సంబంధించిన పెద్ద సవాల్‌గా గుర్తించాలి. ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశం తీవ్ర వాతావరణ వైపరీత్యాలను వరుసగా చూస్తోంది. ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు కొద్ది గంటల్లోనే నెల రోజుల వర్షం కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్‌లో భారీ వర్షాలు, ఆగస్టు లేదా అక్టోబరులో తీవ్ర పొడి వాతావరణం వంటి అసాధారణ పరిస్థితులు సాధారణమైపోతున్నాయి. పశ్చిమ వాతావరణ కల్లోలాలు, వేడి గాలులు, ఆకస్మిక తుఫాన్లు సంప్రదాయ వాతావరణ చక్రాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ పరిస్థితుల్లో రైతులు గత అనుభవాల ఆధారంగా పంటలు వేయడం ప్రమాదకరంగా మారుతోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం రైతులకే పరిమితం కాదు. మార్కెట్లో ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. గోధుమలు, బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. గతంలో గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించాల్సి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం దేశీయ అవసరాలను ముందుగా తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడటమే. వాతావరణ మార్పులు ఇప్పుడు భవిష్యత్ ప్రమాదం కాదు.. వర్తమాన వాస్తవం. ఒకప్పుడు ఋతువులు సమయానికి వచ్చేవి. వర్షాలు ఒక క్రమంలో కురిసేవి. రైతులు వాటిని ఆధారంగా చేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రపంచ పరిస్థితులు కూడా భారత్‌కు కొత్త సవాళ్లు విసురు తున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు కారణంగా ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల ధరలు పెరుగుతున్నాయి. ఇవి వ్యవసాయ వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల నిల్వలు ఉన్నప్పటికీ, రబీ సీజన్‌కు సరిపోతాయా అనే సందేహాలు ఉన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా పంటలపై తెగుళ్లు పెరిగితే పురుగుమందుల అవసరం కూడా అధికమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మాత్రమే సరిపోవు. రైతులు వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతులు మార్చుకోవాలి. మట్టిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం కూడా అత్యంత అవసరం. ఆవుపేడ, కంపోస్ట్, పెరటి ఎరువులు, జీవబొగ్గు వంటి సహజ వనరులను వినియోగించడం ద్వారా నేల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. దీంతో వర్షాలు ఆలస్యమైనా పంటలకు రక్షణ లభిస్తుంది. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పంటల బీమా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లోని రైతులంద రికీ బీమా రక్షణ కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. అలాగే బహుళ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. దేశ ఆహార భద్రతను కాపాడాలంటే ఉత్పత్తి పెరగడం మాత్రమే కాదు.. నిల్వ సామర్థ్యం కూడా పెరగాలి. ప్రస్తుతం పంట కోత తర్వాత సరైన గిడ్డంగులు లేక లక్షల టన్నుల ధాన్యం వృథా అవుతోంది.

# బీసీ సమాజం జోలికి వస్తే తరిమికొడుతాం..!!

## -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
## -ఈశ్వరమ్మ యాదవ్ కు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్ కురుమ, బీసీ నాయకుల సంఘీభావం





ఎల్బీనగర్, జులై 15 (విజన్ ఆంధ్ర): బీసీ సమాజం జోలికి అగ్రకులాలు ఎవరు వచ్చినా కూడా దీటుగా ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం చెప్పాల్సి వస్తుందని, రాజకీయంగా ఎదుర్కోలేని వ్యక్తులే కుట్రపూరిత వ్యవహారాలకు పాల్పడుతూ నీచమైన రాజకీయాలు చేస్తే, బిడ్డా... మా జోలికి వస్తే తరిమికొడతాం.... బీసీలను అవమానిస్తే పాతాళానికి తొక్కి పెడుతామని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బీసీ నాయకురాలిపై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి యాదగిరి గుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై చేసిన వ్యాఖ్యలపై బీసీ సంఘాల నాయకులు భగ్గుమన్నారు. మూడు రోజులుగా బీసీ సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఇందులో భాగంగా బుధవారం వివిధ పార్టీలకు చెందిన బీసీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్బీనగర్ లో ఉన్న ఈశ్వరమ్మను ఆమె నివాసంలో కలిసి సంఘీభావం తెలిపారు. ఈశ్వరమ్మను కలిసి వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేశ్ కురుమ, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట దేవస్థానం సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ ను దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డిపై కేసు నమోదు చేయాలన్నారు. అగ్రకుల అహంకారంతో నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈశ్వరమ్మ ఒంటరిది కాదని... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు అంతా ఆమె వెంటే ఉన్నారన్నారు. బడుగు బలహీన వర్గాలు, అణగారిన వర్గాల జోలికి అగ్రవర్ణాల నాయకులు వస్తే మా తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ అనేకమంది మన్ననలు పొందిన ఈశ్వరమ్మను ఆమె వయసును చూడకుండా దుర్భాషలాడడం రెడ్డి కుల అహంకారం కాదా? అని ప్రశ్నించారు. ఈశ్వరమ్మ యాదవ్ మా అందరికి తల్లి లాంటిది... ఆమెను నోటికి వచ్చినట్లు తిడితే పాతాళానికి తొక్కి పెడుతామని హెచ్చరించారు. ప్రజా సేవా చేయాలనే సంకల్పంతో ఈశ్వరమ్మ చాలా సేవలు చేసిందని, ఆమెకు మీ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఒక నామినేటెడ్ పదవి ఇస్తే అదే పార్టీకి చెందిన అగ్రకుల నాయకుడు సహించలేక పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈశ్వరమ్మ యాదాద్రి బోర్డు మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన సంతోషం ముగియక ముందే ఫ్లెక్సీలో ఫొటో పెట్టలేదని కుల అహంకారంతో బీసీ కులాల మీద దాడి చేస్తారా? అని ప్రశ్నించారు. పదవులు ఎవరికి శాశ్వతం కాదు. ఇప్పటి నుండి బీసీ బిడ్డల మీద దౌర్జన్యాలు జరిగితే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటినుండి వెనుకబడిన కులస్తుల మీద దౌర్జన్యాలు జరిగితే బట్టలు ఉడదీసి కొడతామని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. ఈశ్వరమ్మకు యాదవ్ సంఘం, కురుమ సంఘం, బీసీ సంక్షేమ సంఘంతోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, ప్రతినిధులు మద్దతు తెలిపి, సంఘీభావం ప్రకటించారు.

# భవిష్యత్తు తెలంగాణ రాజకీయాల్లో బీఎస్పీనే ప్రత్యామ్నాయం

## -బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ధీమా
## -అక్టోబర్ 9న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి



ఎల్బీనగర్, జూలై 14 (విజన్ ఆంధ్ర) : తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కంటే బహుజన్ సమాజ్ వాది పార్టీ ప్రత్యమ్నాయ మని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జాతీయ నేతలు,రాష్ట్ర చీఫ్ సెంట్రల్ కో ఆర్డినేటర్లు అథర్ సింగ్ రావ్, సురేష్ ఆర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలోకి వచ్చేలా రాజకీయాలు చేయబోతున్నామన్నారు. పార్టీని గ్రామగ్రామనా తీసుకెళ్లాలని, బహుజన సమాజాన్ని రాజ్యాధికారం వైపు నడిపించాలని,పార్టీ నిర్మాణంపై దృష్టి సారించాలని సూచించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయిని ప్రేరేపించేలా పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. నేరెళ్ల బాధితులకు ఒక్క బీఎస్పీ మాత్రమే న్యాయం చేస్తుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నేరెళ్ల బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బహుజన వర్గాలు బీఎస్పీకి అధికారం కట్టబెట్టి అగ్రకుల పార్టీలను ఓటుతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలో వచ్చేలా వ్యూహ రచన చేస్తున్నామని ఇబ్రాం శేఖర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాం కృష్ణ, చీఫ్ జోన్ ఇన్ చార్జ్ లు దాగిల్ల దయానంద్ రావు, బోడపట్ల ఈశ్వర్, నిశాని రాంచందర్, ప్రధాన కార్యదర్శులు గుండెల ధర్మేందర్, రవీందర్ నాయక్, బండి పృథ్వీరాజ్, కార్యదర్శులు లింగంపల్లి యాదగిరి, అనితా రెడ్డి, అంతటి నాగన్న, కోశాధికారి ప్రణయ్, పార్లమెంట్ ఇన్ చార్జ్ లు, జిల్లాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయం నిధి ప్రజలకు గొప్ప వరం

## సీఎం సహాయం నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల జూలై 15 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్, ధరూర్, గట్టు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ. సతీష్ తండ్రి ఈ. ఉరుకుందు కు (చికిత్స) నిమిత్తం 53,000 రూపాయల చెక్కును,మన్యం తండ్రి తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 36,000 రూపాయల చెక్కును,దేవరాజు తండ్రి చిన్న మీనాలన్న కు (చికిత్స) నిమిత్తం 28,000 రూపాయల చెక్కును,లేట్ కావలి నరసింహులు తండ్రి కావలి హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును,కావలి పల్లవి భర్త కావలి హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును,ఎండీ. మహమ్మద్ నామిని జహంగీర్ కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును,మాస్టర్ అరుణ్ తండ్రి తెలుగు జయరాముడు కు (చికిత్స) నిమిత్తం 13000 రూపాయల చెక్కును,సుజాత భర్త దుబ్బన్న కు (చికిత్స) నిమిత్తం 11000 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# రైతులు నూతన సాంకేతిక పద్ధతులు పాటించాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



నారాయణపేట, జూలై 15 (విజన్ ఆంధ్ర) రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.కొస్గి మండలం మల్లారెడ్డిపల్లి రైతు వేదిక ముషీఫా లో జిల్లా కలెక్టర్ బుధవారం క్షేత్ర పర్యటన పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన, "ప్రాజెక్ట్ కె-100"కు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సంద ర్భంగా రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్న మల్చింగ్ విధానంలో వంకాయ, పచ్చిమిర్చి సాగు, స్టేకింగ్ విధానంలో టమాట సాగు, అలాగే పూల సాగు (ఫ్లోరికల్చర్) పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.రైతులు అవలంబిస్తున్న ఆధునిక సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పంటల నిర్వహణ తీరు పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. వినూత్న వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగుతున్న రైతులను అభినందించి, ఇతర రైతులు కూడా ఇలాంటి ఆధునిక సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. అనంతరం ఎల్నినో పరిస్థితులలో ప్రత్యామ్నాయ పంటలు, కరువును తట్టుకునే రకాలు, స్వల్పకాలిక రకాలు సాగు చెయ్యాలని సూచించారు మరియు వర్షపు నీటిని ఆదా చేసుకోవడానికి ఫారం పాండ్స్ తవ్వుకోవాలని సూచించారు.అనంతరం నిర్వహించిన "ప్రాజెక్ట్ కె-100" ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణపేట సక్రియా నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు, కూరగాయలు, పూల సాగు వంటి పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు.రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి "ప్రాజెక్ట్ కె- 100" ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ ప్రాజెక్టు విజయవంతమైన అమలుకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎల్ నినో దృష్టిలో పెట్టుకుని వేయాల్సిన పంటలపై అవగాహన కల్పించాలన్నారు. పంటల సాగు పై రైతులకు అవసరమైన డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. తాను కూడా రైతు కుటుంబం నుండే వచ్చానని గతంలో పండేంటలు నేడు పండించలేకపోతున్నారని అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో కూరగాయల విత్తనాలు, పత్తి విత్తనాలు రైతులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో వార్ల విజయ్ కుమార్ గ్రంథాలయ చైర్మన్ రఘువర్ధన్ రెడ్డి ఏ డీ ఏ రామ కృష్ణ , తహసీల్దార్ శ్రీనివాసులు , ఎంపిడిఓ శ్రీధర్ , హార్టికల్చర్ అధికారి హర్ష వర్ధన్ రెడ్డి , కొస్గి డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు (ఎం ఏ ఓ లు) రేష్మ రెడ్డి , రమేష్ , ప్రవీణ్ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారులు , ఉద్యాన శాఖ అధికారులు మరియు సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్స్, రైతు సోదరులు పాల్గొన్నారు.అలాగే కోస్గి, మద్దూర్, కొత్తపల్లి, గుండుమల్ మండలాలకు చెందిన సుమారు 120 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పంటల వైవిధ్యీకరణ, ఆధునిక సాగు పద్ధతులు మరియు ప్రాజెక్ట్‌కే 100 ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన పొందారు.

# న్యాయవాది పై దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ

## ఎస్పీ నీ కలిసిన న్యాయవాదులు



నారాయణపేట, జూలై 15 (విజన్ ఆంధ్ర) న్యాయవాది ఉండేకొడ్ నీరజ్ పై దాడికి నిరసనగా బుధవారం నారాయణపేట జిల్లా కోర్టులో న్యాయవాదు లు కోర్టు విధులను బహిష్క రించారు.నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ విషయంలో బాధితునికి సహకరించక నిర్లక్ష్యం వహించిన పోలీస్ అధికారులుసంబంధిత ఎస్సై సీఐలను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్పీని కలిసిన నారాయణపేట న్యాయవాదులు కోరారు.తన పట్టా భూమి పై సాగు చేసుకుంటున్న న్యాయవా ది నీరజ్ పై పక్క పట్టాదా రులు విచక్షణ రైతంగా లాఠీలతో కర్రలతో దాడి చేసి గాయపరిచిన వ్యక్తు లపై నామమాత్రపు కేసు వేసి వారి వైపే మద్దతు ఇస్తున్న సంబంధిత ఎస్ఐ సీఐలను సస్పెండ్ చేయాల ని న్యాయవాదిని తీవ్రంగా గాయపరిచి వారిపై హత్యాయత్నం చేసిన నిందితులపై బి ఎన్ ఎస్ హత్యాయత్నం కేసును చేయాలని నారాయణపేట న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో దామోదర్ గౌడ్ అధ్యక్షతన తమ విధులను బహిష్కరించి కోర్టు నుండి ఎస్పీ ఆఫీసు వరకు పాదయాత్రగా బయ లుదేరి వారికి చట్టపరమైన చర్యల గురించి ఎస్పి కి వినతి పత్రాన్ని నారాయ ణపేట న్యాయవాదులు సమర్పించారు. ఈ విష యంలో బాధితునికి బాధిత న్యాయవాదికి పూర్తి న్యాయం జరిగే విధంగా ఎలాంటి పక్షపాతం లేకుండా నిర్ణయాలు ఉంటా యని నారాయణపేట న్యాయవాదులకు జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం చెన్నారెడ్డి కార్యదర్శి అమీరుద్దీన్, న్యాయవాదులు కురుమన్న గౌడ్ నరసింహులు యాదవ్ టి రామచంద్రయ్య, ప్రవీణ్ కుమార్ నామాజీ, వినోద్ ఆడెం శ్రీనివాస్, దత్తాత్రేయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంలో న్యాయవాదికి పూర్తి న్యాయం చేసే వరకు నారాయణపేట తో సహా ఉమ్మడి పాలమూరు జిల్లా న్యాయవాద సంఘాలన్నీ మద్దతు తెలిపాలని నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ కోరినారు. ఈరోజు జిల్లా ఎస్పీ ఇచ్చిన హామీ మేరకు వారు తీసు కొనే తదుపరి చర్యలు అనంతరము న్యాయవాద సంఘాలు తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చొర్ పల్లి ఉప సర్పంచ్ ఆత్రం నిలకాంత్ వార్డ్ సభ్యులు

## కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కొమురం భీం

లింగపూర్ మండలం లింగపూర్ బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్లింగపూర్ మండలం

చొరపల్లి గ్రామపంచాయతీ లో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు అనంతరం ఉప సర్పంచ్ నిలకాంట్ మాట్లాడుతూ మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభిరుద్ది చూసి కాంగ్రెస్ పార్టీలో చేరాం అని అన్నారు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అభిరుద్ది లక్ష్యాలపై విశ్వాసంతో పార్టీలో చేరినట్లు తెల్పారు గ్రామ స్థాయి

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తాం తెల్పారు ఈ కార్యక్రమంలో సభ్యులు ఆత్రం మనిక్ రావు చత్రు పంద్రా నగేష్ మడవి రాంశావ్ జైవంత్ రావు విశ్వనాథ్ చిరంజీవి తదితరులు ఉన్నారు

# ఘనంగా ప్రారంభమైన "రీబర్త్" మినీ మూవీ చిత్రీకరణ

గోదావరిఖని ఆసవి క్రియేషన్స్ బ్యానర్‌పై అశోక్ వేముల ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న "రీబర్త్" మినీ మూవీ చిత్రీకరణ బుధవారం (15-07-2026) సుందిళ్ల గ్రామంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రానికి కథ అశోక్ వేముల, స్క్రీన్ ప్లే మాటలు డైరెక్షన్ కొత్తూరు ప్రసాద్ చారి గారు అందిస్తున్నారు ఈ చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న గౌరవ సర్పంచ్ ముసుకుల నరేందర్ రెడ్డి గారు క్లాప్ కొట్టి చిత్రీకరణను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మంచి సందేశంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత అశోక్ వేముల మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విలువలు, మనిషి జీవితం పట్ల కొత్త దృక్పథాన్ని ప్రతిబింబించే కథాంశంతో "రీబర్త్" రూపొందుతోంది.ఈ కథలోని భావోద్వేగాలు, సస్పెన్స్, సందేశాత్మక అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు ప్రత్యేక శ్రద్ధతో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.ఈ చిత్రంలో అమేజింగ్ స్టార్ అశోక వేముల మరియు జక్కిన శ్రీలత నేత ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి సంగీతనీ వరికుప్పుల యాదగిరి గారు అందిస్తున్నారు ఛాయాగ్రాహకుడు గా (ఆూఖ): దేవా చిత్రీకరిస్తున్నారు, మేకప్ మెన్ అంజిబాబు సాహిత్యం వరికుప్పుల యాదగిరి , మూలశంకర్‌కో-డైరెక్టర్ గా రతన్ కుమార్ ఉన్నారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ సదానందం, సదాశివ ఫౌండేషన్ బాధ్యులు శ్రావణ్ కుమార్, లింగమూర్తి, వాసు, సుధాకర్ రావు ప్రముఖ నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, సాంకేతిక నిపుణులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. చిత్రం మంచి విజయాన్ని అందుకోవాలని దీవించారు.

# భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

## ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి సర్వే, పేపర్‌వర్క్ పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై, 15 (విజన్ ఆంధ్ర)జిల్లాలో భూముల రీ సర్వేకు ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే పనులను వేగవంతం చేసి, ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి సర్వేతో పాటు పేపర్‌వర్క్‌ను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రభుత్వ సర్వేయర్లను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో చేపడుతున్న భూముల రీ సర్వే పురోగతిపై భూముల కొలతల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, ప్రభుత్వ సర్వేయర్లతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రీ సర్వే పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేకు సంబంధించిన నివేదికలను సర్వే బృందాలు నకలులో సమర్పించాలని ఆదేశించారు.గ్రామాల్లో భూముల రీ సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల సహకారాన్ని సర్వేయర్లు తీసుకోవాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు ఉదయాన్నే సర్వే బృందాలు గ్రామాలకు చేరుకుని పనులను ప్రారంభించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు సారంగపాణి, రాజనర్సయ్య, ప్రభుత్వ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో భారీ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

## దొంగ గుట్టురట్టు.. 80తులాల బంగారం, 5.5 కేజీల వెండి స్వాధీనం!

దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్ దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఫిర్యాదుదారుడు మొరంశెట్టి శివ కుమార్ గా/శీ ముత్యం, వ: 56 సంలు, కులం: వైశ్య, వృ: వ్యాపారం, =/శీ సిద్దిపేట తన బావ అయిన చింత రాజ్ కుమార్ గా/శీ లక్ష్మి నర్సయ్య, వ: 53 సంలు పది రోజులు ఉత్తర భారతదేశం తీర్థ యాత్రలకు కుటుంబంతో వెళ్లారు., ఆ సమయం లో తేదీ 28.06.2026 అర్ధ రాత్రి ఇంట్లో ఉ న్నటువంటి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 29.06.2026 రోజున దుబ్బాక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి దొంగతనానికి కారకుడిని పట్టుకోవడానికి సిపి రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ గారి పర్యవేక్షణలో మొత్తం ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గాలింపు చర్యలు చేయడం జరిగింది. దర్యాప్తులో దొరికిన సిసిటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు బిక్షపతి అని గుర్తించిన ప్రత్యేక బృందాలు సీసీటీవీ ఆధారంగా ద్వారా నిందితుడు ముస్తాబాద్, కామారెడ్డి ,నిజామాబాద్, సికింద్రాబాద్ ,ఆ తర్వాత తిరుపతి, హైదరాబాద్ ఇలా పలు జిల్లాలు ఘటన జరిగిన రోజు నుంచి ఈరోజు వరకు తిరుగుతున్న నిందితున్ని గాలించి ఈరోజు దుబ్బాక పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది.విచారణలో నిందితుడు చిక్కుడు కృష్ణ ఏ వెంగాలి బిక్షపతి తండ్రి వెంగల్ దుర్గయ్య, వయసు 37 సంవత్సరాలు, కులం: ముదిరాజు వృత్తి :ఎలక్ట్రిషన్, నివాసం: లింగంపేట గ్రామం, తొగుట మండలం ప్రస్తుతం ధర్మాజీపేట గ్రామం, దుబ్బాక మండలం, సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో దుబ్బాక పట్టణానికి చెందిన బాధితుడు చింత రాజ్ కుమార్ గా/శీ లక్ష్మి నర్సయ్య, వ: 53 సంలు గారు తేదీ 20.06.2026 నాడు పది రోజుల తీర్థయాత్ర నిమిత్తం కుటుంబ సభ్యులతో సహ వెళ్ళినాడు. తేదీ 28.06.2026



నాడు రాత్రి నేరస్తుడు ఇంటి ఆవరణలో ఉన్నటువంటి టేకు దుంగలు, మరియు ఐరన్ రాడ్లుతో కిటికీ రెక్కలు జరిపి ఇంటి కిటికీ ఊచలు వంచి ఇంట్లోకి ప్రవేశించి, అక్కడే ఉన్నటువంటి తాళాలతో బెడరూమ్ మరియు లాకర్ ఓపెన్ చేసి బంగారం వెండి మరియు డబ్బులు దొంగిలించినాడు. స్వాధీనం చేసిన వస్తువులు:80తులాల బంగారం, 5.5 కేజీల వెండి , రూ. 1300/- మరియు రోల్డ్ గోల్డ్ ఆర్నమెంట్స్ఈ కేసు కంటే ముందు నిందితుడు మీద మొత్తం 63 కేసులు సిద్దిపేట, మెదక్, మేడ్చల్, సంగారెడ్డి , కామారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్ ఉన్నాయిఈ కేసు కంటే ముందు బిక్షపతి కామారెడ్డి జిల్లా బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో అరెస్ట్ అయి ఎనిమిది నెలలు నిజామాబాద్ జైలో ఉన్నాడు . జైలు లో పరిచయం అయినా జైలు కానిస్టేబుల్ వార్డర్ గోపాల్ (గా2) నిందుడికి బెయిల్ మంజూరు గురించి సహాయం చేసాడు అని నిందితుడు గా1 తెలిపిన వివరాల గురించి పూర్తి దారియాప్తు గా2 గోపాల్ పైన కొనసాగుతుందని తెలిపారు. లినిందుతుడుగా1ని గుర్తించడానికి దుబ్బాక నుండి నిజామాబాద్ , సికింద్రాబాద్ , తిరుపతి, పలు జిల్లాలలో సుమారు 400-500 కెమెరాలను పరిశీలించడం జరిగిందిఅదుపులో ఉన్న నిందితుడు బిక్షపతిని ఈరోజు గౌరా న్యాయస్థానం ముందు హాజరు పరుచుకున్నామని తెలియజేశారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన వీ. రవీందర్ రెడ్డి ఇన్‌స్పెక్టర్ సిద్దిపేట, ఇన్‌స్పెక్టర్ సదన్ కుమార్, రాజేష్ ఎస్ఐ దుబ్బాక, ఎఎస్ఐ జాన్ రెడ్డి, రవీందర్ ఎస్ఐ, ఏఆ వాసుదేవరావు , ఖ. కీర్తిరాజు గా దుబ్బాక, ఎ. హరీష్‌గా, దామోదర్ గా మరియు ఇతర సీసీఎస్ బృందం గా తిరుపతి, యాదగిరి, మహేష్, షరీఫ్ , నగేష్, అశోక్, శివ, సిద్దిపేట డివిజన్ క్రైమ్ సిబ్బంది రాంజీ, బిక్షపతి, అఫ్రోజ్, రాజిరెడ్డి, శరత్, రవి, కిషన్, బూమలింగం, యాదగిరి నీ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ అభినందించారు.ప్రజలకు విజ్ఞప్తిప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద కాలనీల్లో, వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. దొంగతనాల నివారణకు, నిందితులను త్వరగా పట్టుకోవడానికి సీసీటీవీ కెమెరాలు మూడవ కన్నులా పనిచేస్తాయి. మీ గ్రామంలో లేదా కాలనీల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగే వారిని గమనిస్తే వెంటనే అలర్ట్ అవ్వండి, వెంటనే డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. ఇంటి కిటికీలు మరియు ప్రధాన దర్వాజా యొక్క బేడలు ఐరన్ తో చేసినవి వాడవలసిన సూచించారు. తీర్థయాత్రలకు వెళ్ళినప్పుడు , దూర ప్రాంతాలకి వెళ్ళినపుడు ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి ఉంచే పరిస్థితిలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇచ్చిన చొ ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించి నేరనివారణ గురించి చెర్యలు తీసుకోబడును అని తెలిపారు.

# భద్రకాళి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శాకాంబరీ మహోత్సవాలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 15 (విజన్ ఆంధ్ర)వరంగల్ ప్రజల ఆరాధ్యదైవం, కాకతీయుల ఇలవేల్పు అయిన శ్రీ భద్రకాళి అమ్మవారి శాకాంబరీ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.15 రోజుల పాటు నిర్వహించనున్న మహోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కి దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అయ్యగారు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం మీడియాతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,...భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో వరంగల్ జిల్లా దశాబ్దాల కలలుగా ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలు సాకారమవుతున్నాయని పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని, వాటికి సంబంధించిన ప్రక్రియలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.వరంగల్‌ను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో టెంపుల్ టూరిజం, స్పిరిచువల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. కాకతీయుల కళా వైభవానికి ప్రతీకలైన చారిత్రక కట్టడాలు, ప్రాచీన దేవాలయాలు, యునెస్కో గుర్తింపు పొందిన వారసత్వ సంపదను ప్రపంచానికి మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటకుల రాక పెరగడం ద్వారా ప్రాంతీయ



అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.భద్రకాళి దేవాలయం పరిసరాల్లో మాడవీధుల అభివృద్ధితో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చిత్తశుద్ధితో కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక దృష్టితో వరంగల్ మహానగరం సమగ్ర అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు.భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల ఆలయం, చిల్పూర్ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను కేంద్ర ప్రభుత్వ పర్యాటక, ప్రసాద్ పథకాల పరిధిలోకి తీసుకువచ్చి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక పర్యాటక రంగ విస్తరణ కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓలు, హెచ్‌ఎంలకు షోకాజ్ నోటీసుల జారీ దురదృష్టకరం: పీఆర్‌టీయూ టీజీ

ఆదిలాబాద్ జులై 15 (విజన్ ఆంధ్ర):ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉందనే నెపంతో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని పీఆర్‌టీయూ టీజీ ఆదిలాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. బుధవారం ఈ మేరకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆదే నూర్ సింగ్, నర్ర నవీన్ యాదవ్ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల హాజరు నమోదు ప్రక్రియ అంతా పూర్తిగా సాంకేతిక వ్యవస్థపైనే ఆధారపడి ఉంటుందని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ లోపాలు, యాప్ సాంకేతిక ఇబ్బందుల వల్ల అనుకున్న సమయానికి హాజరు నమోదు కావడం లేదని స్పష్టం చేశారు. చాలా పాఠశాలల్లో విద్యార్థుల వాస్తవ హాజరు 80 శాతానికి పైగా ఉన్నప్పటికీ, కేవలం ఒక్క రోజు ఎఫ్ఆర్ఎస్ గణాంకాలను ప్రామాణికంగా తీసుకుని అధికారులను బాధ్యులను చేయడం సమంజసం కాదన్నారు. సాంకేతిక లోపాలను సరిదిద్దకుండా, ఇలా నోటీసులు ఇవ్వడం వల్ల విద్యాశాఖ అధికారుల్లో అనవసర ఆందోళన నెలకొంటుందని



వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి ఈ షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లోని సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని పీఆర్‌టీయూ టీజీ నేతలు డిమాండ్ చేశారు.

# భారత వైమానిక దళంలో ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్), అగ్నివీర్‌వాయు నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

## అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి జులై 15 (విజన్ ఆంధ్ర)భారత వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ) ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్) మరియు అగ్నివీర్‌వాయు (కంబాటెంట్) పోస్టుల భర్తీకి ఇంటేక్ 02/2027 కోసం నియామక ప్రక్రియను ప్రారంభించిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భారత వైమానిక దళంలో సేవలందించాలని ఆమె కోరారు. ఈ నియామకాలకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ జులై 6, 2026 ఉదయం 11 గంటలకు ప్రారంభమైనదని, జులై 26, 2026 రాత్రి 11:00 గంటలకు ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన అగ్నివీర్‌వాయు అభ్యర్థులు నాలుగు సంవత్సరాల పాటు సేవలందిస్తారని, అనంతరం ప్రతిభ ఆధారంగా ఎంపికైన వారిలో 25 శాతం మందికి భారత వైమానిక



దళంలో శాశ్వత నియామకం కల్పించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, వైద్య ప్రమాణాలు తదితర అర్హతలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని తాత్కాలిక అడ్మిట్ కార్డు పొందిన అభ్యర్థులు మాత్రమే ఎంపిక పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.హనుమకొండ జిల్లాలోని అర్హులైన యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని భారత వైమానిక దళంలో సేవలందించే అవకాశం పొందాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు.

# ఆషాఢ వనభోజనాలతో దానిమ్మతోట కాలనీలో సందడి

## ప్రకృతి ఒడిలో కుటుంబ సమేతంగా ఆహ్లాదం.. సంప్రదాయాలకు పెద్దపీట

వేములవాడ రాజన్న సిరిసిల్ల, జులై 15 (విజన్ ఆంధ్ర బ్యూరో):ఆషాఢమాసం సందర్భంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు దానిమ్మతోట కాలనీ వాసులు నిర్వహించిన వనభోజనాలు ఉత్సాహంగా సాగాయి. మహిళలు, చిన్నారులు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రకృతి మధ్య ఆహ్లాదకర క్షణాలను ఆస్వాదించారు. సామూహికంగా నిర్వహించిన ఈ కార్యక్రమం కాలనీలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది.ఉదయం నుంచే మహిళలు ఇంటి వద్ద సిద్ధం చేసిన సంప్రదాయ వంటకాలతో వనభోజన ప్రదేశానికి చేరుకుని ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి భోజనం చేస్తూ ఆప్యాయతను పంచుకున్నారు. ప్రకృతి ఒడిలో సేదతీరుతూ రోజువారీ జీవితంలోని ఒత్తిడిని మరచిపోయారు.కార్యక్రమంలో మహిళలు భక్తి గీతాలు ఆలపించగా, సంప్రదాయ ఆటలు, వినోద కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ఆటపాటలు, క్రీడలతో ఉత్సాహంగా పాల్గొనగా, యువత సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించింది.కాలనీ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి వనభోజనాలు పరస్పర అనుబంధాన్ని, సామాజిక ఐక్యతను మరింత



బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ప్రకృతి మధ్య గడపడం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని, చిన్నారుల్లో సంప్రదాయ విలువల పట్ల ఆసక్తి పెంపొందుతుందని అన్నారు.మహిళలు మాట్లాడుతూ, ప్రతి ఆషాఢమాసంలో వనభోజనాలు నిర్వహించడం తమ కాలనీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.వనభోజన కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య వేడుకలను ముగించారు. కార్యక్రమం చివరలో ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆషాఢమాస వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని

## గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్

దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్ సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ 17 లక్షల కాంపౌండ్ మరియు ప్రైమరీ స్కూల్ కాంపౌండ్, నరేగా నిధులతో 10 లక్షల సిసి రోడ్లు ఎస్సీ వాడలో, మరియు మిషన్ భగీరథ ట్యాంకులు పరిశీలనతో ఇంటింటికి త్రాగునీరు ప్రతివారం డి ఈ కర్ర కుమార్ ఆధ్వర్యంలో అండర్‌గ్రౌండ్ వర్రాకాలంలో త్రాగునీరు మురికి కాకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ కలుపుతున్నట్లు గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ తెలిపారు. తిమ్మాపూర్ లో దుబ్బాక మండలంలోని మొదటి స్థానంలో ఉంచుతానని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని శక్తివంచన లేకుండా పార్టీలకతీతంగా అభివృద్ధి చేసి ముందు వరుసలో నిలుపుతానని గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ విజయ్ కుమార్ సెక్రటరీ రంజిత్ కుమార్ జడ్పీహెచ్ఎస్ కవిత ఇన్చార్జ్ హెడ్మాస్టర్, గోపాల్ రెడ్డి రవి రామచంద్రం ప్రశాంత్ ఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి: కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్, జూలై 15 (విజన్ ఆంధ్ర): సోనాల మండలం పార్డీ(బి) ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల వంటగదిని పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే బోర్ నీటి నాణ్యతను టీడీఎస్ పరికరంతో స్వయంగా పరీక్షించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కనీస అభ్యసన నైపుణ్యాల పెంపునకు ప్రవేశపెట్టిన ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమ అమలును పరిశీలించి, 1 నుండి 5వ తరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ మల్లేష్, ఎంపీడీవో రత్నాకర్ పాల్గొన్నారు.

# కరమలవారిపల్లిలో మంత్రి నారా లోకేష్ 91వ రోజు ప్రజాదర్బార్

## ప్రజలను కలిసి వివిధ సమస్యలపై వినతులు స్వీకరణ



జమ్మలమడుగు, జులై 15 (విజన్ ఆంధ్ర)కడప జిల్లా మైలవరం మండలం కరమలవారిపల్లిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 91వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్, వారి నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖకు కేటాయించిన పోస్టుల్లో ఖాళీగా ఉన్న 520 డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ఏఈ పోస్టులను మండల ఇంఛార్జ్ లతో భర్తీ చేయాలని హౌసింగ్ ఏఈ, ఎంఐఎస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల పరిధిలోని అర్బన్ లోకల్ బాడీస్ నుంచి గత మూడు సంవత్సరాల లైబ్రరీ సెస్ మొత్తాన్ని జమచేయడం, ఆలస్యం అయిన సెస్ పై సర్వీస్ ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. కడప పట్టణంలోని జవహర్ బాల భవన్ లో పనిచేస్తున్న సిబ్బందికి టైమ్ స్కేల్ కల్పించాలని బాలభవన్ పర్యవేక్షకురాలు జి.సునీత కోరారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# నాగర్ కర్నూల్ జిల్లా నార్లాపూర్ పంప్ హౌస్లో ట్రయల్ రన్ ప్రారంభం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద మొదటి యూనిట్ పంపున్ను విజయవంతంగా నడిపిన ఎత్తిపోతలకు లైన్ క్లియర్ ఇంజినీర్లు కృష్ణా జలాల వారానికి ఒకటి చొప్పున మిగిలిన మూడు పంపులకు వెట్రన్ నిర్వహించాలని అధికారులకు ప్రతిపాదన ఉమ్మడి మహబూ బనగర్ జిల్లా ప్రజల దశాబ్దాల కల పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్ రిజ ర్వాయర్ వద్ద ఈ ప్రాజెక్టులో కీలకమైన ఒకటో నెంబర్ మోటా ర్ యూనిట్1 వెట్ రన్ మంగళవారం విజయవంతంగా పూర్త యింది. దీంతో నార్లాపూర్ రిజర్వాయర్ కృష్ణా జలాల ఎత్తిపో తలకు లైన్ క్లియర్ అయింది. ఇటీవల ఫస్ట్ పంప్ వెట్ రన్ ని ర్వహించే క్రమంలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అప్రమత్తమైన నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజినీ రింగ్ నిపుణులు, ఏజెన్సీ ప్రతినిధులతో కూడిన ప్రత్యేక టెక్నికల్ టీమ్ రంగంలోకి దిగింది. రాత్రింబవళ్లు శ్రమించి పంపింగ్ సిస్టమ్లోని సాంకేతిక లోపాలను విజయవంతంగా సరిచేశా రు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్.. ఇర్ఫాన్ కు ఘన సన్మానం



హన్మకొండ జిల్లా ప్రతినిధి జులై 15 ( విజన్ ఆంధ్ర)విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇంటర్నేషనల్ టైక్వాండో అకాడమీ ఇండియా.... తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మెగా అచీవ్మెంట్లో సుమారు భారతదేశ వ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనగా1,212 మంది క్రీడాకారులు క్వాలిఫై అయ్యారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు 40 నిమిషాల పాటు ఏకధాటిగా కిక్స్ అండ్ పంచెస్ చేసి తమ సత్తా చాటారు. గోల్డెన్ కిడ్స్ హై స్కూల్ కొత్తవాడ వరంగల్ లో 9వ తరగతి చదువుతున్న 'మహ్మద్ ఇర్ఫాన్' ఈ పోటీలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు... గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. రికార్డు సాధించిన ఇర్ఫాన్ ను స్కూల్ కరస్పాండెంట్ సుజాత ప్రిన్సిపాల్ మాధవి గారు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ క్రమశిక్షణ.. పట్టుదల.. సాధించాలని లక్ష్యం ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చుకోవాలని చదువుతోపాటు స్పోర్ట్స్ లో రాణిస్తున్న ఇర్ఫాన్ కు మంచి భవిష్యత్తు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, స్వప్న, రాణి, అజంతా, శిరీష, హేమలత, జ్యోతి, లత, పావని, అస్మ, వనిత, శివశ్రీ, చంద్రశేఖర్, సత్యనారాయణ, సుగుణాకర్, విద్యాసాగర్, స్వప్న రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

## ఓటర్ల జాబితా సవరణ, రైతు సమస్యలపై చర్చ



ములుగు, జూలై 14 : విజన్ ఆంధ్ర ప్రతినిధిమల్లంపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం బుధవారం మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ అధ్యక్షతన ఘనంగా జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లంపల్లి మండల ఇన్చార్జి, జిల్లా ఉపాధ్యక్షులు జీనుకాల కృష్ణాకర్ రావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం మూడో దశకు చేరుకుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ పూర్తి స్థాయిలో సహకరించి, అవసరమైన దరఖాస్తులను నింపించి సంబంధిత ఓటరు జాబితా అధికారులకు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల మోర్చాలకు నూతన అధ్యక్షులను ప్రకటించారు. ఎస్టీ మోర్చా మండల అధ్యక్షునిగా మాలోతు బాలాజీ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా మార్శెట్టి రాజేందర్ నియమితులయ్యారు. అదేవిధంగా రైతుల సమస్యలపై స్పందించిన జీనుకాల కృష్ణాకర్ రావు, కేంద్ర ప్రభుత్వం యూరియాను నేరుగా రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ అనువర్తన విధానం అమలు చేయడం వల్ల రైతులు అనవసర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగ వెంకన్న, గాదం కుమార్, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, రేగూరి రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి, బండి బాబు, కొండ యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి ఎండిగ రాజు, మండల కార్యదర్శి పోతరాజు సంపత్, గొట్టెముక్కల నరేష్ శర్మ, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, మాలోత్ యాకుబ్, బయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా బోధనలో నూతన పద్ధతులు అవలంభించాలి

## హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి



హనుమకొండ జిల్లా ప్రతినిధి జూలై 15 (విజన్ ఆంధ్ర)హనుమకొండ: విద్యా బోధనలో ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అవలంభించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ నెమురుగొమ్ముల రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సోషల్ స్టడీస్ సమగ్ర ఇన్-సర్వీస్ ఉపాధ్యాయ శిక్షణ (ఇంటిగ్రాటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ˙ స్పెషల్శ్రీ-×) కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ విద్యార్థి కేంద్రిత బోధన, నూతన బోధనా పద్ధతులు మరియు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, కేంద్ర ఇన్చార్జి నెహ్రూ నాయక్, జిల్లా నాణ్యత సమన్వయకర్త ( ఏ ఎం ఓ ) డా. బండారు మన్మోహన్, రిసోర్స్ పర్సన్లు, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ లో రాజకీయ పార్టీల ఏజెంట్లు చురుకుగా పనిచేయాలీ

## ఆర్డీవో కృష్ణవేణి

ములుగు, జూలై 15 : విజన్ ఆంధ్ర ప్రతినిధిబుధవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ-2026 కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు కేవలం వారం రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని తెలిపారు. ప్రజలను చైతన్యపరుస్తూ, వార్డు వారీగా బూత్ స్థాయి ఏజెంట్లు, ఓటరు జాబితా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ములుగు మున్సిపాలిటీ, గోవిందరావుపేట మండలం పసర గ్రామం, ఏటూరునాగారం మండలం ఏటూరునాగారం గ్రామం, మంగపేట మండలం కమలాపూర్ గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు మరింత చొరవ చూపి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించడం, వాటిని సంబంధిత ఓటరు జాబితా అధికారులకు అందజేయడం ద్వారా నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎన్నికల నమోదు అధికారి, తహసీల్దార్ విజయభాస్కర్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఓటుపై జోరుగా వార్తలు

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. రేవంత్ రెడ్డి పేరు ఒకే ఎపిక్ నంబర్తో రెండు ఓటర్ జాబితాలలో కనిపించడం కేవలం సాంకేతిక లోపం మాత్రమేనని ఈసీ అధికారులు స్పష్టం చేసింది. ఈ మేరకు ఫ్యాక్ట్ చెక్ తెలంగాణ ఓ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్ ప్రక్రియలో భాగంగా ఇలాంటి డూప్లికేట్ ఎంట్రీలను గుర్తించి, ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి డీఈవో ఈ సాంకేతిక లోపాన్ని సరిచేస్తారని స్పష్టం చేశారు. ఇక ఒకే ఎపిక్ నంబర్ రెండు వేర్వేరు ఓటరు జాబితాల్లో ఉన్నంత మాత్రాన..సదరు వ్యక్తికి రెండు నియోజకవర్గాల్లో ఓటు వేసే హక్కు లేదని ఎన్నికల క్లారిటీ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఇలాంటి పొరపాట్లు కామన్ అని వాటన్నింటినీ త్వరలోనే జాబితా నుంచి తొలగిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు.

# హస్తినాపురం నందనవనంలో భారీ అగ్ని ప్రమాదం

-ప్లాస్టిక్ గోదామ్ లో అర్ధరాత్రి ప్రమాదం
-రోడ్డున పడ్డిన ఐదు నిరుపేద కుటుంబాలు
-సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



ఎల్బీనగర్, జులై 15 (విజన్ ఆంధ్ర): ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నందనవనం ప్రాంతం మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీలో బుధవారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ అగ్నిప్రమాదంతో రాత్రి సమయంలో స్థానికులను భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళ్తేశ్రీరమణకాలనీలో మెట్రో బార్ ఎదురుగా ఉన్న ప్లాస్టిక్, పాత సామాన్ల గోదాంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు క్షణాల్లోనే గోదామ్ పక్కనే ఉన్న శ్రీనివాస్ (40) ఇంటిని చుట్టుముట్టాయి. ఇంట్లో ఉన్న ఫర్నిచర్, ఎస్ఈడీ టీవీ, గృహోపకరణాలు, రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. దీంతో పాటు మూడంతస్తుల భవనం పాక్షికంగా దెబ్బతింది. సుమారు రూ.30 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఓగ్గు కథలు చెప్పడం, అమ్మవారి పూజలు నిర్వహించడం ద్వారా జీవనం సాగిస్తున్న శ్రీనివాస్ కుటుంబం అగ్ని ప్రమాదంతో రోడ్డున పడింది. ఈ భవనంలో మొత్తం ఏడు కుటుంబాలు నివసిస్తున్నారు. సామగ్రి అంతా అగ్నికి ఆహుతికావడంతో బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు ఏడు ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్లాస్టిక్, పాత సామాన్లు పెద్దఎత్తున నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించడంతో మంటలను ఇతర ఇళ్లకు వ్యాపించకుండా ఆర్పివేశారు. అగ్నిప్రమాదంపై మీర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమా? లేక ఇతర కారణాలున్నాయా? అనే కోణాల్లో అగ్నిమాపక శాఖ అధికారులు కూడా విచారణ చేస్తున్నారు. శ్రీ రమణ కాలనీలో చాలాచోట్ల పాత సామాన్ల గోదాంలు కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు. -బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీరమణ కాలనీలో అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పరిస్థితిని సమీక్షించడంతోపాటు సంబంధిత అధికారులతో మాట్లాడి సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. గోదాం పక్కన ఉన్న ఇంట్లో వస్తువులు, ఫర్నిచర్ పూర్తిగా కాలిపోవడంతో ఆ ఇంటిని సైతం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇండ్ల మధ్యలో ఇలాంటి గోదామ్ లు, పాత సామన్లు నిల్వ చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాదం వల్ల నష్టపోయినవారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి తగిన నష్టపరిహారం ఇప్పించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి, నాయకులు శ్రీనివాస్ నాయక్, గోపిమధు, భీమ్ నాయక్, నాగిరెడ్డి, సాయియాదవ్, భిక్షపతి, విష్ణు, కింగ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో ప్రారంభమైన సిపిఐ రాజకీయ శిక్షణా తరగతులు

గుంటూరు : గుంటూరు పట్టణం లోని సిపిఐ కార్యాలయంలోని వీఎస్కే హాలు, మల్లయ్య లింగం భవన్లో జూలై 15 నుంచి 17 వరకు సీపీఐ గుంటూరు జిల్లా సమితి సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యుల కోసం మూడు రోజుల రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. బుధవారం తొలి రోజు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న సిపిఐ పార్టీ ప్రజా బలాన్ని సాధించడానికి సైదాంతికంగా, రాజకీయంగా, క్రమశిక్షణ పరంగా ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి రాజకీయ శిక్షణ తరగతులు ఎంతో అవసరమని ముప్పాళ్ళ అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై సిపిఐ వైపుకి ఆకర్షించడానికి ప్రజలతో నిత్య సంబంధాలు, సైద్ధాంతిక నిబద్ధత, క్రమశిక్షణ అవసరమన్నారు. వాటిని ఈ మూడు రోజులు శిక్షణా తరగతులలో నేర్చుకోవడానికి వచ్చిన గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం మార్క్సిజం అంటే ఏమిటి? అనే అంశాన్ని సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బి.రామయ్య బోధించారు. ఈ తరగతులకు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోట మాల్యాద్రి అధ్యక్షత వహించగా, సిపిఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.

# మేర యువ భారత్ లో యువ వాలంటీర్ నియామకాలకు దరఖాస్తు ఆహ్వానం

నిజామాబాద్ :భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో (మై భారత్), మేరా యువ భారత్ నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసం మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాల నిర్మాణం కోసం యువ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు ఆహ్వానించడం అయినది. ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల మేరా యువ భారత్ అధికారి బి. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లడం ప్రతి గ్రామంలో యువజన సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, యువతకు సామాజిక సేవ వైపు తీసుకు వెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. అర్హత వయసు 18 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. విద్య అర్హత కనీసం పదో తరగతి ఉత్తీర్ణత నిజామాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలి సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉండాలి. దరఖాస్తు విధానం ఆసక్తిగల అభ్యర్థులు మై భారత్ అధికారిక పోర్టల్ h__p‹://mybhJrJ_.Dú\.Ü“/pJDe‹/“y_xúrp‹_Dr_ కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్లైన్ దరఖాస్తును సమర్పించాలని ఇందులో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

# ఎలక్ట్రికల్ వర్కర్స్ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

## డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ :జూలై 15 కరీంనగర్ సెంట్రల్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును కలిసి సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. పెరుగుతున్న అద్దె భారం కారణంగా సొంత భవనాన్ని నిర్మించుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్లో కార్మిక సంఘాల కోసం 'కార్మిక భవన్' నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# నవజాత శిశువుల మరణాలు సున్నాకు చేరేలా చర్యలు

## గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు..

## నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యం ఇవ్వాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, జూలై 15 (విజన్ ఆంధ్ర బ్యూరో):జిల్లాలో నవజాత శిశువుల మరణాలను పూర్తిగా నివారించే దిశగా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని సూచించారు.'సంకల్ప్' కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్టులు, చిన్నారుల వైద్య నిపుణులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గత మూడు నెలల్లో నమోదైన నవజాత శిశువుల మరణాలు, వాటి కారణాలు, తీసుకోవాల్సిన నివారణ చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. అలాగే జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆస్పత్రిలోని ఎస్ఎన్సీయూ సేవల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవజాత శిశువుల మరణాల శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉండటం సంతోషకరమని, అయినప్పటికీ మరణాలు సున్నా శాతానికి చేరేలా ప్రతి వైద్యుడు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. గర్భిణులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు తదితర అన్ని వైద్య పరీక్షలను నిర్దిష్ట వ్యవధిలో నిర్వహించి వాటి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. గర్భధారణ సమయంలో అవసరమైన వ్యాయామాలు, యోగా, పోషకాహారంపై అవగాహన కల్పించాలని, నార్మల్ డెలివరీ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో సహజ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హై రిస్క్ గర్భిణులకు మాత్రమే సిజేరియన్ శస్త్రచికిత్సలు చేయాలని స్పష్టం చేశారు. ప్రసవం అనంతరం తొలి గంటలోనే శిశువును తల్లి వద్దకు చేర్చి తల్లిపాలను అందించేలా చర్యలు తీసుకోవాలని, బాలింతలకు నవజాత శిశువుల సంరక్షణపై వైద్యులు, సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. నెలలు నిండక ముందే లేదా తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, డీసీహెచ్ఎస్ రవీందర్, మెడికల్ ఆఫీసర్లు, గైనకాలజిస్టులు, చిన్నారుల వైద్య నిపుణులు, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్-143 సభ్యత్వ నమోదు ప్రారంభం

## జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు సంఘటిత శక్తి అవసరం: లాయక్ పాషా



వేములవాడ రాజన్న సిరిసిల్ల, జూలై 15 (విజన్ ఆంధ్ర బ్యూరో ):తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) ఆధ్వర్యంలో వేములవాడ ప్రెస్ క్లబ్లో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లాయక్ పాషా మాట్లాడుతూ, జర్నలిస్టుల వృత్తి గౌరవాన్ని కాపాడుతూ వారి సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. సంఘం మరింత బలోపేతం కావాలంటే ప్రతి జర్నలిస్టు సభ్యత్వం తీసుకుని సంఘటిత శక్తిని పెంచాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు టీయూడబ్ల్యూజే కృషి చేసిందని ఆయన తెలిపారు. జర్నలిస్టుల హక్కుల సాధనలో ఈ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, వివిధ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం వద్ద బలంగా వాదించి సాధించే దిశగా సంఘం కృషి చేస్తుందని లాయక్ పాషా తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యతే బలమని, అందరూ సంఘం కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, వృత్తిపరమైన సవాళ్లు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సంఘటితంగా ఉండటం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం జర్నలిస్టుల్లో ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సిహెచ్ దేవరాజు, కోశాధికారి పంపరి నాగరాజు, ఫహద్, చౌటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, జబ్బార్ షబ్బీర్, గంగాధర్, సంటి రాజేందర్, పండుగ స్వామి ఆసిమ్, నవీన్, రాము తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదు చేయించుకున్నారు.

# అద్దె వాహనాల డ్రైవర్ల ఆర్థిక ఇబ్బందులు

## వేతనాల పెంపు కోరుతూ సమ్మె

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలకు అద్దె ప్రాతిపదికన వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు, యజమానులు అమీర్ పేట్ హెచ్ఎండిఏ కార్యాలయం ముందు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రస్తుతం నెలకు రూ.34,000 చెల్లిస్తున్న అద్దెను పెంచి రూ.55,000కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, వాహనాల నిర్వహణ ఖర్చులు, ఈఎంఐలు, డ్రైవర్ల జీతాలు, బీమా ప్రీమియంలు తదితర వ్యయాలు గణనీయంగా పెరిగినా అద్దె చార్జీలను పెంచకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి అద్దె చార్జీలను రూ.34 వేల నుంచి రూ.55 వేలకు పెంచాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, పండరి, సాయి, అబ్దుల్ ,హనుమంతు, వెంకటేష్, కరుణాకర్ ,నవీన్, ఆల్ హెచ్ఎండిఏ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

## బీఎల్ ఓలకు, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఆదేశాలు



అల్వాల్, జూలై 15, (విజన్ ఆంధ్ర): 'సర్' ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. బుధవారం ఆయన, సర్ ప్రోగ్రాం లో భాగంగా ఓల్డ్ అల్వాల్ లోని బూత్ నంబర్ 327, 328, 329 బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి బీఎల్ ఓలతో పాటు, ఓటర్లు కూడా పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. సంబంధితలకు ఫోన్లు చేసి ఫామ్స్ తీసుకొనవలెనని తెలియజేశారు. షిఫ్టెడ్ ఓటర్ల గురించి, డెత్ ఓటర్ల గురించి తగిన సలహాలను, సూచన లను బిఎల్ఓ లకు తెలియజేశారు.ప్రతి ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా బీఎల్ ఓలు సహకరించాలని, అదే విధంగా ప్రజలు కూడా ఎన్యూమరేషన్‌పత్రాలు నింపడంలో అధికారులకు సహకరించాలనికోరారు. స్వచ్ఛమైన,పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో బిఎల్ వో ల సూపర్వైజర్ గణేష్, అల్వాల్ కాంగ్రెస్ సీనియర్ నాయ కులు బి.నాగేశ్వరరావు, రాజసింహారెడ్డి, బలవంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు సమీపించిన గడువు

## త్వరితగతిన ఫారంలను బీ.ఏల్.ఓలకు అందజేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, జూలై 15 : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఓటర్లు త్వరితగతిన తమ ఫారంను బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వివరాలను డిజిటలైజ్ చేయాల్సి ఉందన్నారు. అంతేకాకుండా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్/డిలీటెడ్ (ఏ.ఎస్.డీ)ఓటర్ల జాబితాను సైతం రూపొందించాల్సి ఉన్నందున చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఎన్యూమరేషన్ ఫారాలను బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు ఫారం అందజేసే విషయంలో తాత్సారం చేయవద్దని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా గత 2002 ఎస్ఐఆర్ వివరాలు తెలియకపోతే సర్కిల్ వారీగా నెలకొల్పిన హెల్ప్ డెస్క్ ను, లేదా బీఎల్ఓ లను సంప్రదించాలని సూచించారు. అయినప్పటికీ వివరాలు తెలియని పక్షంలో ప్రస్తుత ఓటరు జాబితా వివరాలు పొందుపరచి ఫారం సమర్పించవచ్చని అన్నారు. అలాంటి వారి పేరు కూడా ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చబడుతుందని తెలిపారు. వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈ.ఆర్.ఓ) నోటీసు జారీ చేసే హియరింగ్ కు పిలుస్తారని, ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒక దానిని చూపిస్తే ఓటరు తుది జాబితాలో పేరు చేరుస్తారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించేలా చొరవ చూపాలన్నారు.

# ఏసీబీ వలలో జిల్లా భూగర్భ జల అధికారి

సూర్యాపేట జూలై 15:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లా భూగర్భ జల శాఖ కార్యాలయంలోని జిల్లా భూగర్భ జల అధికారి అయిన నిందిత అధికారి ఏఓ1, మేఘవత్ బాలు, ఫిర్యాదిదారుడి బోర్‌వెల్ డ్రిల్లింగ్ రిగ్‌కు అనుమతి మంజూరు చేయడం అనవసరమైన జరిమానాలు విధించకుండా లేదా రిగ్‌ను స్వాధీనం చేసుకోకుండా ఉండటం వంటి అధికారిక సహాయం చేసినందుకు సూర్యాపేట జిల్లా భూగర్భ జల శాఖ కార్యాలయంలోని డేటా ఎంట్రీ ఆపరేటర్ అవుట్‌సోర్సింగ్ అయిన ఏఓ 2 కోసనోజు వెంకటేశ్వర్లు ద్వారా ఫిర్యాదిదారుడి నుండి 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసి, స్వీకరిస్తుండగా నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.ఏఓ2 సూచన మేరకు అతని స్వాధీనంలో నుంచి 20వేల రూపాయలు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.ఈ విధంగా, నిందితులైన అధికారులు అక్రమ ప్రయోజనం పొందడానికి తమ విధిని అక్రమంగా నిజాయితీ లేకుండా నిర్వర్తించారు.అందువల్ల,ఏఓ1 నుండి ఏఓ 2 వరకు ఉన్నవారిని జ్యుడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లిలోని ఎస్పిఈ,ఏ సిబి కేసుల గౌరవనీయ మొదటి అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు.కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి.సెల్ ఫోన్ నంబర్ -1064 (టోల్ ఫ్రీ నంబర్):ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం



డిమాండ్ చేసిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ అయిన 1064ను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఏసీబీ తెలంగాణను వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), మాజీ/పూర్వపు ట్విట్టర్ (ఏతెలంగాణ ఏసీబీ) వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి, ఏసీబీ క్యూఆర్ కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించబడుతుంది. బాధితుడు,ఫిర్యాదుదారుడి పేరు,వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# ఇస్నాపూర్, భానూర్‌లో ఆసుపత్రులు, క్లినిక్‌లపై డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

## -నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులు, క్లినిక్‌లు సీజ్ అనుమతులు లేని ఆర్ఎంపీలపై కేసులకు ఆదేశం

సంగారెడ్డి బ్యూరో,జూలై:15(విజన్ ఆంధ్ర)జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్, భానూర్ గ్రామాల్లో బుధవారం ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. లలితా దేవి నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో పలు నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి రావడంతో సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకున్నారు.ఇస్నాపూర్‌లోని వి కేర్ మీనాక్షి హాస్పిటల్‌లో గర్భిణీలకు సంబంధించిన ఫారం -ఎఫ్ రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం గుర్తించిన అధికారులు, అక్కడి స్కానింగ్ గదిని సీజ్ చేశారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ఆర్ఎంపీ క్లినిక్‌లను సీజ్ చేసి, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.భానూర్‌లో నిర్వహించిన తనిఖీల్లో సన్ షూర్ క్లినిక్ మరియు అపోలో డయాగ్నస్టిక్స్ సంస్థల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి వాటిని సీజ్ చేశారు. అలాగే యోగి రాజ్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ క్లినిక్‌లో గుర్తించిన లోపాలపై నోటీసు జారీ చేయడంతో పాటు జరిమానా విధించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. కె. లలితా దేవి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలు, చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా పీ సి,పీ యన్ డి టి చట్టం ప్రకారం ఫారం -ఎఫ్ రికార్డులను ప్రతి స్కానింగ్ కేంద్రం సక్రమంగా నిర్వహించడం తప్పనిసరి అని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, అనుమతులు లేని క్లినిక్‌లపై భవిష్యత్తులోనూ కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్‌సీడీ) డా. దీప్తితో పాటు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇస్నాపూర్, భానూర్‌లో ఆసుపత్రులు, క్లినిక్‌లపై డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులు, క్లినిక్‌లు సీజ్ అనుమతులు లేని ఆర్ఎంపీలపై కేసులకు ఆదేశం



సంగారెడ్డి బ్యూరో,జూలై:15(విజన్ ఆంధ్ర)జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్, భానూర్ గ్రామాల్లో బుధవారం ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు, క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. లలితా దేవి నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో పలు నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి రావడంతో సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకున్నారు.ఇస్నాపూర్‌లోని వి కేర్ మీనాక్షి హాస్పిటల్‌లో గర్భిణీలకు సంబంధించిన ఫారం -ఎఫ్ రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం గుర్తించిన అధికారులు, అక్కడి స్కానింగ్ గదిని సీజ్ చేశారు. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెండు ఆర్ఎంపీ క్లినిక్‌లను సీజ్ చేసి, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.భానూర్‌లో నిర్వహించిన తనిఖీల్లో సన్ షూర్ క్లినిక్ మరియు అపోలో డయాగ్నస్టిక్స్ సంస్థల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించి వాటిని సీజ్ చేశారు. అలాగే యోగి రాజ్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ క్లినిక్‌లో గుర్తించిన లోపాలపై నోటీసు జారీ చేయడంతో పాటు జరిమానా విధించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. కె. లలితా దేవి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలు, చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా పీ సి,పీ యన్ డి టి చట్టం ప్రకారం ఫారం -ఎఫ్ రికార్డులను ప్రతి స్కానింగ్ కేంద్రం సక్రమంగా నిర్వహించడం తప్పనిసరి అని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, అనుమతులు లేని క్లినిక్‌లపై భవిష్యత్తులోనూ కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్‌సీడీ) డా. దీప్తితో పాటు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మచ్చ బొల్లారం డివిజన్ లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



అల్వాల్, జూలై 15,(విజన్ ఆంధ్ర):అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని వ్యాప్తంగా పలు కార్యక్రమాల్లో ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన, అల్వాల్ జెడ్ పీ హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొని వారందరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆర్‌డబ్ల్యూఏ సభ్యుల అభ్యర్థన మేరకు గ్రీన్‌ల్యాండ్ కాలనీని సందర్శించి, అంతర్గత రహదారులను పరిశీలించారు. సిసి రోడ్డు పనులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరారు. అవసర మైన అనుమతులు పొంది త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఆయన, వారికి హామీనిచ్చా రు. అనంతరం లక్ష్మి ఎన్ క్లేవ్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ శిబిరాన్ని మండల తహశీల్దార్ శ్రీరాములుతో కలిసి సమీక్షించి, స్థానికులకు ఉపయోగపడే కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. చివరగా, స్థానిక నివాసితులకు కనెక్టివిటీ, సౌకర్యాన్ని గణనీయంగా మెరుగుపరిచే కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ అయిన కృష్ణా నగర్ కాలనీలో రూ 15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ కాలనీల వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 15 (విజన్ ఆంధ్ర)ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లిలో బుధవారం జరిగిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధి, వ్యాపారం, సేవా రంగాల్లో ఆర్యవైశ్యులు విశిష్ట పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఆర్యవైశ్య ఆడబిడ్డ లిమాధవి రమేష్‌లికు అవకాశం ఇవ్వడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యాపారాభివృద్ధి, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి, విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, సన్న బియ్యం, వడ్డీలేని రుణాలు, రైతు సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని వివరించారు. ఆర్యవైశ్యుల ఐక్యత ఆదర్శమని, వారి సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు ఎస్.ఎల్.ఎన్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, వర్తక సంఘ అధ్యక్షులు పాలాది సుమన్, వివిధ మండలాల నుంచి ఆర్యవైశ్య నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# "రైతుకు నీళ్లు, ఎరువులు ఇవ్వండి కాళేశ్వరం నీటిని ఎస్సారెస్పీ కెనాల్ కు అనుసంధానం చేయాలి

## ఏ ఐ కె ఎఫ్ నాయకులు జి చంద్రయ్య.

ములుగు, జూలై 14 : విజన్ ఆంధ్ర ప్రతినిధిరైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో మంగళవారం అఖిల భారత రైతు సంఘం - ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు జి. చంద్రయ్య మాట్లాడుతూ దేవదుల ప్రాజెక్టు మన ములుగు జిల్లాలోనే ఉండి కూడా జిల్లా రైతులకు నీళ్లు అందకపోవడం దారుణమన్నారు. వెంటనే దేవదుల ప్రాజెక్టు నుండి ములుగు జిల్లా రైతుల పొలాలకు నీళ్లు ఇచ్చి పంటలు పండేలా చూడాలనికాళేశ్వరం ప్రాజెక్టు నీటిని విడుదల చేసి ఎస్ఆర్ఎస్పీ కాలువ, కాకతీయ కాలువ ద్వారా ఉత్తర తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దేవదుల పైప్‌లైన్ ద్వారా రామప్ప, రామచంద్రపూర్, రంగాయి, పాకాల, ఎర్ర చెరువు, ధర్మసాగర్, చీతకోడూరు వంటి స్థానిక చెరువులు, నీటి కుంటలను నింపాలని విజ్ఞప్తి చేశారు. "చెరువులు నిండితేనే రైతు బతుకుతాడు. లేకుంటే ఊర్లు వదిలి వలసలు పోవాల్సి వస్తుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం 1400 రూపాయలకు నిర్ణయించిన డి.ఏ.పి ఎరువుల బస్తాను స్థానిక దుకాణాల్లో 1700 నుంచి



1800 రూపాయలకు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు తనిఖీలు చేసి నిల్వలను అరికట్టాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి ప్రాజెక్టుల పేరుతో కాలం గడుపుతున్నాయని, ఈ నాటకాలు ఆపి రైతులను ఆదుకోవాలని కోరారు.పేరుకు మల్లంపల్లి మండల కేంద్రం అయినా ఇక్కడ అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, వ్యవసాయ, విద్య, వైద్య, రెవెన్యూ తదితర అన్ని కార్యాలయాలను వెంటనే మల్లంపల్లికి తరలించాలని కోరారు.మండల కేంద్రంలో రోడ్లపై గనుల లారీలను నిలపడం వల్ల రోడ్లు చెత్త కుప్పలా మారాయని, ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. మల్లంపల్లిలో దాదాపు 40 గనుల కార్యాలయాలు జాతీయ రహదారి పక్కన ఉండడం వల్ల ఇటీవల జరిగిన ప్రమాదంలో ఇద్దరు మరణించారని గుర్తుచేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో మల్లంపల్లి, ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు."ఈ రోజు కాకపోతే రేపైనా... మా డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాడతాం. అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని జి. చంద్రయ్య ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# "మిల్లర్లను ఆదుకోవాలి"

## ఎస్పీని కలిసి వినతి పత్రం ఇచ్చిన రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్



ములుగు, జూలై 14 : విజన్ ఆంధ్ర ప్రతినిధిధాన్యం నిల్వల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, తక్షణం పరిష్కారం చూపాలని రైస్ మిల్లర్ల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ జిల్లా పోలీసు అధికారి కే. కెన్ సుధీర్ రామ్నాథ్ ను బుధవారం కలిసి విన్నవించారు.సంఘం నాయకులతో కలిసి ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన బాదం ప్రవీణ్, మిల్లర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ 2025-2026 రబి సీజన్ లో ములుగు జిల్లాలోని మిల్లుల సామర్థ్యానికి మించి ధాన్యాన్ని బహిరంగ నిల్వ కేంద్రాల్లో నిల్వ చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలోనే బలవంతంగా ధాన్యాన్ని దించామని గుర్తుచేశారు.ప్రస్తుతం ప్రభుత్వం బియ్యం తీసుకోకపోవడంతో ఎఫ్.సి.ఐ గోదాములు లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. "కాలం గడిచే కొద్దీ ధాన్యం నాణ్యత తగ్గి, రంగు మారి, బరువు కూడా తగ్గుతుంది. దీంతో మేము భారీగా నష్టపోయే పరిస్థితి ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విధానాల వల్ల భవిష్యత్తులో మిల్లర్లు నష్టపోయి ప్రభుత్వానికి బాకీ పడితే, అలాంటి సమయంలో తమపై ఎటువంటి నేర చర్యలు తీసుకోవద్దని బాదం ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు.ఎస్పీ సానుకూలంగా స్పందించి మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఎలగందుల మోహన్, నిర్వాహక కార్యదర్శి కొమురవెల్లి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టిసీమ వివాదంలోకి రేవంత్

విజయవాడ : జూలై16 :తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నీటిని నిల్వ చేయకుండా కిందకు వదిలేస్తోందని, తద్వారా ఏపీలోని పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి గోదావరి జలాలు సమృద్ధిగా అందేలా చూస్తోందని ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన గురువు చంద్రబాబుకు మేలు చేసేందుకే తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారన్నది ఈ విమర్శల సారాంశం. ఈ నేపథ్యంలో ఈ వాదనలోని సాంకేతిక, భౌగోళిక అంశాలపై ఆసక్తి నెలకొంది.తెలంగాణలోని కన్నెపల్లి మేడిగడ్డ పంప్ హౌస్ నుంచి ఎత్తిపోసే నీరు కిందకు రాకపోవడం వల్లే ఏపీలోని పట్టిసీమకు నీరు అందుతుందనే వాదన ప్రాథమిక భౌగోళిక సూత్రాలకే విరుద్ధం. మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రాణహిత, గోదావరి నదులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద కలుస్తాయి. ఇక్కడే మేడిగడ్డ బ్యారేజీ ఉంది. మేడిగడ్డ దాటిన తర్వాత గోదావరి నది వందల కిలోమీటర్ల మేర ప్రవహించి, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల నుంచి వచ్చే ఇంద్రావతి, శబరి వంటి భారీ ఉపనదులను కలుపుకుంటుంది. ఈ ఉపనదులన్నీ కలిసిన తర్వాతే గోదావరి నది ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, ఆపై రాజమండ్రి ఎగువన ఉన్న పట్టిసీమ ప్రాంతానికి చేరుకుంటుంది.కాబట్టి మేడిగడ్డ వద్ద నీటిని ఆపినా, ఆపకపోయినా? వర్షాకాలంలో ఇంద్రావతి, శబరి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లలో కురిసే భారీ వర్షాల కారణంగా వచ్చే వరద నీరు సహజ గ్రావిటీ ద్వారా పట్టిసీమకు చేరుకుంటుంది. జూలై మొదటి వారంలో మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలకు ప్రాణహిత ద్వారా మేడిగడ్డకు సుమారు 1 లక్ష క్యూసెక్కుల వరద రాగా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల ప్రకారం ఆ నీటిని కిందకు వదిలారు. అదే సమయంలో ఏపీలోని పట్టిసీమ వద్ద గోదావరిలోకి వచ్చిన 56,000 క్యూసెక్కుల వరద జలాల నుంచే జూలై 8న ఏపీ ప్రభుత్వం కృష్ణా డెల్టాకు నీటిని లిఫ్ట్ చేయడం ప్రారంభించింది.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కారణాలతోనే మేడిగడ్డ వద్ద నీటిని నిల్వ చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. అయితే దీనికి అనేక సాంకేతిక కారణాలున్నాయి. అక్టోబర్ 2023లో మేడిగడ్డ బ్యారేజ్ 7వ బ్లాక్‌లోని కొన్ని పిల్లర్లు కుంగిపోయాయి. దీనిపై విచారణ జరిపిన ఔఆాం బ్యారేజీ పునాదుల కింద ఇసుక కొట్టుకుపోవడం, జియో-టెక్నికల్ సర్వేల్లో లోపాలు ఉన్నట్లు తేల్చింది. ప్రస్తుత స్థితిలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో పూర్తి స్థాయిలో అంటే 141 మీటర్ల మేర నీటిని నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, బ్యారేజీలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఔఆాం స్పష్టం చేసింది. ఈ మూడు బ్యారేజీల శాశ్వత పునరుద్ధరణ పనులు పూర్తి కావడానికి కనీసం 2 నుండి 3 ఏళ్ల సమయం పడుతుందని అంచనా. నదిలో ప్రవాహం లేని ఎండకాలంలో మాత్రమే కాంక్రీట్ పనులు చేయడం సాధ్యమవుతుంది. ప్రభుత్వం ప్రాజెక్టు భద్రతను దృష్టిలో ఉంచుకుని నిపుణుల కమిటీ సూచనల మేరకే గేట్లు ఎత్తి నీటిని కిందకు పంపుతోంది తప్ప, పట్టిసీమకు నీరివ్వాలనే ఉద్దేశంతో కాదు

# బ్యాంక్ ఆస్తివేలం వివాదం కేసు సుప్రీంలో బండ్ల గణేశ్ పిటిషన్

న్యూఢిల్లీ,జూలై15: ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ ఆస్తి వేలం వివాదం కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గణేశ్ తన ఆస్తి వేలం వ్యవహారంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న చర్యలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టు వెళ్లారు. హైదరాబాద్‌కు చెందిన మెస్సర్స్ శ్రీ పరమేశ్వర పౌల్ట్రీ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు యూనియన్ బ్యాంక్ అందించిన రుణాలకు గానూ, బండ్ల గణేశ్ ఆయన కుటుంబ సభ్యులు తమ సొంత ఆస్తులను పూచీకత్తుగా తాకట్టు పెట్టారు. కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ సమయంలో, బ్యాంక్ తనఖా పెట్టిన ఆస్తిని ఘాంఖీఈంఇఘావ చట్టం కింద వేలం వేసింది. ఈ వేలం ప్రక్రియను సవాలు చేస్తూ బండ్ల గణేశ్ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ ను ఆశ్రయించగా, అది ఆయనకు అనుకూలంగా తీర్పునిచ్చింది. వేలం ప్రక్రియ నిలవదని పేర్కొంటూ, ఆస్తిని తిరిగి యజమానులకు అప్పగించాలని, కొనుగోలుదారుకు సొమ్మును వడ్డీతో సహా వాపసు చేయాలని డీఆర్టీ ఆదేశించింది. అయితే, ఈ తీర్పును సవాలు చేస్తూ బ్యాంక్ తెలంగాణ హైకోర్టుకు వెళ్లింది. డీఆర్టీ ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేస్తూ బ్యాంక్ చర్యను సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ బండ్ల గణేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు వచ్చే సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# ఇసుక, కంకర (గ్రావెల్) అక్రమ తవ్వకాలు, రవాణా పై కఠిన చర్యలు

### అనుమతి పొందిన ప్రతి వాహనానికి విండ్‌స్క్రీన్‌పై పర్మిట్ తప్పనిసరి
### అక్రమాలకు పాల్పడితే రీచ్‌ల అనుమతులు రద్దు చేస్తాం
### జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
### రెవెన్యూ, మైనింగ్ శాఖలతో సమన్వయంతో సంయుక్త దాడులు
### :జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు

తిరుపతి, జూలై 15: జిల్లాలో ఇసుక, కంకర (గ్రావెల్) అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణా, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో ఇసుక, కంకర తవ్వకాల నియంత్రణ, అనుమతులు, రవాణా, పర్యవేక్షణ, అమలు చర్యలపై జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు సంయుక్తంగా సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేని ప్రాంతాల్లో ఇసుక, కంకర తవ్వకాలు, అక్రమ నిల్వలు, అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే తవ్వకాలు, రవాణా జరిగేలా క్షేత్రస్థాయిలో పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అనుమతులు పొందిన ఇసుక రీచ్‌లు, క్వారీల నుంచి ఖనిజాలను తరలించే ప్రతి వాహనానికి సంబంధిత అనుమతి పత్రాన్ని (పర్మిట్) విండ్ స్క్రీన్‌పై తప్పనిసరిగా ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల నమోదు సంఖ్యలతో కూడిన పూర్తి జాబితాను రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు అందజేయాలని సూచించారు. ప్రతి వాహనం ఆన్‌లైన్ బిల్లు, అనుమతి పత్రాలతోనే రవాణా చేయాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్, రవాణా శాఖలు పరస్పర సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అనుమతులు లేని వాహనాలు, అక్రమ తవ్వకాలపై తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పునరావృతం కాకుండా సమర్థవంతమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు ప్రాంతాలు, చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సంయుక్త టాస్క్‌ఫోర్స్‌గా పనిచేసి అందిన ప్రతి సమాచారంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు, కీలక రహదారుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతంతో పాటు ఇతర జలవనరుల వద్ద అనుమతించిన హద్దులను దాటి ఇసుక తవ్వకాలు జరగకుండా నీటిపారుదల, రెవెన్యూ శాఖలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన రీచ్‌లు, వాహనాలపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన రీచ్‌కు చెందిన వాహనం అక్రమ రవాణాలో పట్టుబడితే సంబంధిత రీచ్ అనుమతిని రద్దు చేయడంతో పాటు అవసరమైతే తాత్కాలికంగా సస్పెండ్ చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. స్థానిక ప్రజల గృహ నిర్మాణ అవసరాల కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు జరిగే చిన్నస్థాయి ఇసుక రవాణాకు ఇబ్బందులు కలిగించవద్దని, అయితే పెద్ద ఎత్తున అక్రమ నిల్వలు, డంపింగ్ చేసి టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారుజిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు మాట్లాడుతూ అక్రమ ఇసుక, కంకర రవాణా పై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. రెవెన్యూ, మైనింగ్ శాఖలతో సమన్వయం చేసుకుని సంయుక్త దాడులు నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా, తవ్వకాలలో పాల్గొనే వ్యక్తులు, వాహనాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిళ్లకు తావులేకుండా నిబంధనలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లాలో ఇసుక, కంకర అవసరాలు, ప్రభుత్వ అభివృద్ధి పనులకు సరఫరా, జాతీయ రహదారుల నిర్మాణ పనులకు అవసరమైన ఖనిజాల లభ్యత, అనుమతుల ప్రక్రియ, అక్రమ తవ్వకాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, శాఖల వారీగా బాధ్యతలు, నిరంతర పర్యవేక్షణ వ్యవస్థపై సవివరంగా చర్చించారు.

ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీవోలు రామ్మోహన్, భానుప్రకాశ్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, జిల్లా రవాణా అధికారి మురళీ మోహన్, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బాలాజీ నాయక్, ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్లు (తిరుపతి, చిత్తూరు నెల్లూరు, చెన్నై), నీటిపారుదల శాఖ ఎస్ఈ, ఈఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రవాణాకు అంతరాయం

## రొట్టెంత వాగు వంతెన చుట్టూ ప్రమాదకరం

### మూతపడే దిశగా ఛత్తీస్గఢ్ రహదారి
### కాంట్రాక్టర్ల దోపిడీకి సాక్ష్యంగా వంతెన పరిస్థితి
### పూసుగుప్ప వద్దిపేట రహదారి బందు కానుంది



చర్ల, జులై 15 (విజన్ ఆంధ్ర): ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, వంతెనల నిర్మాణాల్లో జరుగుతున్న నిర్లక్ష్యం గిరిజన ప్రజల కలను చెడగొడుతోంది,అట్టహాసంగా ప్రారంభించుకున్న రొట్టెంత వాగు వంతెన పరిసర ప్రాంతం నాలుగు నెలలు తిరగకముందే తీవ్రంగా దెబ్బతిని, క్షీణదశకు చేరుకుంది, పూసుకుప్ప - వద్దిపేట మధ్య నిర్మించిన ఈ వంతెన నాసిరకం పనులకు అద్దం పడుతోంది.ప్రమాదకరంగా మారిన ప్రయాణంఈ మార్గం ద్వారా నిత్యం ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి పలు బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి, అయితే నిర్మాణం జరిగిన స్వల్ప కాలంలోనే వంతెన చుట్టూ మార్గం దెబ్బతినడంతో, ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారింది, ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే కొద్ది రోజుల్లోనే రవాణా పూర్తిగా నిలిచిపోయి, ఈ మార్గం మూతపడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలం ముంచుకొస్తున్న ముప్పుప్రస్తుతం వర్షాకాలం ఆరంభం కావడంతో, గతంలో మాదిరిగానే మళ్లీ ఈ రహదారి బందయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి, నాసిరకం నిర్మాణంతో తయారైన ఈ రహదారి, భారీ వర్షాల ధాటికి కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉంది, రహదారి ఇప్పటికే క్షీణదశకు చేరుకోవడంతో, రానున్న రోజుల్లో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ఏజెన్సీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని స్థానికులు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి, వర్షాల తీవ్రత పెరగకముందే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు అధికారుల మౌనంపై ఆగ్రహంనిర్మాణ దశలోనే కాంట్రాక్టర్లు నాణ్యతను ఏమాత్రం పట్టించుకోకుండా, తమకు ఇష్టానుసారంగా పనులు ముగించారని గిరిజనులు ఆరోపిస్తున్నారు, ఏజెన్సీ ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలు కావడంతో, ఎవరూ అడగరులే అన్న ధీమాతో అధికారులు కూడా పర్యవేక్షణ గాలికొదిలేశారని స్థానికులు విమర్శిస్తున్నారు, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వంతెన పరిసర ప్రాంతం దెబ్బతినడానికి గల కారణాలను అన్వేషించాలని, నాసిరకం పనులకు బాధ్యులైన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికాలో టైమ్ సవరణ విధానానికి చెక్

### బిల్లును ఆమోదించిన ప్రతినిధుల సభ

వాషింగ్టన్,జూలై15 ఏటా రెండుసార్లు గడియారాల్లో సమయాన్ని మార్చే విధానానికి స్వస్తి పలికేందుకు అమెరికా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 'డేలైట్ సేవింగ్ టైమ్'ను ఏడాది పొడవునా శాశ్వతం చేయడం కోసం ప్రవేశపెట్టిన 'సన్గ÷న్ ప్రొటెక్షన్ యాక్ట్' బిల్లుకు అక్కడి ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. ప్రతినిధుల సభలో మంగళవారం జరిగిన ఓటింగ్‌లో 308-117 ఓట్ల భారీ మెజారిటీతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ప్రతినిధుల సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు అధ్యక్షుడు సంతకం చేస్తే అధికారిక చట్టంగా మారుతుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించారు. తాను అధికారంలోకి వస్తే ఈ గడియారాలు మార్చే విధానాన్ని ముగిస్తానని గతంలోనే ఆయన హామీ ఇచ్చారు. ఈ చట్టం వల్ల ప్రజలకు సాయంత్రం పూట ఎక్కువ సమయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ ఈ బిల్లుపై అతి త్వరలో సంతకం చేయనున్నారు. సూర్యుడు త్వరగా ఉదయించే వేసవి నెలల్లో.. ఉదయం 4 నుంచి 5 గంటలకే ఎండ వచ్చేస్తుంది. ఆ సమయంలో చాలామంది నిద్రపోతుంటారు. చాలా వరకు సమయం నిద్రలోనే వృథా అవుతుంది. గడియారాన్ని ఒక గంట ముందుకు జరపడం వల్ల.. సాయంత్రం పూట సహజమైన సూర్యకాంతిని ఎక్కువ సమయం ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, ఐరోపా దేశాలతో పాటు దాదాపు 70కి పైగా దేశాలు ఈ విధానాన్ని పాటిస్తున్నాయి. అమెరికన్లు వేసవి కాలంలో గడియారాలను ఒక గంట ముందుకు జరుపుతారు. దీన్నే 'స్ప్రింగ్ ఫార్వర్డ్' అంటారు. శీతాకాలంలో మళ్లీ ఒక గంట వెనక్కి జరుపుతారు. దీన్నే 'ఫాల్ బ్యాక్' అంటారు.

# సమర్థవంతంగా పోక్సో చట్టం అమలు

మొదటిపేజీ తరువాయి..

లేఖ రాశారు. బాధితులకు వేగవంతమైన న్యాయం అందించేందుకు పలు కీలక ప్రతిపాదనలను ఆయన లేఖలో పొందుపరిచారు. తెలంగాణలో జరిగిన షాబాద్ ఘటనను ఉదాహరణగా ప్రస్తావించిన పవన్, బెయిల్‌పై విడుదలైన నిందితుడు ఆరుగురిని హత్య చేసిన సంఘటన తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. పోక్సో కేసుల్లో నిందితుల బెయిల్‌ను మరింత కఠినంగా పరిశీలించాలని, బాధితులు మరియు వారి కుటుంబాలకు పటిష్టమైన భద్రత కల్పించాలని సూచించారు. పోక్సో కేసులను దర్యాప్తు చేసే అధికారులకు తప్పనిసరిగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆయన ప్రతిపాదించారు. బాలలతో సున్నితంగా వ్యవహరించడం, ఫోరెన్సిక్ ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, కేసుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అవసరమని పేర్కొన్నారు. బాధితుల వైద్య పరీక్షలను 24 గంటల్లో పూర్తి చేయాలని, ఘాంఈఇ కిట్ల వినియోగంతో పాటు ఆఔం, ఈఘాఒ నివేదికలను వేగంగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు పవన్.. ఘటన స్థలాన్ని ఫొటోలు, వీడియోలతో తప్పనిసరిగా నమోదు చేయాలని, పోక్సో కేసుల్లో దర్యాప్తు, ఛార్జిషీట్ గడువులోగా పూర్తి కావాలని పవన్ పేర్కొన్నారు. సాధారణ కేసులను 60 రోజుల్లో, క్లిష్టమైన కేసులను 90 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ కేసులను జిల్లా ఎస్పీలు, రేంజ్ ఐజీలు ప్రతి నెల సమీక్షించాలని సూచించారు. ప్రతి పోక్సో కేసులో బాధితుల రక్షణ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని, అవసరమైతే పోలీసు పహారా, ఎస్కార్ట్ సౌకర్యం కల్పించడంతో పాటు వన్‌స్టాప్ సెంటర్లతో అనుసంధానం చేయాలని పవన్ ప్రతిపాదించారు. బెదిరింపులకు పాల్పడే లేదా నేర చరిత్ర ఉన్న నిందితులపై రౌడీషీట్లు తెరవాలని సూచించారు. పోక్సో కేసుల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఘాక్షఖ) విడుదల చేయాలని, జిల్లా, రేంజ్, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పోలీసు, ప్రాసిక్యూషన్, మహిళా-శిశు సంక్షేమ శాఖల మధ్య సంయుక్త సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కూడా సూచించారు. పోక్సో కేసుల్లో ప్రాథమిక విచారణ పేరుతో ఆలస్యం చేయకుండా వెంటనే ఈఎఫ్ నమోదు చేయాలని, ఈఎఫ్ నమోదు ఆలస్యం చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ లేఖలో పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, కోచింగ్ సెంటర్లు, ప్రార్థనా మందిరాల్లో పిల్లలపై లైంగిక నేరాల నివారణకు తప్పనిసరి రిపోర్టింగ్ వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. పిల్లలపై లైంగిక నేరాలను సాధారణ పరిపాలనా అంశంగా కాకుండా అత్యంత ప్రాధాన్యంతో చూడాలని పవన్ స్పష్టం చేశారు. తాను సూచించిన చర్యల అమలుపై 30 రోజుల్లో కార్యాచరణ నివేదిక అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పోక్సో చట్టం సమర్థవంతమైన అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి వేగవంతమైన, ఖచ్చితమైన న్యాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

## టాలీవుడ్ స్టార్ శ్రీలీల చేతుల మీదుగా "ది సిగ్నేచర్ సిల్క్స్" షోరూమ్ ప్రారంభం

అత్యుత్తమ సిల్క్ చీరలు, డిజైనర్ ఎత్నిక్ వేర్, బ్రైడల్ కలెక్షన్స్, పండుగల ప్రత్యేక వస్త్రాలకు ప్రీమియం గమ్యస్థానంగా నిలిచే ది సిగ్నేచర్ సిల్క్స్ తన నూతన షోరూమ్‌ను కెపిహెచ్బి లో టాలీవుడ్ ప్రముఖ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా విచ్చేసి షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వినియోగదారులు, ఫ్యాషన్ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై సందడి చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రకాశ్ సింగ్ గెహ్లోట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నరేందర్ సింగ్ గెహ్లోట్ పాల్గొని అతిథులను ఆహ్వానించారు. సంప్రదాయ మరియు ఆధునిక శైలుల సమ్మేళనంతో అత్యుత్తమ నాణ్యత కలిగిన వస్త్రాలను వినియోగదారులకు ఒకే వేదికపై అందించాలనే తమ లక్ష్యాన్ని వారు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీలీల, ది సిగ్నేచర్ సిల్క్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, షోరూమ్‌లో అందుబాటులో ఉన్న అద్భుతమైన సిల్క్ చీరలు, బ్రైడల్ మరియు డిజైనర్ కలెక్షన్లను ప్రశంసించారు. హైదరాబాద్‌లో సిల్క్ చీరలు, వివాహ వేడుకల దుస్తులు మరియు పండుగల ప్రత్యేక వస్త్రాల కొనుగోలుకు ఈ షోరూమ్ ప్రముఖ గమ్యస్థానంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## గట్టుబూత్కూర్ లో మంచి నీటి బావి కొరకు భూమి విరాళం

చొప్పదండి జూలై 15,: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలో నూతన మంచినీళ్ల బావి కోసం భూమిని విరాళం చేసినట్లు సర్పంచ్ మల్కాపురం రాజేశ్వరి రాజేశం గౌడ్ బుధవారం తెలిపారు. గట్టు బూత్కూర్ గ్రామానికి చెందిన కంకణాల మల్లారెడ్డి బ/ వేమారెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి గార్లు గ్రామంలో మంచినీటి కొరత తీర్చేందుకు వారి యొక్క రెండు గుంటల నర భూమిని సర్పంచ్ మల్కాపురం రాజేశ్వరి-రాజేశం గౌడ్, ఉపసర్పంచ్ గుండ కనుకయ్య, వార్డు మెంబర్లు మరియు కుల పెద్దమనుషులు, గ్రామ ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీకి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దీని పనులు త్వరలో ప్రారంభించి ఊరిలో నీటి సమస్య కొరత లేకుండా చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు.

## సీఎం పర్యటన వేళ ఉద్రిక్తత..
### 98 జీవో నిర్వాసితుల ముందస్తు అరెస్ట్..!



చిన్నంబావి, జూలై 15:(విజన్ ఆంధ్ర) కొత్తకోటకు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఛలో కొత్తకోట'కు బయలుదేరిన వనపర్తి జిల్లా చిన్నంబావి మండల 98 జీవో శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులను పోలీసులు బుధవారం తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేశారు. బెక్కెం, చెల్లపాడు, పెద్దమారూర్, కొప్పునూరు గ్రామాలకు చెందిన పలువురు నిర్వాసిత బాధితులు, నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల ప్రతినిధులు మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం పోరాడుతున్న తమకు న్యాయం చేయకపోగా, కనీసం ముఖ్యమంత్రిని కలిసి గోడు వెళ్లబోసుకునే అవకాశాన్ని కూడా దూరం చేయడం అన్యాయమన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయలేరని, సీఎం మరియు స్థానిక మంత్రి గతంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను వెంటనే అమలు చేసి నిర్వాసిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల అరెస్టుల నేపథ్యంలో ఆయా గ్రామాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నదుల అనుసంధానంతోనే కరువు నివారణ

విజయవాడ,జూలై15 : నదుల అనుసంధానం పూర్తి చేస్తే.. రాష్ట్రానికి కరవు ఉండదని స్పష్టం ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారు.
పెన్నా-వంశధార నదుల అనుసంధానం చేయాలనేది లక్ష్యమని పేర్కొన్నారు. . వచ్చే మూడేళ్లలో రూ.35వేల కోట్లు ఖర్చు చేసి.. 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. గంగా-కావేరి నదుల అనుసంధానం చేయగలిగితే దేశానికి తిరుగుండదన్నారు. రెండేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.
ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని కృష్ణా- గోదావరి జలాల పవిత్ర సంగమం వద్ద జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో కృష్ణవేణి - గోదావరి నదుల సంగమ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాలకు పుష్పమాల, వస్త్రాలు, పసుపు- కుంకుమ సమర్పించారు.
కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి ఇచ్చారు. మార్చి 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు ఈనెలలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయ్యాయని, ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు జలహారతి ఇస్తామని ప్రకటించారు. సెప్టెంబరు 1న వెలిగొండ ఫేజ్-1 ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తామన్నారు. ఎక్కడ నాకు పేరొస్తుందోనని.. నాడు పట్టిసీమ నిర్మిస్తుంటే అందరూ నన్ను విమర్శించారు. పట్టిసీమ ఒట్టిసీమ అన్నారు. విమర్శలు పట్టించుకొని ఉంటే పదేళ్లలో కృష్ణాడెల్టా ఏమయ్యేదో. వారి విమర్శలు పట్టించకోకుండా రూ.1300 కోట్లు ఖర్చు పెట్టి పట్టిసీమ పూర్తిచేశా. గోదావరి నుంచి కృష్ణానదికి 450 టీఎంసీలు తీసుకొచ్చాం. పట్టిసీమ వల్ల కరవు సీమ.. హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. నీళ్లుంటే పరిశ్రమలు వస్తాయి, ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆపై ప్రముఖ ఇంజినీర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. శ్రీశైలం, నాగార్జునసాగర్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో కేఎల్ రావు కీలకపాత్ర పోషించారు. ఆయన విజయవాడలో జన్మించడం మన అదృష్టం. ముగ్గురు ప్రధానుల దగ్గర పనిచేసిన గొప్ప వ్యక్తి. నీళ్లు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా ఖ్యాతి గడించిందటే కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలే కారణం. శ్రీశైలం, నాగార్జునసాగర్ నిర్మించకుంటే ఏపీ ఇబ్బంది పడేది. ఏడాదిలో పట్టిసీమ పూర్తి చేసి కృష్ణాడెల్టాను కాపాడిన ఘనత తెలుగుదేశం పార్టీదని వివరించారు. 80 టీఎంసీలతో 13 లక్షల ఎకరాలు స్థిరీకరించాం. గోదావరి నుంచి ఏటా 2వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తాయి. ఏడాదిలో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి.. కియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేశాం. అమరావతిని నిర్మిస్తుంటే విమర్శిస్తున్నారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి కలిపితే అమరావతి. 99శాతానికి పైగా రైతులు అమరావతికి భూములు ఇచ్చారు. ఆగస్టు 15 నాటికి సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తవుతుంది. సీడ్ యాక్సిస్ రోడ్డులో ప్రయాణిస్తే.. అమరావతి విశిష్టత తెలుస్తుందని సీఎం అన్నారు. ఇంజినీర్‌గా కేఎల్ రావు స్ఫూర్తి ప్రతి గ్రామానికీ తీసుకెళ్లేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పట్టిసీమ నుంచి గోదావరి జలాలు కృష్ణమ్మ చెంతకు చేరి ఈ డెల్టాను సస్యశ్యామలం చేస్తున్నాయన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు కృష్ణా నది నుంచి నీటి ప్రవాహం తగ్గిందని తెలిపారు. రైతులు పండించిన పంటలు తుఫాన్ల బారిన పడి నష్టపోతున్న దుస్థితి నుంచి రక్షించాలనే పట్టిసీమ ప్రాజెక్టు చేపట్టామని సీఎం వెల్లడించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, హీరాకుడ్, కోసీ లాంటి ప్రధానమైన డ్యామ్‌ల నిర్మాణంలో కేఎల్ రావు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి తరఫున అంతర్జాతీయ జల నిపుణులుగా ఈజిప్ట్, సూడాన్ లాంటి దేశాల్లోనూ సేవలందించారన్నారు. విజయవాడలో పుట్టి ఎంపీగా ఎన్నికై ముగ్గురు ప్రధానుల వద్ద కేఎల్ రావు కేంద్రమంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. నీటి పారుదల రంగం, జల విద్యుత్ ఉత్పత్తి లాంటి అంశాలపై పనిచేసి దేశానికి సేవలందించారన్నారు. గోదావరి ప్రాంతంలో ధవళేశ్వరం, కృష్ణానదిపై కృష్ణాబ్యారేజీని సర్ ఆర్థర్ కాటన్ నిర్మాణం చేశారని.. ఇది ఏపీని దేశానికే అన్నపూర్ణగా మార్చిన నిర్ణయమని సీఎం చెప్పుకొచ్చారు. కేఎల్ రావు ఈ ప్రాజెక్టులను ఆధునీకరించి డెల్టాను సస్యశ్యామలం చేశారన్నారు. శివరామకృష్ణయ్య, కేఎల్ రావు తర్వాత ఆంధ్రప్రదేశ్ సాగునీటి రంగంపై ఆలోచించిన వ్యక్తి ఎన్టీఆర్ అని.. సాగునీటి రంగాన్ని తీర్చిదిద్దటంలో వీరంతా స్ఫూర్తి అంటూ వెల్లడించారు. వాగులు, వంకలు, నీటి ఊటలు కూడా ఇప్పుడు అడుగంటిపోయాయని, భూగర్భజలాలను పెంచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారిపోకుండా చర్యలు చేపట్టామని చంద్రబాబు తెలిపారు. గోదావరి-కావేరి అనుసంధానించాలని కేఎల్ రావు ప్రతిపాదించారని గుర్తుచేశారు. నదుల అనుసంధానం జరిగితే భారత్‌కు అద్భుతమైన అవకాశాలు వస్తాయన్నారు. గంగా-కావేరీ అనుసంధానం కోసం మాజీ ప్రధాని వాజ్‌పేయి హయాంలో ఓ టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేశారన్నారు. 2014లో విభజన తర్వాత బస్సులోనే బస చేసి కృష్ణా డెల్టాకు న్యాయం చేసేలా పట్టిసీమ ప్రారంభించామని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. 80 టీఎంసీల గోదావరి నీటిని తీసుకువచ్చి కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేశామన్నారు. నీల వర్ణంలోని కృష్ణా జలాలు, అరుణ వర్ణంలోని గోదావరి జలాలు కలిసి ఈ ప్రాంతంలో బంగారం పండించాయని ఆనందం వ్యక్తం చేశారు. గోదావరి నుంచి కనీసం సగటున ఏడాదికి 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోందన్నారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని... రాష్ట్రానికి జీవనాడిగా మారుస్తామని స్పష్టం చేశారు. పట్టిసీమ వట్టిసీమ అని అవహేళన చేశారని.. ప్రాజెక్టు దండగ అన్నారని... ఇప్పుడు ఆ నీరే డెల్టాను కాపాడుతోందని సీఎం తెలిపారు. ఆ నీరే రాకపోతే కృష్ణా డెల్టా పరిస్థితి ఏమిటన్నది అంతా ఆలోచించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ నిర్మిస్తే దండగన్నారని.. ధైర్యంగా ముందుకు వెళ్లబట్టే ఐటీకి కేంద్రంగా హైదరాబాద్ నిలబడిందని చెప్పుకొచ్చారు. ఇప్పుడు అమరావతిని కూడా అద్భుతమైన నగరంగా నిర్మిస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలోని కొందరు.. రైతుల్ని రెచ్చగొట్టి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారని సీఎం చంద్రబాబు ఆరోపణలు గుప్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.




# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

- జిల్లా విద్యాశాఖ సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి
- ఎస్సెస్సీ టాపర్లకు సన్మానం, నగదు ప్రోత్సాహకాలు అందజేత

నిజామాబాద్, జూలై 15 :(విజన్ ఆంధ్ర )ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ నాణ్యమైన విద్యను బోధించడం ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. జిల్లాలో ఉత్తీర్ణత మెరుగుపడిందని, ఇదే స్ఫూర్తితో కృషి చేస్తూ నాటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదయ్యేలా చొరవ చూపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్యాశాఖ పనితీరు పై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, గురుకులాల నిర్వహణ తీరుతెన్నులు, సాధించిన ఫలితాలు, మౌలిక సదుపాయాల స్థితిగతులు తదితర అంశాలపై సమీక్ష జరిపి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నారని అన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే విషయంలో ప్రభుత్వం ఎంతమాత్రం రాజీ పడబోదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఒక్కో విద్యా సంస్థకు 200 కోట్ల రూపాయల చొప్పున ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ ను ఏర్పాటు చేస్తోందని, ఇవి కాకుండా అన్ని రకాల అధునాతన సదుపాయాలతో ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు నిర్మిస్తోందని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా సాంకేతిక విద్యకు తోడ్పాటును అందిస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా తమ బాధ్యతను గుర్తెరిగి నాణ్యమైన విద్యను బోధిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా చూడాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాము కృషి చేస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత మాత్రం ఉపాధ్యాయులదేనని స్పష్టం చేశారు. పీఎంశ్రీ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వెనక్కి మళ్లిపోకుండా, ప్రతి పైసా వినియోగంలోకి వచ్చేలా నిర్దిష్ట గడువులోగా అదనపు తరగతి గదులు, ఇతర సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన పనులను పూర్తి చేయాలన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, విద్యా రంగంలో నిజామాబాద్ జిల్లా పనితీరు సంతృప్తికరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల ప్రవేశాల విషయంలో రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా ఐదవ స్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు లక్ష్యానికి అనుగుణంగా ప్రవేశాలు పూర్తి చేసి జిల్లాను ముందంజలో నిలుపుతామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత విద్యా సంవత్సరంలో 21శాతం మేర ఎక్కువ ప్రవేశాలు జరిగాయని, నెలాఖరు నాటికి మరో 7శాతం ప్రవేశాలు పెంపొందించేలా కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను మండల స్పెషల్ ఆఫీసర్లు, ఆర్.సీ.ఓలు, జిల్లా అధికారులు సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందేలా ప్రతి పాఠశాలలో ఆహార భద్రతా కమిటీలను ఏర్పాటు చేయించామని తెలిపారు. బాలికల విద్యాలయాల్లో విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. మెరుగైన విద్యా బోధన అందించడం వల్ల ఈసారి పదవ తరగతిలో కేజీబీవీ, జ్యోతిబాపులే, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనూ మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు.

ఈ సందర్భంగా ఎస్సెస్సీలో టాపర్లుగా నిలిచిన లహరిక, సౌజన్య, సంజన, లాస్య, అభిజ్ఞ తదితరులకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించగా, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తన తరఫున ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున నగదు పారితోషికం అందించి ప్రోత్సహించారు. ప్రభుత్వ బడులలో విద్యార్థుల ప్రవేశాలను పెంపొందించేందుకు కృషి చేసిన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులను సైతం సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, విద్యా శాఖ అధికారులు, ఆర్.సీ.ఓలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బొగ్గు రాజకీయం....!!

- బొగ్గు నలుపు... రాజకీయం తెలుపు
- కార్మికుడి బతుకే గందరగోళం
- అప్పుల ఊబిలో 'నల్ల బంగారం'
- సింగరేణిని నాశనం చేసింది ఎవరు?

**బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల, కవిత పార్టీ టీఆర్ఎస్ మధ్య నడుస్తున్న బొగ్గు రాజకీయంపై "విజన్ ఆంధ్ర ఫాక్ట్ స్టోరీ"**

బొగ్గుపై రాజకీయం




బొగ్గుపై రాజకీయం

హైదరాబాద్, జూలై 15 : తెలంగాణ గుండె చప్పుడు, లక్షలాది కుటుంబాల జీవన జ్యోతి సింగరేణి. గని లోపల నల్లటి బొగ్గును తవ్వి దేశానికి వెలుగులు పంచే కార్మికుడి రక్తం స్వేదమై చిందితే... గని పైన మాత్రం ఆ నల్లటి బంగారం చుట్టూ తెల్లటి అంగీలు వేసుకున్న రాజకీయ నాయకులు ఓట్ల వేట సాగిస్తున్నారు.

ఇప్పుడు సింగరేణి ప్రాంతంలో ఎటు చూసినా సభలు, యాత్రలు, సవాల్-ప్రతిసవాళ్లు, ల్యాప్‌టాప్‌ల ముందు, పెద్ద పెద్ద డిజిటల్ మానిటర్లలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల హోరు నడుస్తోంది. కానీ, ఆ రొదలో బొగ్గు బావుల లోపల వినిపించే కార్మికుడి ఆవేదన మాత్రం ఎవరికీ వినిపించడం లేదు.

ఎవరికి వారే యాత్రలు... పవర్ పాయింట్ షైట్లు

రాజకీయ పక్షాల తీరు చూస్తుంటే సింగరేణి కార్మికులపై ఒక్కసారిగా ప్రేమ ముంచెత్తినట్టు అనిపిస్తోంది.

కాంగ్రెస్: అధికారంలో ఉంటూ క్షేత్రస్థాయిలో సభలు పెడుతూ, గత పదేళ్లలో సంస్థను అప్పుల పాలు చేశారంటూ లెక్కలు చూపిస్తోంది.

బీఆర్ఎస్ (మాజీ టీఆర్ఎస్) : తాము అధికారంలో ఉన్నప్పుడు కార్మికులకు ఇచ్చిన లాభాల వాటాలు, వారసత్వ ఉద్యోగాల రికార్డులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా స్క్రీన్లపై చూపిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని చూస్తోందని ఆరోపిస్తోంది.

బిజెపి : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలం ప్రక్రియను సమర్థిస్తూ, రాష్ట్రంలో ఉనికి కోసం యాత్రలు చేస్తూ ఇరు పక్షాలపై విమర్శలు గుప్పిస్తోంది.

గని కార్మికుడు అలిసిపోయి ఇంటికొచ్చి టీవీ ఆన్ చేస్తే... అందరివీ "కార్మిక పక్షపాత" మాటలే. కానీ తీరా చూస్తే, ఎన్నికల సీజన్ రాగానే పెరిగే ఈ ప్రేమ, ఓట్ల లెక్కింపు ముగియగానే మంచులా కరిగిపోతుందని కార్మికుడికి బాగా తెలుసు.

సంస్థను అసలు నాశనం చేసింది ఎవరు?

నిజం మాట్లాడుకుంటే... ఏ ఒక్క పార్టీ కూడా ఈ పాపంలో చేతులు కడుక్కోలేదు. ప్రతి ఒక్కరూ సింగరేణిని తమకు కావలసినప్పుడు "రాజకీయ ఏటీఎం" లాగా, వాడుకోవడానికి ఒక వేదికలాగా వాడుకున్నారనేది చేదు నిజం.

అడ్డగోలు నియామకాలు, మేనేజ్‌మెంట్ వైఫల్యాలు

గత కొన్ని దశాబ్దాలుగా సంస్థపై పాలకుల రాజకీయ ఒత్తిళ్లు, అవసరం లేని చోట ఖర్చులు, మేనేజ్‌మెంట్‌లో రాజకీయ జోక్యం సంస్థ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశాయి.

అప్పుల ఊబి

లాభాల్లో నడవాల్సిన సంస్థ, విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు సకాలంలో రాక, ప్రభుత్వ గ్యారంటీల పేరిట చేసిన అప్పులతో సతమతమవుతోంది.

కేంద్ర విధానాలు

బొగ్గు గనుల వాణిజ్య వేలం విధానం వల్ల స్థానిక గనులపై సింగరేణికి ఉండే పట్టు సడలిపోతోంది.

కార్మికుడి కోసం నిజంగా ఆలోచిస్తున్నది ఎవరు?

కారుచీకటి గనిలో, భూమికి మైళ్ల లోపల, ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని, ఉపిరితిత్తుల్లో బొగ్గు ధూళిని నింపుకుంటూ శ్రమిస్తున్న కార్మికుడే సింగరేణిని బతికిస్తున్నాడు. ఏసీ రూముల్లో కూర్చుని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చే నేతలకు... 50 డిగ్రీల సెల్సియస్ వేడిలో గని లోపల చెమటలు కక్కుతూ పనిచేసే కార్మికుడి కష్టం ఎప్పటికీ అర్థం కాదు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్పుకునే యూనియన్లు సైతం, రాజకీయ జెండాల కింద నలిగిపోతున్నాయి తప్ప, కార్మికుడి నిజమైన భవిష్యత్తుకు భరోసా ఇవ్వలేకపోతున్నాయి.

సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమేనా?

ప్రస్తుతానికి సింగరేణి మనుగడకు తక్షణ ప్రమాదం లేకపోయినా... భవిష్యత్తు మాత్రం ఖచ్చితంగా సవాలుతో కూడుకున్నదే.

ఓపెన్ కాస్ట్ గనుల వివాదం

భూగర్భ గనులు తగ్గిపోయి, ఓపెన్ కాస్ట్ (భూ ఉపరితల) గనులు పెరగడం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కూడా తగ్గిపోతున్నాయి.

ప్రైవేటీకరణ నీడ

కేంద్ర ప్రభుత్వ గనుల వేలం విధానం వల్ల భవిష్యత్తులో ప్రైవేట్ సంస్థల పోటీని తట్టుకోవడం సింగరేణికి కష్టంగా మారవచ్చు. పునరుత్పాదక ఇంధనాల జోరు సోలార్, విండ్ పవర్ వంటి గ్రీన్ ఎనర్జీ వైపు ప్రపంచం అడుగులు వేస్తుండటంతో, రాబోయే కొన్ని దశాబ్దాల్లో బొగ్గు ఆధారిత విద్యుత్‌కు డిమాండ్ తగ్గుతుంది.

మాటలు చాలు... బతుకుపై భరోసా ఇవ్వండి!

సింగరేణి అనేది కేవలం ఒక కంపెనీ కాదు; అది తెలంగాణ సంస్కృతిలో భాగం, లక్షలాది మంది ఆత్మగౌరవం. రాజకీయ నాయకులకు ఇది కేవలం "పవర్ పాయింట్ ప్రజెంటేషన్" కావచ్చు... కానీ కార్మికుడికి ఇది తాత ముత్తాతల నుంచి వస్తున్న "ప్రాణప్రదం". ఇకనైనా పొలిటికల్ డ్రామాలు పక్కనపెట్టి, సంస్థను అప్పుల ఊబి నుంచి ఎలా గట్టెక్కించాలి, కొత్త గనులను ఎలా దక్కించుకోవాలి, కార్మికుల కుటుంబాలకు ఎలా భద్రత కల్పించాలి అనే దానిపై నిజాయితీగా ఆలోచించకపోతే... చరిత్ర ఈ రాజకీయ నాయకులను ఎప్పటికీ క్షమించదు.

**బొగ్గు గని కార్మికుడి కళ్లల్లో ఆనందం చూడటమే నిజమైన రాజకీయం... అంతవరకు మిగిలినవన్నీ కేవలం ఓట్ల కోసమే!**

- గద్దం సంతోష్ రాజ్
స్పెషల్ కరస్పాండెంట్ (విజన్ ఆంధ్ర)

## సంస్థను నాశనం చేసింది ఎవరు? మనుగడ ప్రశ్నార్థకమేనా?




సంస్థను నాశనం చేసింది ఎవరు? మనుగడ ప్రశ్నార్థకమేనా?

## కార్మికుడి కోసం నిజంగా ఆలోచిస్తున్నది ఎవరు?




కార్మికుడి కోసం నిజంగా ఆలోచిస్తున్నది ఎవరు?

# కిషన్ రెడ్డి 'భరోసా యాత్ర'పై కోరుకంటి ఫైర్!!

- కార్మికులకు మిగిలింది నిరాశే
- సొంత పార్టీ శ్రేణులకే భరోసా.. కార్మికులకు శఠగోపం
- 12వ వేజ్ బోర్డు, మెడికల్ బోర్డులపై ఊసేది?
- కేవలం రాజకీయాల కోసమే భరోసా యాత్ర




పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 15 (విజన్ ఆంధ్ర): గోదావరిఖని చౌరస్తాలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డితో కలిసి పాల్గొని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిషన్ రెడ్డి చేపట్టిన భరోసా యాత్ర ద్వారా కార్మికుల ఎదుర్కొంటున్న అనేక తీవ్రమైన సమస్యలు పరిష్కారం అవుతాయని సింగరేణి యాజమాన్యం, కార్మికవర్గం ఎంతో ఆశగా ఎదురుచూసినదని స్పష్టం చేశారు. కానీ, కార్మికుల ఆశలపై కేంద్ర మంత్రి నీళ్లు చల్లారని, ఆయన యాత్రతో కార్మికవర్గానికి తీవ్ర నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన అత్యంత కీలకమైన 12వ వేజ్ బోర్డు అమలుపై కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిలిచిపోయిన మెడికల్ బోర్డు పునరుద్ధరణపై కానీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. అలాగే, కార్మికుల పారితోషికాలు, పేర్క్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ రద్దుపై కేంద్ర మంత్రి ఏవైనా సానుకూల ప్రకటనలు చేస్తారని లేదా యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తారని కార్మికులు వేయికళ్లతో ఎదురుచూశారన్నారు. అయితే, కార్మికుల ప్రయోజనాల గురించి మాట్లాడకుండా, కార్మికవర్గంలో ఎలాంటి భరోసా కల్పించకుండా ఈ యాత్ర ముగిసిందని విమర్శించారు. కిషన్ రెడ్డి భరోసా యాత్ర కార్మికులకు ఎలాంటి మేలు చేయకపోగా, కేవలం వారి సొంత పార్టీ శ్రేణులకు, నాయకులకు మాత్రమే భరోసా కల్పించుకోవడానికి పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. కార్మికుల సమస్యలను గాలికొదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం యాత్రలు చేయడం సరికాదని హితవు పలికారు. సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, కేంద్రం తక్షణమే కార్మికుల డిమాండ్లపై స్పందించి 12వ వేజ్ బోర్డు, మెడికల్ బోర్డు మరియు ఇన్కమ్ టాక్స్ రద్దుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.

# సివిల్స్ పరీక్షలు రాసేందుకు ఉచిత శిక్షణ

- బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు



గద్వాల జూలై 15 (విజన్ ఆంధ్ర బ్యూరో) : బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ లో సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష- 2027 రాసేందుకు అర్హులైన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు గద్వాల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 35 సంవత్సరాలలోపు ఉన్న అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆగస్టు16న నిర్వహించే రాత పరీక్ష ద్వారా ఎంపికైన150 మంది అభ్యర్థులకు ఆగస్టు 24 నుంచి హైదరాబాదులో 10 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 17 నుంచి ఆగస్టు 7వ తేదీలోగా ఎస్‌సీ/ఎస్‌టీ/బీసీ వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు భోజన వసతికై నెలకు రూ.5000 స్టయిఫండ్ చెల్లిస్తారని, స్టడీ మెటీరియల్ కు రూ. 5000 ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంత వాసులకు రూ.2.00 లక్షల లోపు మాత్రమే ఉండాలన్నారు. అర్హులైన వారిలో నుంచి 75 శాతం సీట్లు బీసీలకు, మిగిలిన 25 శాతం సీట్లు ఇతరులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల నిరుద్యోగులు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 08546-293022, 9985434941 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# గోడల మధ్య బందీగా చిన్నారుల పార్కు..!

- లక్షల ప్రజాధనంతో జైలు తరహా నిర్మాణమా..?
- కమలా నగర్ పార్క్‌లో ఎత్తైన ప్రహరీ గోడలపై స్థానికుల ఆగ్రహం..!
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..!







కాప్రా/ జూలై 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) :చిన్నారులు ఆడుకోవడానికి, వృద్ధులు ఆహ్లాదకరంగా గడపడానికి ఉద్దేశించిన పార్కును ఎత్తైన ప్రహరీ గోడలతో చుట్టుముట్టి జైలు తరహాలో మార్చేశారంటూ కమలా నగర్ కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కమలా నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్కులో చేపట్టిన ప్రహరీ గోడ ఎత్తు పెంపు పనులు తీవ్ర విమర్శలకు దారితీశాయి. స్థానికుల కథనం ప్రకారం, లక్షల రూపాయల ప్రజాధనాన్ని సరైన ప్రణాళిక లేకుండా ఖర్చు చేసి, పిల్లలు స్వేచ్ఛగా ఆడుకునే వాతావరణాన్ని పూర్తిగా దెబ్బతీశారని ఆరోపిస్తున్నారు. ఆటపరికరాలు, వ్యాయామ పరికరాలు, నడక మార్గం, తాగునీరు, కూర్చునే బెంచీలు వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనకంటే, అవసరానికి మించి ఎత్తైన ప్రహరీ గోడల నిర్మాణానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారని మండిపడుతున్నారు. ఇప్పటికే కాలనీలోని పార్కులు గతంలో వివాదాలకు కేంద్రబిందువైంది. ఓపార్కు స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టే ప్రయత్నాన్ని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హైడ్రాకు ఫిర్యాదు చేయగా, ఆ నిర్మాణాన్ని తొలగించారు. అయితే ఇప్పుడు మరో పార్కులో ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఎత్తైన గోడలు నిర్మించడం మరో వివాదానికి తెరలేపిందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రహరీ గోడ ఎత్తు పెంచడంతో పార్కులో ఆహ్లాదకర వాతావరణం కనుమరుగై, పిల్లలు ఆడుకునే అవకాశం కుదించుకుపోయిందని, గతంలో గోడ చిన్నగా ఉండడంతో పార్కు లో ఉన్నవాళ్లకు కనపడేవారని, ఇప్పుడు అవకాశం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమిటీ సభ్యులు పార్కు తమ స్వంత ఆస్తిగా వ్యవహరిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. "పార్క్ అంటే పిల్లలు నవ్వులు చిందించే ప్రదేశం కావాలి... కానీ ఇప్పుడు గోడల మధ్య బందీగా మారిపోయింది. బయట నుంచి చూస్తే ఇది పార్కా లేక జైలా అన్న సందేహం కలుగుతోంది" అంటూ పలువురు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ధనాన్ని వినియోగించే ముందు స్థల పరిస్థితులు, భవిష్యత్ అవసరాలు, ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకున్న నిర్ణయాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముందస్తు ప్రణాళిక లేకుండా తీసుకున్న నిర్ణయాలతో చిన్నారుల హక్కులే హరించబడుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను పార్కులకు ఆకర్షించేలా అభివృద్ధి చేయాల్సింది పోయి, వారిని దూరం చేసే విధంగా పనులు చేపట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాధనం ఖర్చు చేసే ప్రతి పనిపై పారదర్శకత ఉండాలని, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల నిధులు వృథా అయ్యాయని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జోనల్ కమిషనర్ తక్షణమే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, ప్రణాళికా లోపాలకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పార్కును చిన్నారులకు అనుకూలంగా పునర్నిర్మించాలని కమలా నగర్ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల అవసరాలకంటే కాంట్రాక్టులకే ప్రాధాన్యం ఇచ్చే ధోరణి కొనసాగితే ఇలాంటి పనులపై ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై15,(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన, పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి విద్యార్థుల విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటగది, కంప్యూటర్, సైన్స్ ల్యాబ్ లను సందర్శించి విద్యార్థులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న ఇంకుడు గుంత పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలాన్ని చదును చేసి విద్యార్థులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక మౌలిక వసతులు కల్పిస్తుందని తెలిపారు. పాఠశాలలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, తరచుగా పాఠశాలకు గైర్హాజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆసక్తి కలిగేలా విద్యాబోధన చేయాలని, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల రీసర్వేకు లైసెన్స్ సర్వేయర్లు సహకరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్**



గద్వాల జూలై 15 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రభుత్వం గ్రామాల రీసర్వేకు జిల్లాలో మొదటి దశలో 70 గ్రామాలను ఎంపిక చేసిందని, లైసెన్స్ సర్వేయర్లు సహకరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రీసర్వేకు సంబంధించి జిల్లాలోని లైసెన్స్ సర్వేయర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల రీసర్వేకు నిర్ణయించినందున లైసెన్స్ పొందిన సర్వేయర్లకు పారితోషికం చెల్లించి సర్వే పనులు చేయించుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే పారితోషికం సరిపోదనే విమర్శలు చేయకుండా భవిష్యత్తులో లైసెన్స్ సర్వేయర్లకు మంచి అవకాశాలు వస్తాయనే ఆశావహ దృక్పథంతో ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు లైసెన్స్ సర్వేయర్లు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు సర్వేకు సంబంధించి శిక్షణ ఇచ్చి అర్హులైన వారందరికీ లైసెన్స్ సర్వేయర్లుగా గుర్తింపు ఇచ్చినప్పటికీ తమకు స్థిరమైన ఉపాధి, ఆదాయ అవకాశాలు ఇవ్వనందున ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. గ్రామాల రీసర్వేకు తమ సేవలందించాలంటే ప్రభుత్వం పారితోషికం పెంచాలని, టిఎ, డిఎ, తదితర అలవెన్స్ లు కల్పించాలన్నారు. లేదంటే ప్రతినెల కనీస వేతనంగా తమకు రూ.30000 చొప్పున చెల్లించాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్ల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో సర్వే ఏడి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల ద్వారానే గ్రామాల అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ కె.హరిత..**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15,(విజన్ ఆంధ్ర ) : గ్రామపంచాయతీల ద్వారానే గ్రామాల అభివృద్ధి సంపూర్ణంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పంచాయతీ రికార్డులు, వివిధ ప్రభుత్వ పద్దుల కింద గ్రామపంచాయతీకి వచ్చిన నిధుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి గ్రామపంచాయితీల ద్వారానే జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, గ్రామాలలో ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతినిత్యం ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, ప్రయోజనకరమైన చెత్తను వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు. గ్రామాలలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, పగటిపూట విద్యుత్ దీపాలు వెలుగకుండా నియంత్రికలను బిగించి విద్యుత్ ఆదా చేయాలని, గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఇంటి పనులు 100 శాతం వసూలు చేయాలని, పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి లావాదేవీని పారదర్శకంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల పనులు వేగవంతం అయ్యేలా పాలకవర్గం సమన్వయంతో దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఒక రైతు విద్యుత్ సరఫరా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు రైల్వేను సాధించే వరకు పోరాటం కొనసాగాలి

**- డాక్టర్ రామ్మూర్తి యాదవ్**

సూర్యాపేట జూలై 15:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట ఎంతో కీలకమైన నగరం అయినప్పటికిని రైల్వే లైన్ లేకపోవడం ఎంతో విచారకరమని రైల్వే సాధించేందుకు తప్పనిసరిగా నిరంతర పోరాటం అవసరమని ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట చుట్టూ అనేక రైల్వే లైన్ ఉన్నాయని అటు ఖమ్మం నుండి కానీ నల్లగొండ నుండి గాని మిర్యాలగూడ నుండి గాని చిట్యాల నుండి గాని లేదా జనగామ నుండి గాని రైల్వే లైన్ తీయాలని ఎంతో కాలంగా సూర్యాపేట ప్రజలు అడుగుతూ వచ్చారని కానీ ఎవరూ పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నేపథ్యంలోనే ఉద్యమాల అవసరాలు ఏర్పడతాయని ఈ ఉద్యమం ఎప్పటికప్పుడు అనేక కార్యక్రమాలు తీసుకొని ఈ కార్యాలయం ద్వారా ప్రజలను చైతన్యపరిచి బలమైన ఉద్యమాలు నిర్మించి సూర్యాపేట రైల్వే సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు రాజకీయాలకు అతీతంగా సూర్యాపేటకు రైలు సాధించేందుకు సహకరించాలని కోరారు. సూర్యాపేట రైలు సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సూర్యాపేట ప్రాధాన్యతను వివరించి రైల్వే లైన్ కోసం అడగాలని ఆయన కోరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన రైల్వే సాధన సమితి అధ్యక్షులు దేగల జనార్దన్ మాట్లాడుతూ రైల్వే సాధన కోసం రాజకీయ పార్టీల సంఘీభావం కోరుతూ మొత్తం పౌర సమాజాన్ని మేల్కొల్పాలని తాము భావిస్తున్నట్టుగా



ప్రకటించారు. రైల్వే ఉద్యమాలను రాజకీయాలకతీతంగా నిర్వహిస్తూ రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతూనే పౌర సమాజం ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. రైలు కోసం జరుగుతున్న పోరాటంలో పెత్తనం కోసం పాకులాడ టం మంచిది కాదని ఐక్య ఉద్యమాలకు సహకరించాలని ప్రజలను సమీకరించే పెద్ద పనిలో అందరం కార్యకర్తల మేనని ఆయన అన్నారు ఉద్యమ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రజా వైద్యులు రైల్వే సాధన సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ కే రంగారెడ్డి, రైల్వే సాధన సమితి సలహాదారులు లింగంపల్లి భద్రయ్య, ప్రముఖ సామాజిక ఉద్యమకారులు చింతలపాటి చిన్న శ్రీరాములు, నీలా శ్రీనివాస్, ఎల్ఐసి జిల్లా నాయకులు గడ్డం వెంకన్న, సిపిఐ ఎంఎల్ నాయకులు కారింగుల వెంకన్న, వెంకట్ యాదవ్, టిఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, రైల్వే సాధన కోసం కృషి చేసిన ఆమనగంటి సైదులు మాట్లాడారు.బుద్ధ సత్యనారాయణ, ఎర్ర అఖిల్, మన్నెం యాదగిరి, నల్లపాటి అప్పారావు,బయ్యా మల్లికార్జున్, కోడి వెంకటయ్య, పోతురాజు నరసయ్య, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను నేరుగా విన్న ఎస్పీ

**- త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**




నారాయణపేట జూలై 15 (విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మొత్తం 25 ఫోన్ కాల్స్ అందినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు, ఫిర్యాదుదారులు నేరుగా జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి తమ సమస్యలను వివరించారు. ప్రజలు ప్రధానంగా గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టడం, బెల్ట్ షాపులను మూసివేయడం, భూ తగాదాలు, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ మద్యం విక్రయాలు, పాన్ షాపుల్లో గుట్కాల విక్రయాలు, రాత్రి వేళల్లో మద్యం సేవించి గొడవలు చేయడం, ఎస్ఐ ఫిర్యాదు స్వీకరించలేదనే ఆరోపణలు, కానిస్టేబుల్ భూ వివాదాల్లో జోక్యం చేసుకోవడం, పెండింగ్ దొంగతనాల కేసుల దర్యాప్తు, ఓపెన్ డ్రింకింగ్, రాత్రి పెట్రోలింగ్ పెంచడం, చీటింగ్ కేసులు వంటి అంశాలపై ఫిర్యాదులు చేశారు. అలాగే మరికల్ మండలం తిలేరు గేట్ వద్ద ప్రజల భద్రత కోసం బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, రేడియం స్టిక్కర్లు అమర్చాలని విజ్ఞప్తి చేశారు. నారాయణపేట పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్, యాద్గిరి రోడ్, సరాఫ్ బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉట్కూర్ లో కొంతమంది రౌడీ షీటర్లు, కమ్యూనల్ షీటర్ల జాబితాలో ప్రమేయం లేని అమాయకుల పేర్లు ఉన్నాయనే ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఎస్పీ, సమగ్ర విచారణ నిర్వహించి అర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మక్తల్‌లో కారు మిస్సింగ్ కేసు, వెండి ఆభరణాల చోరీ కేసు, మద్దూరులో బెల్ట్ షాపులు, ఓపెన్ డ్రింకింగ్, గొర్రెల చోరీ కేసులు, భూ వివాదాలకు సంబంధించిన పలు ఫిర్యాదులు కూడా అందాయి. ఈ సందర్భంగా ఒక వ్యక్తి ఫోన్ ద్వారా స్పందిస్తూ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైందని, ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాలను నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కు జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వయంగా నమోదు చేసి సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే పంపించామని తెలిపారు. ప్రతి సమస్యను నిష్పక్షపాతంగా విచారించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఇలాంటి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాలను తరచుగా నిర్వహించి ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# భూ రీ-సర్వేలో పారదర్శకత పాటించాలి..

**-విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యాలు అందాలి**

**-కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై-15(విజన్ ఆంధ్ర) : జిల్లాలో చేపట్టిన భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లను ఆకస్మికంగా తనిఖీ చేసి బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలును సమీక్షించారు. భూ రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. నిట్టూరు ప్రభుత్వ పాఠశాలల తనిఖీ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని



సూచించారు. అన్ని సబ్జెక్టులపై విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పిస్తూ విద్యా ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యమైనదిగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రీ-ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లలో నిరంతరం నీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో ఏడీ సర్వే సోమేశ్వర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ రమణమూర్తి పై దాడి హేయమైన చర్య..!

**- ఆర్ఎస్డిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లెటూరు ప్రసాద్**



దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్ : బి ఆర్ కె న్యూస్ టీవీ లైవ్ డిబేట్‌లో మంగళ వారం జై భారత్ మూవ్‌మెంట్ నాయకుడు, విద్యావేత్త, విజయ విహారం పత్రిక సంపాదకులు రమణమూర్తి పై సహ-ప్యానలిస్ట్ ధర్మవీర్ కశ్యప్ రెడ్డి చేసిన భౌతిక దాడి అత్యంత హేయమైనదని న్యాయవాది, ఆర్ ఎస్ డి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లెటూరు ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ... భావప్రకటన స్వేచ్ఛను హింసతో, మతోన్మాదంతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు.చర్చల్లో వాదనను వాదనతో ఎదుర్కోవాలి తప్ప, ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడటం సహించరానిదన్నారు . రమణమూర్తి పై దాడికి తెగబడిన ఆ మతోన్మాదిపై చట్టప్రకారం తక్షణమే కఠినమైన క్రిమినల్ చర్యలు చేపట్టాలని, అతడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవడానికి, దేశ మానవత వాదులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఇలాంటి అరాచక శక్తులకు బుద్ధి చెప్పడానికి మనమంతా ఏకం కావాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# స్త్రీ నిధి రుణాల రికవరీలో పురోగతి సాధించాలి ...

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15,(విజన్ అంధ్ర) : స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూత అందించడంలో భాగంగా స్త్రీ నిధి ద్వారా అందించిన రుణాల రికవరీలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి సెర్ఫ్ డి పి ఎం లు, ఎ పి ఎం లు, సి సి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించిన స్త్రీ నిధి రుణాలను రికవరీ చేయడంలో అధికారులు పురోగతి సాధించాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో స్వయం సహాయక సంఘాలలో లక్ష మందికి పైగా మహిళ సభ్యులు ఉన్నారని, ఇంకా 15 వేలమంది నూతన సభ్యులను సంఘాలలో చేర్పించి సంఘాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి చేపల పెంపకం, సమీకృత ఫార్మింగ్ ద్వారా కోళ్ల పెంపకం, గొర్ల పెంపకం, పాడి గేదెల నిర్వహణ ద్వారా మరింత ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామానికి గ్రామ సమాఖ్య భవనాలు, మండలానికి ఒకటి చొప్పున గోదాం లను మంజూరు చేయడం జరిగిందని, సంబంధిత పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేసే విధంగా ఎపిఎం లు, సిసి లు ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని, పింఛన్ల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఎ పి ఎం లు, సి సి లకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి హత్యకు ప్రతీకారం.. ఐదుగురు నిందితుల అరెస్ట్

**- హత్య కేసును వేగంగా ఛేదించిన గద్వాల పోలీసులు**

**- డీఎస్పీ వై. మొగులయ్య**




గద్వాల జూలై 15( విజన్ ఆంధ్ర బ్యూరో) : పాత కక్షలను మనసులో పెట్టుకొని ఈనెల 10వ తేదీన గద్వాల మండలం శెట్టి ఆత్మకూర్ గ్రామ శివారులోని పొలాల్లో గుంటిపల్లి రాజు ఏ డోజర్ రాజు (42) అనే వ్యక్తిని కర్రలతో కొట్టి దారుణంగా హత్య చేసిన కేసులో ఐదుగురిని గద్వాల్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం గద్వాల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వై. మొగులయ్య కేసు వివరాలను వెల్లడించారు. శెట్టి ఆత్మకూర్ గ్రామానికి చెందిన గుంటిపల్లి రాజు ఈనెల 10న సాయంత్రం గ్రామానికి చెందిన కృష్ణయ్య గౌడ్ పొలం వద్ద బోరు వేస్తుండగా చూడటానికి వెళ్ళాడు. ఆ సమయంలో పాత కక్షలను మనసులో ఉంచుకున్న ప్రత్యర్థులు కర్రలతో అతనిపై విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్ర రక్తగాయాలైన రాజును గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి సోదరుడు గుంటిపల్లి రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గద్వాల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

***తండ్రి హత్యకు ప్రతీకారంగానే..***

పోలీసుల విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. మృతుడు గుంటిపల్లి రాజుకు, అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు భార్య సైదమ్మతో గతంలో అక్రమ సంబంధం ఉండేది. ఈ విషయమై 2017లో జరిగిన గొడవలో రాజు చేతిలో ఆంజనేయులు హత్యకు గురయ్యాడు. ఆ కేసులో రాజుకు కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించగా, అతడు హైకోర్టు నుండి బెయిల్ తెచ్చుకుని బయట తిరుగుతున్నాడు. తమ తండ్రిని చంపిన రాజుపై కక్ష పెంచుకున్న ఆంజనేయులు కుమారులు దొబ్బలి విజయ్ కుమార్, బాల నేరస్థుడు మరియు బంధువులు దొబ్బలి లోకేష్, గోవర్ధన్, దొబ్బలి శ్రీరాములు కలిసి ఈనెల 10న ఒంటరిగా దొరికిన రాజును కర్రలతో కొట్టి హతమార్చారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులను బుధవారం గద్వాల పట్టణంలోని కోట ప్రాంగణంలో అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు (హోండా యూనికార్న్, స్ప్లెండర్ ప్లస్), ఒక వీవో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసును అత్యంత వేగంగా ఛేదించిన సీఐ టంగుటూరి శ్రీను, రూరల్ ఎస్సై సిహెచ్. శ్రీకాంత్, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సీఐ టంగుటూరి శ్రీను, రూరల్ ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షల ఎల్ఓసి. అందజేసిన ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్



వడ్డేపల్లి జూలై 15 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన కె. విజయులు తీవ్ర కాలేయ (లివర్) వైఫల్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.2,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి)ను ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసి.మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ మాజీ సింగల్ విండో అధ్యక్షులు జానయ్య, సంకపురం రాముడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న టీడీపీ నాయకుడు కల్వకుంట్ల నడిపి వెంకట సుబ్బయ్యను పరామర్శించిన టిడిపి ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు, జూలై 15 (విజన్ ఆంధ్ర)పోరుమామిళ్ల మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కల్వకుంట్ల నడిపి వెంకట సుబ్బయ్య అనారోగ్యంతో కడప నగరంలోని వేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ,మరియు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను ఆప్యాయంగా పరామర్శించి వెంకట సుబ్బయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.అలాగే త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజా సేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు డా ,,రాజశేఖర్ దుగ్గిరెడ్డి, చెరుకూరి రవి, జహంగీర్ భాష, తదితర నాయకులు పాల్గొన్నారు.

# 12వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డికి ఘన సన్మానం



బోడుప్పల్,జూలై 15( విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన పోగుల దిలీప్ రెడ్డిని బుధవారం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని 12వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం పోగుల దిలీప్ రెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తానని, కార్యకర్తల సహకారంతో డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్, రంగ బ్రహ్మన్న గౌడ్, కుర్రి మహేష్, కొత్త విక్రమ్ గౌడ్, మేకల యాదగిరి, ఆసర్ల బీరప్ప, మొరపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కోశాధికారికి ప్రొద్దుటూరి నర్సింగ్ రావు గుప్తా జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,నాయకులు**



బోడుప్పల్,జూలై 15(విజన్ ఆంధ్ర) : మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి ప్రొద్దుటూరి నర్సింగ్ రావు గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకుని బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రొద్దుటూరి నర్సింగ్ రావు గుప్తా మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఆకాంక్షించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యువ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దుల శ్రీకాంత్, యువ కాంగ్రెస్ నాయకులు అంబాల అరవింద్, ముంగలి సురేష్, రాహుల్, శివ సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ సేవా, విద్యా మరియు సాంకేతిక కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్...



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15,(విజన్ ఆంధ్ర ) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మట్,బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ సేవా కేంద్రాలను, విద్యా శిక్షణా తరగతులను మరియు సాంకేతిక కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.బెలూన్ థియేటర్ సందర్శన (ఖదీ దీుశ్రీశ్రీశీఅ ఉష్ణమ్‌తీవ)జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల సహకారంతో నడుస్తున్న దేశంలోనే మొట్టమొదటి వినూత్న డిజిటల్ మొబైల్ "బెలూన్ థియేటర్" (కొమురం భీం థియేటర్) ను అదనపు కలెక్టర్ సందర్శించారు.థియేటర్ సాంకేతిక పరిజ్ఞానం, ప్రదర్శనల సమయాలు మరియు నిర్వహణ తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు మరియు ప్రజలకు అవగాహన కల్పించే సమాచార, విద్యా సంబంధిత లఘు చిత్రాలను ఇక్కడ ఎక్కువగా ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ఈ సాంకేతికత మరింత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 'సదరమ్' క్యాంప్ పరిశీలన,ఆసిఫాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (++ఎ) ఆవరణలో జరుగుతున్న దివ్యాంగుల వైకల్య నిర్ధారణ పరీక్షల (సదరమ్ – ూూణూ=జువీ) శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు, లబ్ధిదారులకు నిర్వహిస్తున్న శారీరక వైకల్య పరీక్షల ప్రక్రియను, దరఖాస్తుల పరిశీలనను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. శిబిరానికి వచ్చే దివ్యాంగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా త్వరితగతిన ధృవీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ పరిశీలన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల (్గూూ దీశీఎం)లో నిర్వహిస్తున్న సామాజిక శాస్త్ర (రాశీఛిఱూశ్రీ ౕbuఱవం) ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

# వికలాంగురాలి ఇంటి స్థలం ఆక్రమించుటకు ప్రయత్నిస్తున్న రౌడీ షీటర్

**- రౌడీ షీటర్ నరసింహులు నుండి మాకు రక్షణ కల్పించండి**

**- నరసింహులు తో కుమ్మక్కైన పట్టణ ఎస్సై చిరంజీవి**



బద్వేలు, జూలై 15 (విజన్ ఆంధ్ర) బద్వేల్ మండలం లోని వీరప్పల్లి గ్రామం ఎస్సీ కులానికి చెందిన వికలాంగురాలు దర్శి కేశమ్మకు మున్సిపాలిటీ పరిధిలోని చేన్నంపల్లి పొలం సర్వేనెంబర్ 1801 లో ప్లాట్ నెంబర్ 198 గల ప్రభుత్వ స్థలాన్ని దర్శి కేశమ్మకు ప్రభుత్వం ఇంటి పట్టా మంజూరు చేశారని అందు వలన ఆమె అక్కడ రేకుల షెడ్డు వేసుకొని అక్కడే నివాసం ఉండేదని ఆమె సోదరుడైన కేశవులు తెలిపారు కొద్దిరోజుల తర్వాత నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నాగినేని గుంట గ్రామానికి చెందిన హజరతయ అను వ్యక్తి స్థలం నాదంటూ దౌర్జన్యంగా మా చెల్లెలు నివాసం ఉంటున్న ఇంటిని దౌర్జన్యంగా కూల కొట్టడంతో మేము బద్వేలు పట్టణ స్టేషన్లో కేసు పెట్టడం జరిగిందని పోలీసులు హజరతయ్యాను పిలిపించి ఇంటి పట్టావిషయమై విచారించి బద్వేలు ఎమ్మార్వోకు పంపగా ఆయన పరిశీలించి గతంలో ఉన్న సర్వేనెంబర్ 1581 రద్దుచేసి ప్రభుత్వం తిరిగి కొత్తగా సర్వే నెంబర్ 1801 లో ప్లాట్ నెంబర్ 198 దర్శి కేశమ్మకు ఇవ్వడం జరిగిందని తెలిపారు అన్నారు దీనిని ఒరిజినల్ పట్టాగా జినైన్ అని రాసి ఇచ్చినారని దౌర్జన్యంగా,అక్రమంగా మా ఇంటిని జెసిబి తో నేలమట్టం చేసిన హజరత్ అయ్యా పెద్దమనుషుల సమక్షంలో మాకు అపరాధ రూపంగా 30 వేల రూపాయలు ఇచ్చారని తరువాత 2023 లో బి కోడూరు మండలం సిరిగిరి పల్లె గ్రామానికి చెందిన గంగిపోగు నరసింహులను రౌడీ షీటర్ హజరత్‌అయ్యా దగ్గర ఫోర్జరీ అగ్రిమెంట్ వ్రాయించుకుని వచ్చి కిరాయికి మనుషులను 20 మందిని తోడుకొని మా ఇంటిపై,మహిళలపై దాడి చేసి మమ్ములను దారుణంగా కొట్టడం జరిగిందని మా కుటుంబ సభ్యులను కడప రిమ్స్ కు చికిత్స కొరకు తరలించారని తెలిపారు అనంతరం మేము బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసామని ఈ విషయమై బద్వేల్ కోర్టులో కేసు నడుస్తున్నాదని అదేవిధంగా నివాస స్థలం గురించి హైకోర్టులో విచారణ జరుగుతున్నప్పటికీ తిరిగి మరల మా ఇంటి పైకి దౌర్జన్యంగా మనసులో వెంట వేసుకొని రాగా మేము కడప జిల్లా ఎస్పీకి గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేశామని దానిని కూడా అతను ఏమాత్రం ఖాతరు చేయకుండా తిరిగి 13.07.2026 న పోలీసులతో వచ్చి మమ్ములను బద్వేలు పట్టణ స్టేషన్ కు తీసుకువెళ్లారని అక్కడ పనిచేస్తున్న పట్టణ ఎస్సై చిరంజీవి మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తూ నేను దగ్గర ఉండి నరసింహులకు అక్కడ ఇల్లు నిర్మిస్తానని మీరు ఏమాత్రం అడ్డు వచ్చినా మీ పైన కేసు నమోదు చేసి జైల్లో వేస్తానని బెదిరించాడన్నారు ఈ విషయమై బద్వేలు ఆర్డీవో, తహసిల్దార్ కలిసి మా సమస్యను విన్నవించుకోగా వారు పరిశీలించి అక్కడ గంగిపోగు నరసింహులు ఎలాంటి కట్టడాలు చేపట్టరని చెప్పినప్పటికీ, ఎస్సై చిరంజీవి నరసింహులు తో కొమ్మక్కై అతనికి వత్తాసు పలుకుతున్నాడని వారు ఆరోపించారు రౌడీ షీటర్ నరసింహులు అక్కడ ఇల్లు నిర్మించే చేరతానని మీరు అడ్డు వచ్చినచో మిమ్మలను ముక్కలు ముక్కలుగా నరుకుతానని మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ బద్వేల్ పోలీస్ స్టేషన్ నా కంట్రోల్లో ఉంది అంటూ, నన్ను ఎవరు ఏమి చేయలేరని బెదిరించారన్నారు ఇతనిపై బి. కోడూరు పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ నమోదయున్నాడ ని తనపై సుమారుగా 14 వివిధ స్టేషన్లో భూ కబ్జా కేసులు నవోదయ ఉన్నాయని ఇతని వలన మాకు ప్రాణ రక్షణ కల్పించి మా ఇంటి స్థలాన్ని, మాకు ఇప్పించి మానసిక వికలాంగురాలు, అందురాలైన దర్శి కెసమ్మకు న్యాయం చేయాలని అదేవిధంగా పట్టణ ఎస్సై చిరంజీవి నుండి మమ్మలను కాపాడాలని వారు కడప జిల్లా ఎస్పీ నీ రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకొన్నారు.

# అర్హులంతా ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి

**- బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**

**- బోడుప్పల్ సర్కిల్ లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**

**- లక్ష్మీనగర్, పద్మావతి కాలనీల హెల్ప్ డెస్క్‌ల సందర్శన...**



బోడుప్పల్,జూలై 15( విజన్ ఆంధ్ర): ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం బోడుప్పల్ సర్కిల్ 10,11 డివిజన్ లోని లక్ష్మీనగర్, పద్మావతి కాలనీలలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను ఆయనబోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించి కార్యక్రమ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ హెల్ప్ డెస్క్‌ల వద్ద ఓటర్లకు అందుతున్న సేవలను నాయకులు పరిశీలించి, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న నాయకులు, ప్రతి అర్హుడూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు తమ వివరాలను ఒకసారి పరిశీలించుకోవాలని సూచించారు. పేరు, చిరునామా, వయస్సు, ఫోటో లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరణల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నివాసం మారిన వారు కూడా సంబంధిత మార్పులను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలను సమర్పించి, గడువులోపు నమోదు, సవరణలు పూర్తి చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు హరినాథ్ రెడ్డి, బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ, బోడుప్పల్ సర్కిల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల అరవింద్, ముంగలి సురేష్, రాహుల్, శివ సాయి చంద్ పాల్గొన్నారు. వీరితో పాటు బూత్ లెవల్ అధికారులు రాజేష్, కుమార్, సరిత, సీతామహాలక్ష్మి మరియు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా పాల్గోన్నారు.

# చెంగిచెర్లలో బీఎంఆర్ఎస్ పాఠశాలలో కమ్యూనిటీ పోలీసింగ్

**- విద్యార్థులకు రహదారి భద్రత,సైబర్ నేరాలు, షీ టీమ్స్, డ్రగ్స్‌పై అవగాహన**

**- 100 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్,మేడిపల్లి ఎసిపీ,సీఐ**

బోడుప్పల్,జూలై15( విజన్ ఆంధ్ర)/: సమాజంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడం, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారని ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్ పేర్కోన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగిచెర్ల బీఎంఆర్ఎస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 100 సీసీ కెమెరాలను డీసీపీ,మేడిపల్లి ఏసీపీ మోహన్ కుమార్, మేడిపల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జలేందర్ రెడ్డి,డీఐ ఎలక్షన్ రెడ్డిలతో కలిసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన "మీ సురక్ష" అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యానికి పలు కీలక అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ప్రాధాన్యతను వివరించారు. ప్రజలు, పోలీసులు కలిసి పనిచేస్తేనే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు చట్టాలను గౌరవించే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో పాఠశాల పరిసరాల్లో విద్యార్థుల భద్రత మరింత మెరుగుపడటంతో పాటు, నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా రహదారి భద్రతా నియమాలు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు ఎవరితోనూ పంచుకోవద్దని, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని వివరించారు. షీ టీమ్స్ సేవల గురించి విద్యార్థినులకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అవసరమైతే షీ టీమ్స్ సహాయం తీసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్పరిణామాలు గురించి కూడా విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భద్రతా చర్యలు, విద్యార్థుల రక్షణ, ట్రాఫిక్ సమస్యలు, పాఠశాల పరిసరాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సెక్టార్ ఎస్ఐ ఉదయ్ బాస్కర్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పాతబకాయలను వెంటనే చెల్లించాలి..

సూర్యాపేట జూలై 15:(విజన్ ఆంధ్ర) : డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, పాత బకాయిలను వెంటనే చెల్లించి అద్దె వాహనాల నెలవారీ అద్దె ను రూ.55 వేలకు పెంచాలని తెలంగాణ అద్దె వాహనాల యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ పవన్ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అద్దె వాహనాల యజమానులు, డ్రైవర్లతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2017లో అప్పటి ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ వ్యయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నెలవారీ అద్దె ను రూ.33 వేలకు నిర్ణయించిందని తెలిపారు.

ప్రస్తుతం ఇంధన ధరలు, విడిభాగాల ధరలు, నిర్వహణ ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో అద్దెను రూ.55 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో 15 నుంచి 18 నెలలుగా అద్దె వాహనాల బిల్లులు పెండింగ్ లో ఉండటంతో వాహన యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బిల్లులు అందక బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేకపోతున్నామని, వాహనాలకు ఇంధనం కూడా పోయించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి కలెక్టరేట్ లో డ్రైవర్ల కోసం ప్రత్యేక విశ్రాంతి గది (రెస్ట్‌రూమ్), వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం ఎండ, వానల కారణంగా వాహనాలు దెబ్బతింటున్నాయని, డ్రైవర్లు కూడా కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైవర్లకు ప్రత్యేక గది కేటాయించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకన్న, ఉపాధ్యక్షులు తన్నీరు మహేష్, యూనియన్ సభ్యులు రహీం, సాయికుమార్, హరీష్, హుస్సేన్ నాయక్, సందీప్, జీవన్, కృష్ణ, సుమన్ నాయక్, సంతోష్, షరీఫ్,శ్రీకాంత్, సిద్ధార్థ్, మధు, హరీష్, నగేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్మో విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం..!

**- చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం అందుబాటులోకి**

**- యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ**




సూర్యాపేట జూలై 15:(విజన్ ఆంధ్ర)
తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' కృత్రిమ గుండె ఊపిరితిత్తుల పరికరం విధానం ఒక సంజీవనిలా మారుతోందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భాస్కర్ ఇన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేఖరుల సమావేశంలో ఆమె ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం యొక్క విశిష్టతను మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ప్రాణం నిలిపే 'ఎక్మో' కృత్రిమ శ్వాస వ్యవస్థ విధానం:

చివరి దశ 'ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్' లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ 'వెనో-వీనస్ ఎక్మో' లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని. ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుంది. ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి, దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుంది. ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు, దాత దొరికేవరకు ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి వివరించారు.

సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి

ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. రక్తం గడ్డకట్టడం, అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ.. గుండె-ఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు, ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని. ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు.

విజయవంతమైన రికవరీ విధానం:

శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం మరియు వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి, కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ రిహాబిలిటేషన్ ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి వివరించారు.ఈ విలేఖరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం సీనియర్ మేనేజర్ పరమేష్, మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## పటాన్చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది హాజరు..

**- ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి**



పటాన్చెరు (సంగారెడ్డి) : ఎన్నికల ముందు యువజన ప్రకటనలో (నిరుద్యోగ డిక్లరేషన్) నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానునట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు.

## ప్రజావాణి లో దరఖాస్తులేనా - పరిష్కారాలు ఉండవా...

# కలెక్టర్ జోక్యం చేసుకోవాలి.

**- కలెక్టరేట్‌లో పోస్టర్లు అతికించి వినూత్న నిరసన**

**- ఎందుకు పదేపదే వస్తున్నావ్..?" అంటూ అధికారుల తీరుపై బాధితుల ఆవేదన. ఆత్మూరి శ్రీధర్**



భూపాలపల్లి జిల్లా 15 జూలై (విజన్ ఆంధ్ర) : ప్రజావాణి... ప్రజల వాణి వినదా..? సమస్య అడిగితే సమాధానంకు బదులు ప్రశ్నలే వేస్తున్నారు. 09.డిసెంబర్ 2025 నుంచి తిరుగుతున్నా పరిష్కారం లేదని ఆత్మూరి శ్రీధర్ ఆరోపించారు. భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా 09.డిసెంబర్ 2025 నెలలో ఇచ్చిన దరఖాస్తుకు ఇంతవరకు పరిష్కారం కాకపోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సంబంధిత అధికారులు మళ్లీ ఎందుకు వచ్చావ్..ఎన్ని సార్లు వస్తావ్..? అంటు ప్రశ్నించడం బాధాకరమని అన్నాడు. బాధితులు అధికారుల కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగిపోయాయేలా తిరుగుతున్న సమస్య మాత్రం పరిష్కారం కావట్లేదు. సమస్యను పరిష్కరించాలని వేడుకుంటే చర్యలు తీసుకోవడంకు బదులుగా, పదేపదే ఎందుకు వస్తున్నారని ప్రశ్నించడం ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆత్మూరి శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ:- ప్రజావాణి కార్యక్రమం తీరుపై నిరసనగా కలెక్టరేట్ ప్రాంగణంలో పోస్టర్లు అతికించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా వారినే ప్రశ్నించడం మానుకోవాలని, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.నా సమస్యకే పరిష్కారం లభించకపోతే సామాన్య ప్రజల సమస్యలకు న్యాయం ఎలా జరుగుతుంది? ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకున్న ప్రజలను ప్రశ్నించడం కాదు. వారి సమస్యలకు పరిష్కారం చూపడం అధికారుల బాధ్యత" అని అన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**- కలెక్టర్ కె. హరిత....**



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 15:(విజన్ అంధ్ర). ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు బుధవారం కాగజ్నగర్ మండల కేంద్రంలోని ఇసుగామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వ గదిని (స్టాక్ రూమ్), స్టాక్ రిజిస్టర్లను నిశితంగా పరిశీలించారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన పలువురు రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారికి వైద్యం సరిగ్గా అందుతుందా లేదా, మందులు ఉచితంగా ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందన్నారు. అంటువ్యాధుల నివారణ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో సీజనల్ మరియు అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చైతన్యపరచాలి. పరిశుభ్రత: ఆసుపత్రి లోపల, వెలుపల పరిసరాలను ఎల్లప్పుడూ అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు, సమయ పాలన: వైద్యులు, నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది ఖచ్చితంగా విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలి. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే సిబ్బందిపై మరియు నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## యువత నోటి సంరక్షణను నిర్లక్ష్యం చేయెుద్దు

**- నోటి సంరక్షణ నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా**



హైదరాబాద్, జూలై 15 (విజన్ ఆంధ్ర) : 20 ఏళ్ల వయసులో యువత నోటి సంరక్షణలో చేసే చిన్న పొరపాట్లు భవిష్యత్తులో తీవ్రమైన దంత సమస్యలకు దారితీయవచ్చని నోటి సంరక్షణ నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, ఫ్లాసింగ్, చిగుళ్ల సంరక్షణ, క్రమం తప్పని దంత పరీక్షలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మంచి నోటి ఆరోగ్యం నిలకడైన అలవాట్లతోనే సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్(ఐడిఎ) ఆమోద ముద్రను పొందిన ఆయుర్వేద డాబర్ రెడ్ టూత్‌పేస్ట్ వంటి వాటితో నోటి ఆరోగ్యం మెరుగు పడుతుందని పేర్కొన్నారు.

# దాల్మియా భారత్ విస్తరణతో కడప పారిశ్రామిక రంగానికి స్వర్ణయుగం

**- పరిశ్రమల శాఖామంత్రి మంత్రి టి.జి. భరత్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సీఎం ఆదినారాయణ రెడ్డి**

**- చంద్రబాబు దూరదృష్టి, లోకేష్ చొరవతో భారీ పెట్టుబడులు వస్తున్నాయి**

**- దాల్మియా ప్రాజెక్టుతో వేలాది మందికి ఉపాధి**




కడప,జూలై 15 (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలో దాల్మియా భారత్ సిమెంట్ రెండో ఉత్పత్తి విభాగం ఏర్పాటుతో పారిశ్రామికాభివృద్ధికి కొత్త అధ్యాయం ప్రారంభమైందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం చిన్నకొమర్లలో నిర్వహించిన దాల్మియా భారత్ 2వ యూనిట్ విస్తరణ పనుల శంఖుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పరిశ్రమలకు అనుకూల విధానాలు, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర సమీక్షలు, పెట్టుబడిదారులకు అందిస్తున్న పూర్తి సహకారం వల్లే ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అత్యంత విశ్వసనీయ గమ్యస్థానంగా మారిందని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేయడం, ప్రతి ప్రాజెక్టును ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపు తీసుకొచ్చిందన్నారు. కడప జిల్లాలోని అపారమైన సున్నపురాయి నిల్వలను సద్వినియోగం చేసుకుంటూ దాల్మియా భారత్ రూ.3,100 కోట్లతో భారీ విస్తరణ చేపట్టడం జిల్లాకు గర్వకారణమన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.దేశంలోని ప్రముఖ సిమెంట్ సంస్థల్లో దాల్మియా భారత్ ఒకటిగా నిలిచిందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో 19 అత్యాధునిక తయారీ కేంద్రాలతో 5.47 కోట్ల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థగా కొనసాగుతోందని వివరించారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత కడపలోనే సంస్థకు దేశంలో అతిపెద్ద సమీకృత సిమెంట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పడుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ తక్కువ కార్బన్ ఉద్గారాలతో ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన వినియోగం, సుస్థిర పారిశ్రామికాభివృద్ధి దిశగా దాల్మియా భారత్ ముందంజలో ఉందని కొనియాడారు. 2040 నాటికి కార్బన్-నెగటివ్ సంస్థగా ఎదగాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తుండటం అభినందనీయమన్నారు. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా దాల్మియా భారత్ ఫౌండేషన్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు శిక్షణ అందించడంతో పాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి సంస్థ చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం దిశగా దాల్మియా విస్తరణ ప్రాజెక్టు కీలక అడుగని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ చొరవతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో కొత్త శకానికి నాందిపలుకుతోందని, కడప జిల్లా ఆ అభివృద్ధిలో కీలక కేంద్రంగా అవతరిస్తోందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# కడప జిల్లాలో దాల్మియా సిమెంట్ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు మంత్రి లోకేష శంకుస్థాపన

## రూ.3,100 కోట్ల పెట్టుబడి పెట్టనున్న దాల్మియా భారత్ సిమెంట్




జమ్మలమడుగు, జూలై 15 (విజన్ ఆంధ్ర) కడప జిల్లా మైలవరం మండలం చిన్నకొమెర్లలో దాల్మియా భారత్ సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా ప్లాంట్ ఆవరణకు చేరుకున్న మంత్రి లోకేష్ కు దాల్మియా భారత్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పునీత్ దాల్మియా, కంపెనీ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ముందుగా దాల్మియా సిమెంట్ భారత్ లిమిటెడ్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ లో రోబో ల్యాబ్, సెంట్రల్ కంట్రోల్ రూమ్ ను మంత్రి సందర్శించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్, ఏవీని వీక్షించారు. కార్మికులను పలకరించి వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం పునీత్ దాల్మియాతో కలిసి దాల్మియా సిమెంట్ భారత్ లిమిటెడ్ లైన్-2 విస్తరణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.3,100 కోట్ల పెట్టుబడి పెట్టనున్న దాల్మియా భారత్ సిమెంట్ దాల్మియా సిమెంట్ భారత్ లిమిటెడ్ లైన్-2 విస్తరణను రూ.3,100 కోట్ల వ్యయంతో చేపట్టనుంది. మైలవరం మండలంలోని చిన్నకొమెర్లలో ప్లాంటులో దాల్మియా సిమెంట్ ఏడాదికి 2.5 మిలియన్ టన్నుల క్లింకర్, 3.6 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేస్తోంది. కొత్తప్లాంట్ విస్తరణతో క్లింకర్ సామర్థ్యం 6.1 మిలియన్ టన్నులు, సిమెంట్ ఉత్పత్తి 9.6 మిలియన్ టన్నులకు చేరనుంది. ప్లాంట్ విస్తరణతో కొత్తగా 1000 మందికి ఉద్యోగాల కల్పన జరగనుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీ.జీ. భరత్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీ.ఆదినారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు రెడ్డప్పగారి మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ సీహెచ్ భూపేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, దాల్మియా భారత్ లిమిటెడ్ గ్రోత్ అండ్ ఎక్స్ పాన్షన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేసీ బిర్లా, నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ హెడ్ గణేష్ వామనరావు జిర్కుంత్వార్, ప్లాంట్ హెడ్ అర్పన్ పరేఖ్, ప్రాజెక్ట్ హెడ్ అనుపమ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా అవగాహన సైకిల్ రైడ్

**- యువతలో నైపుణ్యాభివృద్ధిపై చైతన్యం కల్పించిన హైదరాబాద్ సైక్లింగ్ కమ్యూనిటీ**





విజన్ఆంధ్ర(15)హైదరాబద్ద: యువతలో నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధిపై అవగాహన పెంపొందించేందుకు వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా. హైదరాబాద్ సైక్లింగ్ కమ్యూనిటీ, బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం టీ-హబ్ నుంచి అవగాహన సైకిల్ రైడ్ నిర్వహించారు, ఉదయం ప్రారంభమైన ఈ రైడ్‌లో నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొని యువతకు నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యాన్ని చాటి చెప్పారు, ప్రతి సంవత్సరం జూలై 15న ప్రపంచ వ్యాప్తంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డేను నిర్వహిస్తూ యువతలో నైపుణ్యాల పెంపు, ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం ఉపాధికి అవసరమైన సామర్థ్యాల అభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నారు, అదే స్ఫూర్తితో నిర్వహించిన ఈ సైకిల్ రైడ్ సమాజానికి సానుకూల సందేశాన్ని అందించింది, ఈ సందర్భంగా నందనూరి రవీందర్ మాట్లాడుతూ, యువత విద్యతో పాటు వివిధ రంగాల్లో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు, సుతారపు అనిల్ కుమార్ మాట్లాడుతూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం యువత విజయానికి కీలకమని పేర్కొన్నారు, అస్క యాదగిరి మాట్లాడుతూ, సైక్లింగ్ ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తాయని తెలిపారు, కార్యక్రమంలో పాల్గొన్న సైక్లిస్టులు నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ పరిరక్షణ, సురక్షిత రవాణా వంటి అంశాలపై ప్రజలకు సందేశాలను అందించారు, నగర రహదారులపై క్రమ శిక్షణతో సాగిన ఈ ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది, హైదరాబాద్ సైక్లింగ్ కమ్యూనిటీ ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వివిధ రంగాల నిపుణులు, సైక్లింగ్‌పై ఆసక్తి ఉన్న యువతతో ఏర్పడిన స్వచ్ఛంద వేదిక, ప్రతి వారాంతంలో నగర పరిసర ప్రాంతాలకు సైక్లింగ్ యాత్రలు నిర్వహిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, రహదారి భద్రత, ఫిట్‌నెస్, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది, వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ అవగాహన సైకిల్ రైడ్ ద్వారా యువతలో నైపుణ్యాభివృద్ధి పట్ల చైతన్యం పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిర్వాహకులు తమ వంతు కృషి చేశారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు సమీపించిన గడువు

**- త్వరితగతిన ఫారంలను బీ.ఏల్.ఓలకు అందజేయాలి**

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్, జూలై 15 :( విజన్ ఆంధ్ర) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంల సమర్పణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఓటర్లు త్వరితగతిన తమ ఫారంను బీ.ఎల్.ఓలకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. వివరాలను డిజిటలైజ్ చేయాల్సి ఉందన్నారు. అంతేకాకుండా ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్/డిలీటెడ్ (ఏ.ఎస్.డీ)ఓటర్ల జాబితాను సైతం రూపొందించాల్సి ఉన్నందున చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటదివెంట ఎన్యూమరేషన్ ఫారాలను బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. ప్రత్యేకించి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు ఫారం అందజేసే విషయంలో తాత్సారం చేయవద్దని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఓటరు జాబితా నుండి పేరు గల్లంతు అవుతుందని తెలిపారు. ఒకవేళ ఎవరికైనా గత 2002 ఎస్ఐఆర్ వివరాలు తెలియకపోతే సర్కిల్ వారీగా నెలకొల్పిన హెల్ప్ డెస్క్ ను, లేదా బీఎల్ఓ లను సంప్రదించాలని సూచించారు. అయినప్పటికీ వివరాలు తెలియని పక్షంలో ప్రస్తుత ఓటరు జాబితా వివరాలు పొందుపరచి ఫారం సమర్పించవచ్చని అన్నారు. అలాంటి వారి పేరు కూడా ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చబడుతుందని తెలిపారు. వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈ.ఆర్.ఓ) నోటీసు జారీ చేసే హియరింగ్ కు పిలుస్తారని, ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒక దానిని చూపిస్తే ఓటరు తుది జాబితాలో పేరు చేరుస్తారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రతి రోజు ఓటర్ల నుండి 50 చొప్పున ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించేలా చొరవ చూపాలన్నారు. ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు కూడా క్షేత్రస్థాయిలో ఉంటూ, ఎన్యూమరేషన్ ఫారంల సేకరణ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియలు వేగవంతం అయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అందుబాటులో లేని, చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల ఓటు కలిగిన ఓటర్ల పేర్లను గుర్తిస్తూ పక్కాగా జాబితాను రూపొందించి, వాటిపై బీ.ఎల్.ఏల సంతకాలు తీసుకోవాలన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో 16వ ఇన్వెస్టిచర్ వేడుక



హైదరాబాద్, జూలై 15 (విజన్ ఆంధ్ర): ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 16వ ఇన్వెస్టిచర్(బాధ్యతల స్వీకారోత్సవం) వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 83 మంది విద్యార్థి మండలి సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజర్ జనరల్(రిటైర్డ్) ఎస్.కె.మాథూర్, విశిష్ట అతిథిగా అల్కా మాథూర్ హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండ, కరస్పాండెంట్ కె.ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్ రేఖారావు అతిథులను స్వాగతించారు. విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎస్.కె. మాథూర్ సూచించగా, ప్రత్యేక ప్రతిభను గుర్తించి నిరంతరం నేర్చుకోవాలని ప్రార్థన మణికొండ తెలిపారు. కలల సాధనకు కృషి అవసరమని రామాంజుల, విజయానికి ఏకాగ్రత, పట్టుదల ముఖ్యమని రేఖారావు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు ప్రదానం చేసి ప్రమాణ స్వీకారం నిర్వహించగా, హెడ్ బాయ్, హెడ్ గర్ల్ బాధ్యతాయుతంగా సేవ చేస్తామని హామీ ఇచ్చారు.

## కేర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్రచికిత్స

**-మెదడులో 4.5 సెం.మీ. కణితి తొలగింపు**



హైదరాబాద్, జూలై 15 (విజన్ ఆంధ్ర) : రెండు నెలలుగా తలనొప్పి, అనంతరం మూర్ఛతో బాధపడుతున్న 42 ఏళ్ల హైదరాబాద్ మహిళ మెదడులో 4.5 సెం.మీ. మెనింజియోమా కణితిని కేర్ హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా తొలగించారని మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మెదడులోని కీలక భాగాలు, ప్రధాన రక్తనాళాలకు సమీపంలో ఉన్న కణితికి మలక్‌పేట్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ భవానీ ప్రసాద్ గంజి నేతృత్వంలో రైట్ ఫ్రంటోటెంపోరల్ క్రానియోటమీ నిర్వహించి పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. శస్త్రచికిత్స అనంతరం నాలుగో రోజున రోగిని డిశ్చార్జ్ చేయగా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. తరచూ తీవ్రమయ్యే తలనొప్పి, మూర్ఛ, చూపులో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని భవానీ ప్రసాద్ సూచించారు.

# పేట జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలి

**- టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**



నారాయణపేట, జూలై 15 (విజన్ ఆంధ్ర) : ఎల్నీనో కారణంగా వర్షాలు కురియక నారాయణపేట జిల్లాలో పంటలు ఎండిపోయాయని రైతులను ఆదుకోవడం కోసం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించాలనీ టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఐనారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో తగినంత వర్షపాతం లేకపోవడంతో పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికిరాక తీవ్ర నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, జిల్లా వ్యాప్తంగా పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట రుణాలపై వడ్డీ మినహాయింపు, అవసరమైన ఇతర సహాయ చర్యలు వెంటనే చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి..!

**- మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్**




దుబ్బాక విజన్ ఆంధ్ర రిపోర్టర్ : కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తయ్యే విధంగా బిఎల్‌ఓలు కృషి చేయాలని దుబ్బాక పురపాలిక కమిషనర్ ఎ.మహేష్ కుమార్ అన్నారు. బుధవారం పురపాలికలోని దుంపలపల్లి 4, 5 వార్డులు, చెల్లాపూర్ లోని 2, 3 వార్డులు, మల్లయ్య పల్లెలోని ఒకటో వార్డులో కొనసాగుతున్న సర్ నిర్వహణ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటర్లు ఎన్యునరేషన్ ఫారాలను నింపి, వారి దగ్గరే పెట్టుకోకుండా, తప్పనిసరిగా వాటిని బిఎల్‌ఓలకు అందించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో ఓటర్లకు అధికారులు, మెప్మా సిబ్బంది పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా, ఎలాంటి తప్పులు లేకుండా సర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం ఓటరు జాబితా ప్రక్షాళన చేయడమే తప్ప మరియు ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. సర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరూ కూడా వారి ఓటు హక్కు నష్టపోరన్నారు.ఆయన వెంట వార్డు ఆఫీసర్లు, బిఎల్‌ఓలు, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్ నుండి యూ.కేకు బియ్యం ఎగుమతులు

**- లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్**




నిజామాబాద్, జూలై 15 :(విజన్ ఆంధ్ర ) : భారత్‌యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య అమల్లోకి వచ్చిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (జశీఎజూతీవష్త్రవఅంఅజవ జుఝశీఅశీఎఅఎ ఎతీఖుఎవ ాూస్త్రతీవవఎవత్ - జజుూూ) ద్వారా ఎగుమతులకు లభిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ నిజామాబాద్ నగరంలోని గజానన్ రైస్ మిల్ యాజమాన్యం యునైటెడ్ కింగ్‌డమ్‌కు బియ్యం ఎగుమతులకు అనుమతులు సాధించింది. ఈ మేరకు గజానన్ రైస్ మిల్లు నుండి యూ.కే కు ఎగుమతి అవుతున్న సోనా మసూరి ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ బియ్యం నిల్వలతో కూడిన వాహనాలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఈటీఏ అమలుతో భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరింత ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో నాణ్యమైన వరి ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన నిజామాబాద్ జిల్లా నుంచి యూకేకు బియ్యం ఎగుమతులు ప్రారంభం కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన బియ్యాన్ని ఉత్పత్తి చేసి విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని దేశాలకు కూడా జిల్లా నుంచి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగేలా అధికారులు, ఎగుమతిదారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, గజానన్ రైస్ మిల్ ప్రతినిధి హితేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులే ప్రపంచ ఆర్థిక శక్తులు!!

**- బ్రిక్స్ వేదికగా గ్లోబల్ ఉపాధికి పిలుపు**

**- తెలంగాణ కార్మిక సంక్షేమం దేశానికే ఆదర్శం**

**- హక్కుల రక్షణతోనే సమగ్ర అభివృద్ధి**

**- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 15 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్‌లోని మ్యారియట్ హోటల్‌లో అత్యంత వైభవంగా సాగుతున్న 'బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్2026' సదస్సులో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కార్మికుల భవితవ్యం, యువత ఉపాధి లక్ష్యంగా అద్భుతమైన గళాన్ని వినిపించారు. నేటి గ్లోబల్ ఎకానమీని నడిపించే శక్తులు కార్మికులేనని చెప్పిన ఆయన, బ్రిక్స్ కూటమి దేశాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడి నిరంతరం జరగాలని, అప్పుడే మన యువత ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరని ఆకాంక్షించారు. గిగ్ వర్కర్ల రక్షణ, లేబర్ వెల్ఫేర్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలు నేడు దేశానికే దిక్సూచిగా మారాయని సగర్వంగా ప్రకటించిన ఎంపీ, పారిశ్రామిక వృద్ధి ఎంత అవసరమో కార్మికుల హక్కుల రక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. కేవలం ఆర్థికాభివృద్ధి మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి కార్మికుడికి గౌరవప్రదమైన జీవనం, సామాజిక భద్రత కల్పించినప్పుడే నిజమైన సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఉద్ఘాటించారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ 'బ్రిక్స్' సదస్సు ప్రపంచ కార్మిక రంగానికి ఒక సరికొత్త మార్గాన్ని చూపుతుందని, దేశాల మధ్య మైత్రిని మరింత బలోపేతం చేస్తూ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ వేదికపై ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులపై దేశవ్యాప్త రాజకీయ కుట్ర

**- డా. ఆర్.ఎస్.రత్నాకర్,నేషనల్ ప్రెసిడెంట్,మాల మహానాడు.**

**- తెలంగాణలో ఎస్సీ వర్గీకరణతో పూర్తిగా ఉనికి కోల్పోయిన మాల సామాజిక వర్గం.**

**- ఆంధ్రాలో వెంటిలేటర్ పై ఉన్న మాల సామాజిక వర్గ ఉనికి.**

**- నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీయే గొంతు కోసింది.**

**- ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో చట్టం చేసేంతవరకు నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుంది.**



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జులై15,(విజన్ ఆంధ్ర) : ఎస్సీ వర్గీకరణ పేరుతో దేశవ్యాప్తంగా దళితులపై రాజకీయ కుట్ర జరుగుతోందని మాల మహానాడు నేషనల్ అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.రత్నాకర్ ఆరోపించారు.ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్,హర్యానాలో మొట్టమొదటిగా చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని,వర్గీకరణకు బీజం కాంగ్రెస్ వేస్తే దీన్ని దేశం మొత్తం చేసింది మోడీ ప్రభుత్వం అని అన్నారు."నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో 1-2 మందికే బెనిఫిట్ జరుగుతోంది.ఈ వందలో ఇద్దరికి ఇచ్చే ఫలాలను,సమన్యాయం,సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న1108 కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అలాగే ఈ రెండు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు,రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా?" అని ప్రశ్నించారు.సామాజిక న్యాయం దళితులకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమేనా? ఈ దేశ సంపదలో అక్కర్లేదా? మోడీ, చంద్రబాబు,రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రి పదవుల విషయంలో సామాజిక న్యాయం అక్కర్లేదా? అని నిలదీశారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తుంటే,మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం ఘోరం, అన్యాయం అన్నారు.చెంచాగిరికి అలవాటుపడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరని విమర్శించారు."ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా,ఇక చేసేదేముందని అనుకోవద్దు. ప్రజలు తలుచుకుంటే ఏ చట్టాలైనా ప్రభుత్వాలు ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే.తెలుగు రాష్ట్రాల్లో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజుఎదుర్కొంటుంది.పూర్తిగా మన కులం తన ఉనికిని కోల్పోయింది"అని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో చట్టం చేసేంతవరకు నిరంతరం శాంతియుత పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.మాల సామాజిక వర్గం అందరూ శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీరం సతీష్ కుమార్,ఈద అంజయ్య,మానే కాశయ్య,బోగరి విజయ్ కుమార్, అనిమల్ల నరహరి,నానీ,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురిలో ఇంచార్జ్ ఎవరు..?

**- సూర్యాపేట కాంగ్రెస్‌కు కొత్త సారథి ఎవరు..?**

**- దామోదర్ రెడ్డి వారసత్వం ఎవరికి దక్కనుంది..?**

**- సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి కా ...**

**- అధిష్ఠానం ఎంపిక ఎవరిపై..?**

**- ఇన్‌చార్జి నియామకంపై కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ..**

**- సూర్యాపేట రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ ఇన్‌చార్జి పదవి..**




**సూర్యాపేట ప్రతినిధి, జూలై 15:(విజన్ ఆంధ్ర)**

సూర్యాపేట కాంగ్రెస్ రాజకీయాలు మరోసారి ఆసక్తికర మలుపు తిరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి నియామకంపై పార్టీ శ్రేణుల్లో, కార్యకర్తల్లో, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడకపోయినా, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఆయన కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, దామోదర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కొప్పుల వేనారెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి.సూర్యాపేట కాంగ్రెస్‌లో నాయకత్వంపై చర్చ కొత్తది కాదు. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, స్థానిక నాయకత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం, భవిష్యత్ ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేయడం వంటి అంశాల నేపథ్యంలో ఇన్‌చార్జి నియామకానికి ప్రాధాన్యత ఏర్పడింది.

**వారసత్వం కొనసాగుతుందా..?**

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సుదీర్ఘకాలం సూర్యాపేట రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన నాయకత్వంలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ఇప్పటికీ పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాజకీయ వారసుడిగా ఎదుగుతున్న రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి అవకాశం కల్పిస్తే పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందనే అభిప్రాయం కొందరిలో వ్యక్తమవుతోంది. యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలనే వాదన కూడా వినిపిస్తోంది.

**అనుభవానికి పెద్దపీట వేస్తారా..?**

మరోవైపు మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా కాంగ్రెస్‌లో కీలక నాయకుడిగా గుర్తింపు పొందారు. పార్టీ వ్యవహారాలపై అవగాహన,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ స్థాయిల్లో పనిచేసిన అనుభవం, నాయకులతో సమన్వయం వంటి అంశాలు ఆయనకు బలంగా మారవచ్చని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞుడికి బాధ్యతలు అప్పగిస్తే పార్టీ మరింత సమర్థంగా పనిచేస్తుందనే అభిప్రాయం కూడా ఉంది.

**కొప్పుల వేనారెడ్డి పేరు ఎందుకు చర్చలోకి వచ్చింది..?**

దామోదర్ రెడ్డికి 40ఏండ్లు గా అత్యంత సన్నిహితుడిగా, పార్టీకి దీర్ఘకాలంగా విధేయుడిగా ఉన్న కొప్పుల వేనారెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో అనుబంధం, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర, సీనియర్ నాయకులతో సమన్వయం, కార్యకర్తల్లో గట్టిపట్టు వంటి అంశాల వల్ల ఆయన పేరును కూడా పార్టీ పరిశీలిస్తోందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.



**కార్యకర్తల ఆశలు ఏమిటి..?**

కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం మాత్రం స్పష్టంగా ఉందని చెబుతున్నారు. గ్రూపు రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని వెళ్లే నాయకుడికి బాధ్యతలు ఇవ్వాలని, పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు రావాలని, సూర్యాపేటలో కాంగ్రెస్ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

**అధిష్ఠానం ముందు ఉన్న సవాళ్లు**

సూర్యాపేట కాంగ్రెస్‌లో వివిధ వర్గాల మధ్య సమతుల్యతను కాపాడటం, భవిష్యత్ ఎన్నికల వ్యూహాన్ని దృష్టిలో పెట్టుకోవడం, యువతకు అవకాశాలు కల్పించడంతో పాటు సీనియర్ నాయకుల అనుభవాన్ని వినియోగించుకోవడం వంటి అంశాలు అధిష్ఠానం ముందున్న ప్రధాన సవాళ్లుగా భావిస్తున్నారు.

**ఎవరిని ఎంపిక చేసినా పరీక్ష మాత్రం కఠినమే**

ఇన్‌చార్జిగా ఎవరు వచ్చినా పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడం, కార్యకర్తలను చైతన్యపరచడం, స్థానిక సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించడం, ప్రభుత్వ కార్యక్రమాలపై పార్టీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి బాధ్యతలు ఎదురుంటాయి. అందుకే ఈ పదవికి రాజకీయ ప్రాధాన్యత మరింత పెరిగింది.

**అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపు**

ప్రస్తుతం పార్టీ వర్గాల్లో అనేక పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే నియోజకవర్గ ఇన్‌చార్జి ఎవరో స్పష్టత రానుంది. అప్పటివరకు సూర్యాపేట కాంగ్రెస్ రాజకీయాల్లో ఊహాగానాలు, చర్చలు కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

# మహిళల గోడు వినిపించదా...

**- కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.. ఎమ్మార్పీకి మించి మద్యం విక్రయాలు..!**

**- మహిళా కలెక్టర్, మహిళా ఎస్పీ స్పందించాలని మహిళల ఆవేదన అక్రమ మద్యం కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తోందని ఆగ్రహం**







కాగజ్ నగర్ జులై 15 (విజన్ ఆంధ్ర) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల వ్యవహారం రోజురోజుకూ పెరుగుతుండటంతో మహిళల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాకు మహిళా కలెక్టర్, మహిళా ఎస్పీ వంటి ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ మహిళల జీవితాలను ఛిద్రము చేస్తున్న ఈ సమస్యపై ఇప్పటికీ కఠిన చర్యలు కనిపించడం లేదని మహిళలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, కొన్ని కిరాణా దుకాణాల్లో కూడా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి కారణంగా అనేక కుటుంబాల్లో కలహాలు, గృహహింస, ఆర్థిక ఇబ్బందులు పెరిగి మహిళలు, చిన్నారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో వైన్ షాపుల వద్ద ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో మహిళలు బెల్ట్ షాపుల నిర్మూలన కోసం ధర్నాలు, రాస్తారోకోలు, ఎక్సైజ్ కార్యాలయాల ముట్టడులు నిర్వహించినప్పటికీ పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించలేదని వారు చెబుతున్నారు. అక్రమ మద్యం విక్రయాల కారణంగా పచ్చని సంసారాలు ఛిద్రమవుతున్నాయని, పిల్లల



భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారు. మరోవైపు, చట్టబద్ధంగా వ్యాపారం నిర్వహించే చిన్న వ్యాపారులు అనేక అనుమతులు, లైసెన్సులు, పన్నులు, తనిఖీలతో ఇబ్బందులు పడుతుంటే, ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు లేకపోవడం ఏమిటని నిజాయితీ గల వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం కోల్పోయే అవకాశం ఉండటంతో పాటు ప్రజారోగ్యానికి కూడా తీవ్ర ముప్పు ఏర్పడుతోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం, ముఖ్యంగా ఎక్సైజ్, పోలీసు శాఖలు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మహిళల ప్రశ్నలు... అధికారుల వద్ద సమాధానం ఉందా?
జిల్లాలో బెల్ట్ షాపులు నడిపేందుకు ఎవరి అండ?
ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలపై చర్యలు ఎక్కడ?
మహిళల ఫిర్యాదులు ఎందుకు పట్టించుకోవడం లేదు?
ఎక్సైజ్, పోలీసు శాఖల ప్రత్యేక తనిఖీలు ఎందుకు కనిపించడం లేదు?

**ప్రజల డిమాండ్**

"అక్రమ మద్యం బెల్ట్ షాపులపై వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుని, మహిళల కుటుంబాలను కాపాడాలి" అని జిల్లా ప్రజలు, మహిళా సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

## దేవాదాయ శాఖలో అసమానతలు లేవు దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంత రావు

హైదరాబాద్ : కాళేశ్వరంలో గత ఆరు నెలల నుండి కొందరు స్థానిక బ్రాహ్మణు లు ఇతర బ్రాహ్మణత్వం కలిగిన సామాజిక వర్గాలను పవిత్ర గోదావరి త్రివేణి సంగమంలో తమ తమ ఆచార వ్యవహారాలతో చేసుకుంటున్న కార్యక్రమాలను అడ్డుకోవడం,దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఘటనలపై చర్యలు తీసుకుంటామని ఎటువంటి సామాజిక అసమానతలు దేవాదాయశాఖ లో లేవని అన్ని సామాజిక వర్గాల సహకారంతోనే దేవాలయ వ్యవస్థ నిలబడిఉందని అన్నా రు.దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు తెలిపారు. బుధవారం హైదరాబాద్ బొగ్గులకుంట లోని రాష్ట్ర దేవాదాయశాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అర్చక పౌరోహిత సంఘాల నాయకులు ఆయన్ని కలిసి కాళేశ్వరం లో జరుగు తున్న ఘటనలపై వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి కాళేశ్వరం లో జరుగుతున్న ఆచార వ్యవహారాలు అన్ని సామాజిక వర్గాల వారు యధావిధిగా జరుపుకోవచ్చునని ఎలాంటి వివక్షలు కానీ సామాజిక అసమానతలు కాని లేవని స్పష్టం చేశారు అటువంటి సంఘటనలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచిస్తామని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ అర్చక



పౌరోహిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కారెంపూడి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ పత్తిపాక శేఖరా చార్యులు రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఉపాధ్యక్షులు వీణవంక సదానందం కార్యదర్శి సిద్దోజు వీరన్న విశ్వ బ్రాహ్మణ అర్చక పౌరోహిత సంఘం నాయకులు దేవరకొండ అన్వేష్ శాస్త్రి గుండోజు ఏకాంబ్రశర్మ ఉప్పోజు సాయికుమారా చార్యులు బ్రహ్మశ్రీ బాలోజు పరిపూర్ణాచార్యులు పబ్బోజు రాజు ఆచార్యులు, పత్తిపాక రాఘవా చార్యులు తదితరులతో కూడిన ప్రతినిధుల బృందం ముందుగా రాష్ట్ర దేవాదాయ కమిషనర్ హనుమంత రావు ను శ్యాలువాలతో వేదోక్త ఆశీర్వచనంతో సత్కరించారు తెలంగాణా తొలి శాసన సభాపతి శాసన మండలి విపక్ష నేతసిరికొండ మధుసూదనా చారి ని కూడా కలిసారుబ్రాహ్మణ విశ్వకర్మ అర్చక పౌరోహిత స్వాముల పై కాళేశ్వరం లో జరుగుతున్న సంఘటనలు వివరించడం జరిగింది.స్పందించిన ఆయన దేవాదాయ కమిషనర్ హనుమంత రావు తో మాట్లాడి సమస్యలు సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రకృతి ప్రసాదించిన పవిత్ర నదీ జలాలు,సంగమాలు అనేవి అన్ని సామాజిక వర్గాలకు చెందినవనిఒక వర్గానికి చెందినవిగా కొందరు చేస్తున్న వాదనలు పసలేని వని ఇటువంటి సమస్యలు సమాజంలో తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.